PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 107 | విజయవాడ, శనివారం 18 నవంబర్ 2023 | 12 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 18 November 2023 | Rs

మధ్యప్రదేశ్‌లో 71.64 శాతం, ఛత్తీస్‌గఢ్ రెండో దశలో 68.15 శాతం

లోపలి పేజీలో..



ఫైనల్‌కు ముమ్మర ఏర్పాట్లు

- ప్రధాని సహా బిసిసిఐ, దిగ్గజ క్రికెటర్లు హాజరు
- ప్రధాన ఆకర్షణగా వాయుసేన విన్యాసాలు
- పాప్ సింగర్ దువా లిపా ప్రదర్శన

లోపలి పేజీలో..

పేద రైతులకు భూములపై సర్వ హక్కులు

- 46.4 వేల ఎకరాలకు డికెటి పట్టాలు
- దళితుల శ్మశాన వాటికలకు 951 ఎకరాలు కేటాయింపు
- నూజివీడు బహిరంగ సభలో సిఎం జగన్



పేద మహిళా రైతుకు డికెటి పట్టాను అందిస్తున్న సిఎం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

పేదల భూములపై వారికి సర్వ హక్కులు కల్పించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, 2003 నాటి అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తూ కొత్తగా డికెటి పట్టాలను అందిస్తున్నామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలకు సంబంధించి 42,307 మందికి డికెటి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 18 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామని, రెండో దశలో 24.6 లక్షల ఎకరాల సర్వే పూర్తి చేశామన్నారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులు కల్పించడం, లంక భూములకు పట్టాలు అందజేయడం, చుక్కల భూములు, షరతుల గల పట్టా భూములు, సర్వీస్ ఇనాం భూములను 22ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించడం, భూమి కొనుగోలు పథకం కింద ఇచ్చిన భూముులపై హక్కుల కల్పన, గిరిజనులకు ఆర్ఒఎఫ్ఆర్ పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా నూజివీడులో శుక్రవారం సిఎం ప్రారంభించారు. హెలీప్యాడ్ నుంచి నేరుగా సభాస్థలికి చేరుకున్న ఆయన భూపంపిణీ, సర్వేకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడుతూ.. నాలుగు వేల గ్రామాల్లో రీసర్వే పూర్తయిందని, సర్వే పూర్తయిన గ్రామాల్లో అక్కడి సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. శ్మశాన వాటికలు లేని దళిత వాడల కోసం రాష్ట్రంలో 1,563 గ్రామాల్లో 951 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించామని చెప్పారు. 17,406 రెవెన్యూ గ్రామాల్లో మొదటి, రెండు దశల్లో ఏకంగా నాలుగు వేల గ్రామాల్లో భూముల రీసర్వే కార్యక్రమం విజయవంతం చేశామని, మరో విడతగా రెండువేల గ్రామాల్లో పూర్తి చేసి ఇవాళ మూడో విడత కార్యక్రమం మొదలుపెడుతున్నామన్నారు. మొత్తంగా 42.60 లక్షల ఎకరాల్లో రీ సర్వే పూర్తి చేసి భూ హక్కు పత్రాలు అందజేశామని, 45 వేల సరిహద్దు తగాదాలు పరిష్కరించామని తెలిపారు. నాలుగువేల గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి ఈ గ్రామాల్లో 43.33 లక్షల కమతాలను నిర్ధారిస్తూ సరిహద్దు రాళ్ల పాతడం పూర్తి చేశామన్నారు. 20 ఏళ్లకు పైగా అసైన్డ్ భూములపై లబ్ధిదారులకు సర్వహక్కులు కల్పించామని తెలిపారు. దీనివల్ల 27.42 లక్షల ఎకరాలకు సంపూర్ణ హక్కులు కల్పించగా 15.41 లక్షల

మిగతా 2లో

వ్యవసాయ విద్యుత్‌కు నగదు బదిలీ వేగవంతం

రైతుల పేరిట బ్యాంకుల్లో పూల్ అకౌంట్లు • 20న ఉన్నతస్థాయి సమావేశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వ్యవసాయానికి ఇస్తున్న ఉచిత విద్యుత్‌కు నగదు బదిలీ విధానాన్ని అమలు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు ఈ నెల 20 వ తేది (సోమవారం) ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. ఈ సమావేశంలో నగదు బదిలీ విధానాన్ని అమలు చేయడానికి ఇప్పటిదాకా చేపట్టిన చర్యలు, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలను చర్చించనున్నారు. సాధ్యమైనంత వరకు ఈ ఏడాది చివరకు, నగదు బదిలీ ప్రక్రియను పూర్తిస్థాయిలో చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. అందుకు అవసరమైన రీతిలో రైతుల పేరిట బ్యాంకుల్లో ఏర్పాటు చేసిన పూల్ అక్కౌంట్లను క్రమబద్ధీకరిస్తున్నారు.

విద్యుత్ సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆర్‌డిఎస్ఎస్ (రివాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్) కింద వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని, పంపిణీ సంస్థలు ఖర్చు చేసిన మొత్తాన్ని వినియోగదారులు (రైతులు) నుండి నూరు శాతం చెల్లించి తీరాలని షరతు పెట్టిన విషయం తెలిసిందే. అక్కౌంట్ల ప్రక్రియ పూర్తయిపోతే, భవిష్యత్తులో ఎపుడైనా ప్రభుత్వం సబ్సిడీని

కుదించడం లేదా ఎత్తివేయడం చేసినా, డిస్కమ్‌లకు రైతులు బిల్లులు చెల్లించాల్సివస్తుంది. లేకపోతే కరెంటు కట్ తప్పదు!

ఏం చర్చించనున్నారు?

ఆర్థికశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించనున్న సమావేశంలో విద్యుత్‌శాఖ, మూడు డిస్కామ్‌లు ఎస్ఎల్‌బిసి కన్వీనర్‌ఐన యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు పాల్గొంటారని తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం నగదు బదిలీ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన బ్యాంకు ఖాతాల ఏర్పాటు, నిర్వహణ, ఇప్పటికే ఏర్పాటు చేసిన ఖాతాల్లో విఫలమైన వాటిని గుర్తించడం, వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయడం, రైతుల ఖాతాల్లో నగదు జమచేయడానికి వీలుగా పూల్ అక్కౌంట్స్ ఏర్పాటు తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఒక్కో డిస్కామ్‌కు ఒక్కో పూల్ అక్కౌంట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన రైతుల నగదు బదిలీ ఖాతాలను ప్రయోగాత్మకంగా నిర్వహించడానికి కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. వీటిలో ఒక వేళ ఏవైనా విఫలమైతే వాటి స్థానంలో కొత్త ఖాతాలను ఏర్పాటు చేయనున్నారు. డిసెంబర్ నెలాఖరుకు ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి డెడ్‌లైన్‌గా నిర్ణయించనున్నారని తెలిసింది.

వ్యతిరేకతను బేఖాతరు చేస్తూ...

విద్యుత్ సంస్కరణలను అమలు చేసే రాష్ట్రాలకు అదనపు అప్పులను అనుమతిస్తామని కేంద్రం పేర్కొంది. దీంతో ప్రజానీకంలో వ్యక్తమవుతున్న వ్యతిరేకతను రాష్ట్ర ప్రభుత్వం బేఖాతరు చేస్తోంది. బిజెపి పాలిత రాష్ట్రాల కన్నా రాష్ట్రంలో విద్యుత్ సంస్కరణలు వేగంగా అమలవుతుడటం గమనార్హం. రైతాంగం తీవ్రంగా వ్యతిరేకించినా విద్యుత్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. తొలుత పైలట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం జిల్లాలో మీటర్లు ఏర్పాటు చేసింది. దీనిని అధ్యయనం చేసిన ప్రయాస్ (పూణె) సంస్థ వీటివల్ల ఎటువంటి ప్రయోజనం లేదని తేల్చి చెప్పింది. అయినా ప్రభుత్వం ముందుకే వెళ్లడం గమనార్హం.

ప్రత్యేక బ్యాంకు ఖాతాలు..

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా బిల్లుల చెల్లింపు విషయంలో డిస్కమ్‌లు రైతుల నుండి ఒప్పందాలు చేసుకోనున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నగదు వేసినా వేయకపోయినా రైతుల ఖాతాల్లో నిలువ ఉన్న మొత్తం నుండి కట్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. దీనిపై ఆందోళన వ్యక్తం కావడంతో ఉచిత విద్యుత్ కోసం ప్రత్యేక ఖాతాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 16,38,650 ఖాతాలను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. మిగిలిన ఖాతాలను కూడా ఏర్పాటు చేయడం, ఇప్పటికే ఏర్పాటైన ఖాతాలను పూర్తిస్థాయిలో పరిశీలించడం వంటి చర్యలను చేపట్టే అంశంపై ప్రభుత్వం ఆదేశించింది. అదే విధంగా బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగినప్పటికీ విద్యుత్ సరఫరాను ఆపకుండా కొనసాగించాలని డిస్కమ్‌లను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని చెబుతున్నారు.

తెలంగాణ పేజీలో..

అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన

- బిజెపిని కూకటి వేళ్లతో పెకిలిస్తాం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

పోరాడే పార్టీకే ఓటేయండి

- కమ్యూనిస్టులకు ఓటేస్తే అది వజ్రాయుధమవుతుంది : రాఘవులు

సమగ్ర కులగణన కావాలి

- ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులే గణన చేపట్టాలి
- ప్రాంతీయ సదస్సుల్లో వక్తలు డిమాండ్

రాజమండ్రి సదస్సులో మాట్లాడుతున్న మంత్రి వేణుగోపాలకృష్ణ, పక్కన కలెక్టర్, ఎంపి భరత్, ఇతర ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి- యంత్రాంగం

సమగ్రమైన, కచ్చితత్వంతో కూడిన కులగణన అవసరమని కులగణనపై జరిగిన సదస్సుల్లో పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర కులగణన-2023 సదస్సులను శుక్రవారం రాజమహేంద్రవరం, శ్రీకాకుళం, తిరుపతి, ఉమ్మడి అనంతపురం జిల్లాల్లో నిర్వహించారు. ఆయా జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుల్లో శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి వేణుగోపాల్‌కృష్ణ, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. సదస్సుల్లో వక్తలు తమ అభిప్రాయాలను, అనుమానాలను వ్యక్తం చేశారు. అధికారులు, ప్రభుత్వోద్యోగులే ఈ గణన చేపట్టాలని, వలంటీర్లు పాల్గొనరాదని పలు సూచనలు చేశారు.

రాజమహేంద్రవరంలోని మంజీర హోటల్‌లో శుక్రవారం కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధ్యక్షత నిర్వహించారు. ఈ సమావేశానికి కొవ్వూరు ఆర్‌డిఒ మల్లిబాబు వాఖ్యాతగా వ్యవహరించారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల రీజియన్ సమావేశంలో ఎంపిక చేసిన 24 మందితో పాటు, మరో ఎనిమిది మంది మొత్తంగా 32 మందికి మాట్లాడే అవకాశం కల్పించారు. తొలుత బిసి సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడారు. కులగణనపై ఏడు నెలల పాటు సుదీర్ఘ అధ్యయనం చేసినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం ఎంపి భరత్‌రామ్ మాట్లాడుతూ.. పార్లమెంటులోనూ దేశవ్యాప్తంగా కులగణనను ప్రస్తావిస్తామని తెలిపారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కులగణనను స్వాగతిస్తున్నామని, అయితే ఏయే అంశాలు (ఫార్మాట్) సేకరిస్తున్నారో ప్రభుత్వం తెలియజేయలేదన్నారు. పదవులు, విద్యా, ఉద్యోగాల్లో కల్పించిన రాజ్యాంగం ఫలాలు పొందేందుకు సమగ్ర కులగణన అవసరమన్నారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులే ఈ కులగణన చేపట్టాలన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జువ్వల రాంబాబు మాట్లాడుతూ.. కులగణనకు చట్టబద్ధత ఉందా..? లేదా అనే సందేహం ప్రజల్లో వ్యక్తమవుతోందన్నారు. దీనిపై స్పష్టత ఇవ్వాలన్నారు. చట్టబద్ధత లేని వలంటీర్ల ద్వారా కులగణన సరికాదని తెలిపారు. ప్రభుత్వం చేసేది సర్వేనా? లేక కులగణనా? అనేది స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ సమయంలో మంత్రి వేణు గోపాలకృష్ణ అడ్డుకునే ప్రయత్నం చేశారు. తనను స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలని అనడంతో

మిగతా 5లో

ఎస్ఐ నియామక ఫలితాలు వెల్లడించొద్దు

- పోలీస్ రిక్రూట్‌మెంటు బోర్డుకు హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఎస్ఐ నియామకాల ఫలితాలను తదుపరి ఉత్తర్వుల జారీ వరకు వెల్లడించరాదని రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంటు బోర్డుకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే అంశంపై గతంలో దాఖలైన పిటిషన్లతో కలిపి తాజా పిటిషన్‌ను ఈ నెల 23న విచారిస్తామని ప్రకటించింది. ఈలోగా కౌంటర్ దాఖలు చేయాలని జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దేహదారుఢ్య పరీక్షలకు సంబంధించి ఎత్తు, ఛాతి చుట్టుకొలతను హైకోర్టు ఆదేశాల మేరకు మాన్యువల్ కొలిచిన అధికారులు తమను అందులో అనర్హులుగా ప్రకటించారని, దీనిపై జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎ దుర్గాప్రసాద్ సహా 24 మంది పిటిషన్లపై విచారణను ఈ నెల 23కు వాయిదా వేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ, ఇతర నాయకులు

8 నుంచి సమ్మెలోకి..

- స్త్రీ, శిశు సంక్షేమశాఖ కమిషనరుకు సంఘాల నోటీసు
- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ డిసెంబరు ఎనిమిదో తేదీ నుంచి సమ్మెలోకి వెళ్లనున్నట్లు అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘాలు ప్రకటించాయి. శుక్రవారం ఉదయం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటియుసి) ప్రధాన కార్యదర్శి జె లలిత, ఎపి ప్రగతిశీల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ప్రధాన కార్యదర్శి విఆర్ జ్యోతి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలపై స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులతో చర్చించినప్పటికీ చలనం లేదని, దాంతో గురువారం కమిషనరుకు సమ్మె నోటీసు ఇచ్చామని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20న ఐసిడిఎస్ పిడి, సిడిపిఒలకు సమ్మె నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు. 23న అన్ని జిల్లాల కేంద్రాల్లోనూ రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. 25 నుంచి 30 వరకూ సెక్టార్ సమావేశాల్లో

మిగతా 2లో

కేంద్రం వివక్షపై పోరు

- జనవరిలో ఢిల్లీలో ఆందోళన
- హాజరుకానున్న కేరళ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు
- రూ.58,000 కోట్లు బకాయిలు వెంటనే విడుదలజేయాలని డిమాండ్
- ఆందోళన ఉధృతికి ఇతర రాష్ట్రాలతో సంప్రదింపులు
- ఎల్‌డిఎఫ్ కన్వీనర్ ఇపి జయరాజన్ వెల్లడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం చూపుతున్న వివక్షపై కేరళ ప్రభుత్వం పోరుకు సిద్ధమవుతోంది. కేరళతోపాటు బిజెపియేతర రాష్ట్రాల పట్ల మోడీ సర్కార్ అవలంబిస్తున్న కక్షసాధింపు ధోరణిని నిరసిస్తూ జనవరిలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో ఢిల్లీలో పెద్దయెత్తున ఆందోళన నిర్వహించాలని ఎల్‌డిఎఫ్ నిర్ణయించింది. కేరళమాదిరే వివక్షకు గురవుతున్న ఇతర రాష్ట్రాలను కూడా కలుపుకుని ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు ఎల్‌డిఎఫ్ కన్వీనర్ ఇపి జయరాజన్ తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా వచ్చే నెలలో రాష్ట్రవ్యాపితంగా పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టాలని శుక్రవారం తిరువనంతపురంలో జరిగిన వామపక్ష ప్రజాతంత్ర కూటమి నిర్ణయించిందన్నారు. ఎల్‌డిఎఫ్ సమావేశ నిర్ణయాలను ఆయన విలేకరులకు వెల్లడించారు. ఈ విషయమై బిజెపియేతర రాష్ట్రాలను కూడా కలుపుకుపోతామని, ఇందుకు సంబంధించి కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతారని చెప్పారు. రూ. 58,000 కోట్లు కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు ఉన్నాయని, కేంద్రంపై ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావాలని రాష్ట్రంలోని అన్ని పార్టీలను ముఖ్యమంత్రి కోరారని, అయినా కాంగ్రెస్ ముందుకురావడం లేదన్నారు. పిటిషన్‌పై సంతకం చేసేందుకు కూడా వారు ఇష్టపడలేదని తెలిపారు. భూసేకరణ చట్టం బిల్లుపై గవర్నరు సంతకం పెట్టకుండా తొక్కిపట్టడాన్ని నిరసిస్తూ రైతులు రాజ్‌భవన్ మార్చ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యారంగంలో కేంద్రం అనుసరిస్తున్న తిరోగమన విధానాలపైనా పోరాడతామని చెప్పారు.

బంగాళాఖాతంలో మిథిలీ తుపాను

- చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా మారింది. మిథిలీగా నామకరణం చేసిన ఈ తుపాను ప్రభావంతో సముద్రం అలజడిగా వుంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని వాతావరణశాఖ శుక్రవారం హెచ్చరికలు జారీ చేసింది. ఈ తుపాను గంటకు 20 కిలోమీటర్ల వేగంతో ఉత్తర వాయువ్య దిశగా కదులుతోంది. ఒడిశాలోని పరదీప్‌నకు 190 కిలోమీటర్ల దూరంలో ఈ తుపాను కేంద్రీకృతమై ఉంది. శనివారం ఉదయం బంగ్లాదేశ్‌లో తుపాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో బంగ్లాదేశ్‌తోపాటు భారత తీరప్రాంతం అంతటా గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం వుందని వాతావరణశాఖ తెలిపింది. తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది.

భావనపాడు తీరానికి కొట్టుకొచ్చిన భారీ తిమింగలం

ప్రజాశక్తి- నౌపడ(శ్రీకాకుళం జిల్లా)

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం భావనపాడు సముద్రతీరానికి శుక్రవారం ఉదయం భారీ తిమింగలం కొట్టుకొచ్చింది. 15 మీటర్లు పొడవు, పది టన్నుల బరువు ఉంటుందని మత్స్యకారులు అంచనా వేస్తున్నారు. ఇది సముద్రంలోనే మృతి చెంది ఒడ్డుకు చేరుకుందని మత్స్యకారులు తెలిపారు. విషయం తెలుసుకున్న పరిసర గ్రామాలకు చెందిన ప్రజలు తిమింగలాన్ని చూసేందుకు భారీగా తరలివచ్చారు.

బొగ్గు బొక్కిన అదానీపై

పునర్విచారణ

- సుప్రీం సాయం కోరిన రెవిన్యూ ఇంటెలిజెన్స్ డైరక్టరేట్
- బయటపెట్టిన 'రాయిటర్స్'

న్యూఢిల్లీ : అదానీ అక్రమాలను ఎంతగా కప్పిపుచ్చాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, అవి అంతగా బయటకు తన్నుకొస్తున్నాయి. వేల కోట్ల ప్రజాధనం లూటీకి సంబంధించిన అక్రమాలపై పునర్విచారణ చేపట్టేందుకు వీలు కల్పించాలని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) సుప్రీంకోర్టును అభ్యర్థించింది. అదాని సంస్థ బొగ్గు దిగుమతుల్లో బిల్లును మ్యానిపులేట్ చేసి అధిక విలువను చూపిందన్న ఆరోపణలపై సింగపూర్ నుంచి సాక్ష్యాధారాలను సేకరించడానికి వీలు కల్పించాలని కూడా డిఆర్ఐ కోరినట్లు రాయిటర్స్ ఓ కథనాన్ని వెలువరించింది. ఈ కేసులో అధికారులను విచారించకుండా దిగువ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిఆర్ఐ సుప్రీంను కోరింది. అదానీ అక్రమ లావాదేవీలకు పాల్పడినట్లు డిఆర్ఐ అనుమానం వ్యక్తం చేసింది. ఇందుకు సంబంధించిన ఆధారాలను, పత్రాలను సేకరించకుండా భారత్, సింగపూర్‌లో అటు న్యాయ పరంగా, ఇటు ఒత్తిళ్ల ద్వారా పదే పదే అడ్డుకునే యత్నాలు జరిగినట్లు ఆధారాలున్నాయని రాయిటర్స్ పేర్కొంది. బొగ్గు అక్రమాలపై విచారించడానికి సింగపూర్‌లో సాక్ష్యాలను సేకరించడానికి ఇంతక్రితం ముంబయి హైకోర్టు నిరాకరించింది. దీన్ని సవాల్ చేస్తూ కొన్ని రోజుల క్రితం డిఆర్ఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

ఆస్తుల అటాచ్‌మెంటు కేసు విచారణ వాయిదా

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఆంధ్రప్రదేశ్ ఫైబర్‌నెట్ కేసులో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంటు పిటిషన్‌పై విచారణను విజయవాడలోని ఎసిబి కోర్టు ఈ నెల 20కు వాయిదా వేసింది. ఫైబర్ గ్రిడ్ స్కాంలో నిందితుల ఆస్తుల అటాచ్‌మెంటు కోరుతూ సిఐడి వేసిన పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిగింది. ఫైబర్‌నెట్ స్కామ్‌లో నిందితులకు సంబంధించిన ఏడు స్థిరాస్తులను అటాచ్ చేయాలని సిఐడి ప్రతిపాదనకు హోంశాఖ ఆమోదం తెలపడంతో టెరాసాఫ్ట్ కంపెనీ, చంద్రబాబు సన్నిహితులకు చెందిన ఏడు స్థిరాస్తులను అటాచ్ చేయాలని కోరుతూ సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది. ఈ స్కామ్‌లో రూ.114 కోట్లు దుర్వినియోగమయ్యాయని సిఐడి పేర్కొంది. టెరా సాఫ్ట్ కంపెనీ ఎమ్‌డి తుమ్మల గోపీచంద్‌కు ఆస్తులతోపాటు పలు కంపెనీల ఆస్తులు, నెటాప్స్ ఫైబర్ సొల్యూషన్స్ డైరెక్టరు కె కోటేశ్వరరావుకు చెందిన ఆస్తులను అటాచ్ చేయాలని వేసిన పిటిషన్ విచారణ ఈ నెల 20కు వాయిదా పడింది.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు. అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు దైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

దుర్గ గుడి ఇఒకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విజయవాడ దుర్గ గుడి ఇఒ కెఎస్ రామారావుకు శ్రీకాళహస్తి ఆలయ ఇఒగా అదనపు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ మేరకు శుక్రవారం జిఓ ఎంఎస్ నెంబరు 1060ని విడుదల చేసింది. అన్నవరం ఆలయ ఇఒగా పనిచేస్తున్న దేవాదాయశాఖ జాయింట్ కమిషనరు ఎస్ఎస్ చంద్రశేఖర్ ఆజాద్‌ను దేవాదాయశాఖ కమిషనరు వద్ద రిపోర్టు చేసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

అదనపు కమిషనరుగా పనిచేస్తున్న కె రామచంద్రమోహన్‌కు అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ఇఒగా అదనపు బాధ్యతలు అప్పజెప్పింది. చంద్రశేఖర్ ఆజాద్‌ను తొలుత శ్రీకాళహస్తిలోని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ఇఒగా బదిలీ చేసింది. ఆయన అక్కడ పదవీ బాధ్యతలు స్వీకరించకముందే ప్రభుత్వం నుంచి ఒత్తిడి రావడంతో ఆయనకు పోస్టింగ్ ఇవ్వకుండా కమిషనరు వద్ద రిపోర్టు చేసుకోవాలని సూచించింది.

2024 ఎలక్టోరల్ రోల్

- పరిశీలకులుగా ఐదుగురు ఐఎఎస్‌లు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 2024 ఎస్ఎస్ఆర్ ఎలక్టోరల్ రోల్ పరిశీలకులుగా ఐదుగురు ఐఎఎస్ అధికారులను ఎన్నికల సంఘం నియమించింది. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం జిల్లాలకు 1997 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ జె శ్యామలరావు, ఏలూరు, కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాలకు 1998 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ సెక్రటరీ బి శ్రీధర్, అనకాపల్లి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలకు 2005 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ డిపార్టుమెంట్ సెక్రటరీ ఎన్ యువరాజ్, బాపట్ల, ప్రకాశం, పొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాలకు 2005 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనరు పోలా భాస్కర్, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలకు 2006 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి, ఎపిఎంఎస్ఐడిసి ఎమ్‌డి డి మురళీధర్‌ను నియమించారు.

రైల్వే జోన్‌పై కేంద్రం మరో మోసం

- రూ.170 కోట్ల డిపిఆర్ ఆమోదించకుండా సౌత్ కోస్ట్ జోన్ నిర్మాణ పనులకు ఆర్డర్
- జివిఎల్ కపట ప్రకటనలపై పలువురు మండిపాటు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

ఎపికి ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని విభజన చట్టం సెక్షన్ 93, షెడ్యూల్ (8)లో స్పష్టంగా 2016లో పేర్కొని ఇప్పటి వరకూ నాన్చుతున్న కేంద్రంలోని బిజెపి సర్కారు తాజాగా మరో మోసానికి తెర తీసింది. రూ.10 కోట్ల రైల్వే బడ్జెట్ ఆర్డర్ కాపీని చూపిస్తూ రూ.170 కోట్లతో ఇక్కడ నుంచి పంపిన డిపిఆర్‌ను బుట్టదాఖలు చేయడం చూస్తే కేంద్రం అసలు బండారం ఇట్టే అర్థమవుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు జరిగిపోతున్నట్లు రోజుకో మోసపు ప్రకటనలతో ఢిల్లీ నుంచి విశాఖపట్నం వరకూ బిజెపి నేతలు తెగ హడావుడి చేస్తున్నా ఆచరణలో 2020లో కేంద్ర రైల్వే బోర్డుకు పంపిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు (డిపిఆర్) రూ.170 కోట్లను మాత్రం ఆమోదించడం లేదు. తాజాగా 2024 ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిజెపి రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు విశాఖలో రైల్వే జోన్ వచ్చేస్తోందని, రూ.10 కోట్లు వరకూ రైల్వేజోన్ ప్రారంభ పనులకు ఒక నిర్మాణ ఏజెన్సీని ఏర్పాటు చేసుకొమ్మని తూర్పు కోస్తా రైల్వే అధికారులు (భువనేశ్వర్) నుంచి ఇచ్చిన ఒక ఆర్డర్ కాపీని మీడియాకు చూపిస్తున్నారు. 'జోన్ డిపిఆర్‌ను ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టి ఇన్ని నాటకాలు దేనికి ? నిజంగా ఆయనకు చిత్తశుద్ధి ఉంటే రూ.170 కోట్ల డిపిఆర్‌ను రైల్వే బోర్డు వద్ద నుంచి సాధించాలి. రూ.10 కోట్ల ఆర్డర్ చూపించడం దేనికి ? ఆయనకూ, ఈ రూ.10 కోట్లకూ సంబంధమే లేదు' అంటూ తీవ్రస్థాయిలో పలువురు ధ్వజమెత్తుతున్నారు.

రూ.10 కోట్ల ఆర్డర్ ఏమిటి ?

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులను ప్రారంభించడం కోసం రైల్వే బోర్డు మంజూరు చేసిన రూ.10 కోట్లను వాడుకోవడానికి ఒక ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీ కోసం తూర్పు కోస్తా రైల్వే అధికారులు ఈ ఏడాది నవంబర్ 22న ఒక ఆర్డర్ పంపించారు. అయితే దీన్ని వాడుకోవాలన్నా ఇండియన్ రైల్వే ప్రాజెక్టు అండ్ సర్వే (ఐఆర్‌పిఎస్) ఆమోదం తీసుకోవాల్సి ఉంది. అది కూడా ఇంకా జరగలేదు. ఎందుకంటే డిపిఆర్‌లో భాగంగా రైల్వే జోన్ కోసం నిధులను వేరు చేయకూడదు. అంతేగాక రూ.170 కోట్లలో రూ.107 కోట్లు మాత్రమే డిపిఆర్‌లో చెప్పినట్లు సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కోసం వాడాల్సి ఉంది. మిగతా రూ.63 కోట్లు కొత్తగా ఏర్పాటైన రాయగడ డివిజన్ పనుల కోసం వెచ్చించాలి. కానీ అసలే లేదు.. కొసర బేరమా? అంటూ రైల్వే ఉన్నతాధికారులు వాపోతున్నారు. డిపిఆర్ గనుక ఆమోదం జరిగి ఉంటే రాయగడ పనులు జరిగి ఉండేవి. వాస్తవానికి రూ.10 కోట్లు మాత్రమే విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనుల ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి ఆర్డరు వచ్చింది. జివిఎల్ ఈ శాంక్షన్ ఆర్డరును (ఆయనేదో సాధించినట్లు) చేత పట్టుకుని రైల్వే జోన్ పనులు మొదలైపోతున్నాయంటూ చెప్పడం హాస్యాస్పదమని, ఇది రైల్వేబోర్డు అంతర్గత బడ్జెట్ నిధులకు సంబంధించినదని రైల్వే ఇంజినీరింగ్ అధికారులు తాజాగా 'ప్రజాశక్తి' వద్ద ప్రస్తావించారు.

ప్రధాని వచ్చినా దిక్కులేదు

గత ఏడాది నవంబర్ 11న మోడీ విశాఖ వచ్చారు. ఆయన వెంట రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా ఉన్నారు. విశాఖలో కొన్ని రైల్వే అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. అయితే, అప్పటికే రైల్వే అధికారులు డిఆర్ఎం ఆఫీసు పక్కన వైర్‌లెస్ కాలనీలో నూతన రైల్వే జోన్ శిలాఫలకం సిద్ధం చేసినా అక్కడకు మాత్రం వీరు వెళ్లలేదు. ఏదేమైనా రైల్వే జోన్‌పై ఇన్ని నాటకాలా ? అంటూ ఈ ప్రాంత ప్రజలు మోడీ సర్కారుపై మండిపడుతున్నారు.

విద్యార్థులతో వినూత్న ఆవిష్కరణలు

- సమగ్ర శిక్ష డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యార్థులతో వినూత్న ఆవిష్కరణలు సృష్టించాలని సమగ్ర శిక్ష డైరెక్టర్ బి శ్రీనివాసరావు అన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధనా విధానాన్ని మలుచుకుని విద్యార్థులకు అర్థమయ్యేలా సులువైన పద్ధతిలో ఆసక్తికరంగా బోధించాలని చెప్పారు. మ్యాథ్స్-సైన్స్ సిమ్యులేషన్ సాఫ్ట్‌వేర్ అంశంపై జరిగిన ముగింపు సదస్సుకు ముఖ్యఅతిథిగా వర్చువల్‌గా శుక్రవారం ఆయన పాల్గొన్నారు. అన్ని పాఠశాలలకు స్టెమ్ ల్యాబ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ల్యాబ్‌తో పాటు ట్యాబులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెళ్లు సద్వినియోగపరచుకుని సాంకేతికతను ఉపయోగించుకుని విద్యార్థులను ఆకర్షించేలా బోధించాలని చెప్పారు. విద్యార్థులు పాఠాలు వినేలా పాఠ్యప్రణాళికను సన్నద్ధం చేసుకోవాలని తెలిపారు. ఏఎస్పీడి కెవి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు జిల్లాలో ఉపాధ్యాయులకు సక్రమంగా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. యువ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను తయారు చేసేలా ప్రతి ఉపాధ్యాయుడు సంకల్పంగా భావించాలని నాగార్జున యూనివర్సిటీ బోటనీ, మైక్రోబయాలజీ విభాగాధిపతి ఎ అమృతవల్లి అన్నారు. రాష్ట్రంలో 200 స్టెమ్ ల్యాబ్‌లను ఏర్పాటు చేసేందుకు కనెక్ట్ ఆంధ్రా సహకారం అందిస్తామని ఆ సంస్థ సిఇవో కె శివశంకరరావు అన్నారు. ఈ సమావేశంలో స్టేట్ అకడమిక్ మానిటరింగ్ జాయింట్ డైరెక్టర్ బి విజయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ మ్యాథ్ మెటిక్స్ ఫోరం రూపొందించిన గణిత దీప్తి పుస్తకాన్ని ఆ సందర్భంగా ఆవిష్కరించారు.

ఓపిఎస్‌కు చట్టం లేదు

- సిపిఎస్ లేదా జిపిఎస్ ఆప్షన్ తప్పనసరి
- ఈపిఎఫ్ పెన్షన్‌పై ఆర్‌టిసి ఉద్యోగులు మొగ్గు
- ఈపిఎఫ్ ఖాతాల్లో సరిపడా నగదులేక ఆందోళన
- తామేమీ చేయలేమంటున్న ఆర్‌టిసి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వంలో విలీనమయితే పెన్షన్ సమస్యకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఎన్నో ఆశలను పెంచుకున్న ఆర్‌టిసి ఉద్యోగులకు విలీన ప్రక్రియ ముగిసి మూడేళ్లు దాటినా ఇప్పటికీ పరిష్కారం దొరక్కపోవడంతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వంలో విలీనమయితే ఓల్డ్‌పెన్షన్ స్కీమ్ అమలు అవుతుందని అంతా ఆశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఓపిఎస్‌ను అమలు చేయడం సాధ్యం కాదని ప్రత్యామ్నాయంగా గ్యారెంటీ పెన్షన్ స్కీమ్‌ను తెచ్చిన విషయం తెలిసిందే. ఓపిఎస్‌కు చట్టబద్ధత లేదని ఆర్‌టిసి యజమాన్యం ఉద్యోగుల ముందు సిపిఎస్ లేదా జిపిఎస్ పెన్షన్ విధానాన్ని ముందుంచి ఒకదానికి ఆప్షన్ ఇచ్చుకోక తప్పదని తేల్చి చెప్పింది. ఈ రెండు పెన్షన్ ఆప్షన్లు ఉద్యోగులకు నష్టదాయకంగా వుండటంతో మెజారిటీ ఉద్యోగులు ఈపిఎఫ్‌లో వున్న హయ్యర్ పెన్షన్ విధానం వైపు మొగ్గు చూపుతున్నారు. ఆర్‌టిసిలో మొత్తం 49,383 మంది ఉద్యోగులు వున్నారు. ఈపిఎఫ్ పెన్షన్ కోసం ఇప్పటి వరకు 36 వేల మంది ఆప్షన్ ఇచ్చారు. సిపిఎస్‌ను 336 మంది మాత్రమే ఎంచుకున్నారు. ఈపిఎఫ్ పెన్షన్‌కు అర్హత వుండాలంటే పిఎఫ్ సభ్యులుగా 10 ఏళ్ల సర్వీసు వుండాలి. అంటే ఆర్‌టిసిలో 2014 నుండి 2023 దాకా కొత్తగా చేరిన ఉద్యోగులు 7,952 మంది వున్నారు. వీళు ఈపిఎఫ్ పెన్షన్‌కు అనర్హులవుతారు. ఇప్పటిదాకా ఈపిఎఫ్ పెన్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్న 36 వేల మంది ఉద్యోగుల్లో 10,500 మందికి సర్వీసు ఆధారంగా ఈపిఎఫ్ నుండి పిఎఫ్ పెన్షన్‌కు సరిపడా డబ్బును చెల్లించాలని డిమాండ్ నోటీసును పంపారు. ఒక్కో ఉద్యోగి సగటున మూడు నుండి ఎనిమిది లక్షల రూపాయల వరకూ పిఎఫ్ ఖాతాల్లో వుంటేనే పిఎఫ్ పెన్షన్‌కు అర్హులయ్యే అవకాశం వుంది. చాలా మంది ఉద్యోగులకు ఆర్థిక ఇబ్బందులతో పాటు ఇటీవల కాలంలో అన్నీ అలవెన్సులూ రద్దు చేయడంతో చాలామంది ఉద్యోగులు పిఎఫ్‌లో దాచుకున్న డబ్బును వాడుకున్న పరిస్థితి వుంది. పిఎఫ్ ఖాతాల్లో తగినంతగా నగదులేని వారికి ఆర్‌టిసి చేయూతనందించాలనే డిమాండ్‌ను యజమాన్యం పట్టించుకోకపోవడంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని చెల్లించే గడువును పెంచేలా కేంద్రంపై ఒత్తిడిని తీసుకురావాలన్న ఉద్యోగుల డిమాండ్‌ను కూడా పట్టించుకోకపోవడంతో అప్పులు చేసి పిఎఫ్ నిల్వలను పెంచుకుంటున్నారు. పెన్షన్ అంశంలో ఆర్‌టిసి యజమాన్యం వ్యవహరిస్తున్న తీరు ఉద్యోగుల్లో అసంతృప్తిని పెంచుతోంది.

పలాసలో రైలు కింద పడి ఇద్దరు డార్జిలింగ్ వాసుల ఆత్మహత్య

ప్రజాశక్తి- పలాస (శ్రీకాకుళం జిల్లా)

పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన ఇద్దరు శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వే స్టేషన్‌లో గూడ్స్ రైలు కింద పడి శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. పలాస రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు... డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన షేరింగ్ తాషి సెర్పా (24), రంజనా రాయ్ (33) చాలా సమయం నుంచి పలాస రైల్వే స్టేషన్ మూడోప్లాట్ ఫాంపై కూర్చున్నారు.

రాత్రి ఏడు గంటల సమయంలో విశాఖపట్నం నుంచి పలాస వైపు వస్తున్న గూడ్స్ రైలు కింద తలపెట్టి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రయాణికులు గమనించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. మృతుల ఆధార్ కార్డు ఆధారంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రం డార్జిలింగ్ ప్రాంతానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుతాస్పత్రికి తరలించారు. వీరిద్దరూ ప్రేమికులు అయ్యి ఉండోచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు.

చంద్రబాబు చెప్పినట్లుగానే మద్యం స్కాం

- హైకోర్టులో సిఐడి వాదన

ప్రజాశక్తి-అమరావతి

మద్యం స్కాం అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే జరిగిందని హైకోర్టులో సిఐడి వాదించింది. కేబినెట్‌లో చర్చ కూడా లేకుండానే జిఓలు జారీ అయ్యాయని సిఐడి తరపున అడ్వకేట్ జనరల్ ఎస్ శ్రీరామ్ శుక్రవారం వాదించారు. ఆ జీవోల కారణంగా డిస్టలరీలకు, బార్‌లకు లబ్ధి చేకూరిందన్నారు. చంద్రబాబుతోపాటు నాటి ఎక్సైజ్‌శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఇతర నిందితులకు సంబంధాలు ఉన్నాయన్నారు. మద్యం స్కాం వల్ల ప్రభుత్వానికి రూ.1,500 కోట్ల మేరకు నష్టం జరిగిందన్నారు. ఎఫ్ఐఆర్‌లో అన్ని అంశాలనూ చెప్పక్కర్లేదన్నారు. దర్యాప్తులో అనేక విషయాలు బట్టబయలు అవుతాయని చెప్పారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 17ఏ వర్తిస్తుందో లేదో తేల్చాలని కోరారు. దీంతో విచారణను ఈ నెల 20కు వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు శుక్రవారం ప్రకటించారు. సిఎంగా ఉన్నప్పుడు చంద్రబాబు తీసుకున్న నిర్ణయం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందంటూ సిఐడికి ఎపి బెవరేజెస్ కార్పొరేషన్ ఎమ్‌డి ఫిర్యాదు చేశారు. దీనిపై సిఐడి కేసు నమోదు చేసింది. రెండో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలనే పిటిషన్‌పై వాదనలు జరిగాయి. ఆయన తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదించారు. ఫిర్యాదులో కొల్లు పేరు లేదన్నారు. ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని, దర్యాప్తునకు సహకరిస్తారని చెప్పారు.

డిసెంబరు 18 నుంచి అసిస్టెంటు ప్రొఫెసర్ పోస్టులకు పరీక్షలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

యూనివర్సిటీల్లో ఖాళీగా వున్న అసిస్టెంట్ ప్రొఫెసర్స్ పోస్టుల భర్తీకి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఎపిపిఎస్‌సి) తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇటీవల 18 యూనివర్సిటీల్లో 3,220 అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. ఈ భర్తీకి సంబంధించిన పరీక్షను ఎపిపిఎస్‌సినే నిర్వహించనుంది. డిసెంబరు 18 నుంచి 23 వరకు ఈ పోస్టులకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష ఉంటుందని ఎపిపిఎస్‌సి కార్యదర్శి జె ప్రదీప్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బయోసైన్స్ జనవరి 5న నిర్వహిస్తామని వివరించారు. సబ్జెక్టు వారీ షెడ్యూల్‌ను త్వరలో విడుదల చేస్తామని పేర్కొన్నారు.

డిసెంబరు 27 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

ప్రభుత్వ ఉద్యోగుల ఉద్యోగోన్నతుల కోసం నిర్వహించే డిపార్ట్‌మెంటల్ 2023-నవంబర్ సెషన్ పరీక్షలను డిసెంబరు 27 నుంచి నిర్వహించనుంది. జనవరి 3 వరకు ఉంటుందని ప్రదీప్ కుమార్ మరో ప్రకటనలో వెల్లడించారు. రోజువారీ, పరీక్ష వారీ టైమ్‌టేబుల్ psc.ap.gov.in వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

దీక్షా శిబిరంలో నినాదాలు చేస్తున్న ఐఎఫ్‌టియు నాయకులు

'ఉక్కు' ప్రైవేటీకరణను విరమించుకోవాలి : ఐఎఫ్‌టియు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను బేషరతుగా విరమించుకోవాలని ఐఎఫ్‌టియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మి డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన తలపెట్టిన రిలే దీక్షలు శుక్రవారానికి 958వ రోజుకు చేరాయి. దీక్షలనుద్దేశించి ఆమె మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిలుపుదల చేసినట్లుగా బిజెపి ఎంపి జివిఎల్ నరసింహారావు చేస్తోన్న బూటకపు ప్రకటనలను ప్రజలెవ్వరూ నమ్మబోరన్నారు. ఉక్కుపై చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వంతో జివిఎల్ ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులను, ప్రజలను మభ్యపెట్టడం ఎంత మాత్రమూ తగదన్నారు. లక్షలాది మందికి జీవనోపాధి కల్పిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ సర్కారు కార్పొరేట్లకు కట్టబెట్టడం దారుణమన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని ప్రభుత్వ రంగ సంస్థల బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి, పూర్తి ఉత్పత్తి సామర్థ్యంతో నడపాలని తెలిపారు. దీక్షల్లో ఐఎఫ్‌టియు సీనియర్ నాయకులు వై.కొండయ్య, ప్రొఫెసర్ ఎస్.సూరప్పడు, తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి సమ్మెలోకి..

(మొదటి పేజీ తరువాయి)

సమ్మెకు సంబంధించిన సమాచారాన్ని ఉద్యోగులందరికీ సమాచారం అందించాలని తెలిపారు. డిసెంబరు ఆరో తేదీన అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలను చిన్నచూపు చూస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామని ప్రకటించారని, ఇంత వరకు అమలు చేయలేదని వివరించారు. మినీ వర్కర్లందరినీ మెయిన్ వర్కర్లుగా వెంటనే గుర్తించాలని, విధుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, ఇంట్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. 48 ఏళ్ల నుంచి స్త్రీ, శిశుసంక్షేమశాఖలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరీకి గురవుతున్నారని తెలిపారు. వారికి ఇఎస్ఐ, ఇన్సూరెన్స్, పెన్షన్, గ్రాడ్యూటీ సౌకర్యాలు లేకుండా రోజురోజుకూ యాప్స్ పేరుతో పనిభారం పెంచుతున్నారని వివరించారు. అనేక పర్యాయాలు ప్రత్యక్షంగా నిరసన ప్రదర్శనలు చేశామని, ముఖ్యమంత్రి, ఆయా శాఖల మంత్రులు, ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్లకు వినతిపత్రాలు ఇచ్చామని తెలిపారు. అనేక సందర్భాల్లో చర్చించినప్పటికీ సమస్యలు ఏవీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరిగిన సమయంలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మండలిలో లేవనెత్తారని, తాము రాష్ట్ర వ్యాప్త ఆందోళన చేపట్టామని అన్నారు. గతనెల తొమ్మిదో తేదీన కమిషనర్‌తోనూ చర్చించామని, కానీ ఒక్క అడుగూ ముందుకు పడలేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో హక్కుల సాధన కోసం అనివార్య పరిస్థితుల్లో సమ్మెలోకి వెళుతున్నామని వారు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయా సంఘాల నాయకులు ఎన్‌సిహెచ్ సుప్రజ, ప్రేమ తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులకు భూములపై సర్వ హక్కులు

(మొదటి పేజీ తరువాయి)

మంది పేద రైతులకు మంచి జరుగుతుందన్నారు. చుక్కల భూమలను నిషేధిత జాబితా నుంచి తొలగించామని, దీంతో 2.6 లక్షల ఎకరాలకు సంబంధించి 1.2 లక్షల మంది రైతులకు మంచి జరుగుతుందని చెప్పారు. షరతులు గల పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి 33,394 ఎకరాలు సాగు చేసుకుంటున్న 22,042 మంది రైతులకు సర్వహక్కులు కల్పించామని తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా కొన్న భూములకు సంబంధించి ఎస్‌సి రైతులకు రుణాలు మాఫీ చేస్తూ 22,387 ఎకరాలను నిరుపేదలైన 22,346 మంది దళితులకు హక్కులు కల్పించామన్నారు. గిరిజనులకు మంచి చేసేందుకు ఆర్ఓఎఫ్ఆర్ పట్టాల పంపిణీ చేపట్టామని, సాగు హక్కులు కల్పిస్తూ 1,56,655 గిరిజన కుటుంబాలకు 3,26,982 ఎకరాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. లంక భూములకు డికెటి, లీజు పట్టాలివ్వాలని నిర్ణయించి ఎ, బి కేటగిరీలకు డికెటి పట్టాలు, సి, డి కేటగిరిలో లీజు పట్టాలివ్వాలని నిర్ణయం తీసుకుని, 17,760 మంది నిరుపేదలకు మంచి చేశామన్నారు. సర్వీస్ ఈనాం భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి 1,61,584 మంది కుమ్మరి, కమ్మరి, రజక, నాయీ బ్రహ్మణ తదితర వృత్తుల వారికి మంచి చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 42,307 మంది నిరుపేదలకు 46,463 ఎకరాల భూపంపిణీ కార్యక్రమానికి ఈ రోజు ఇక్కడి నుంచి శ్రీకారం చుడుతున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 35,44,866 ఎకరాలకు సంబంధించి 20,24,709 మంది పేదలకు హక్కులు కల్పించి వారి చేతుల్లో పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ఇవేకాకుండా నేరుగా బటన్ నొక్కి అక్క చెల్లెమ్మల ఖాతాల్లో రూ.2.40 లక్షల కోట్లు వేశామని తెలిపారు.

మోసపూరిత మాటలు నమ్మొద్దు

'2014 నుంచి 2019 వరకు ఐదేళ్ల కాలంలో చంద్రబాబు ఎంతమందిని మోసం చేశారో చూశాం. ఇవన్నీ గుర్తుకు తెచ్చుకోండి. రాబోయే రోజుల్లో చంద్రబాబు నోట్లో నుంచి, ఆయన గజదొంగల ముఠా, దత్తపుత్రుడు అందరూ ఏకమై ప్రజలను మోసం చేసేందుకు అడుగులు వేస్తున్నారు. ప్రతి ఇంటికి బెంజికారు, కేజీ బంగారం ఇస్తామంటారు' అని సిఎం జగన్ ఎద్దేవా చేశారు. ప్రజలు మోసపోవద్దని.. అబద్ధాలను నమ్మవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పినిపే విశ్వరూప్, తానేటి వనిత, మేరుగ నాగార్జున, ధర్మాన ప్రసాదరావు, ఎంపిలు కోటగిరి శ్రీధర్, మిథున్‌రెడ్డి, జిల్లాలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

సిపిఎం నాయకుల ముందస్తు అరెస్టులు

సిఎం జగన్ నూజివీడు పర్యటన సందర్భంగా ఏలూరు జిల్లాలో పలుచోట్ల సిపిఎం నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. నూజివీడు మండలం గొల్లపల్లిలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, ఉంగుటూరు మండలం కైకరంలో కౌలు రైతు సంఘం జిల్లా కన్వీనర్ కె.అప్పారావును నిడమర్రు మండలంలో భవన నిర్మాణ కార్మికసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి, సిపిఎం నేత నారపల్లి రమణరావును, ఇతర కార్మిక, ప్రజా సంఘాల నాయకులను పోలీసులు గురువారం అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేశారు. పలువురిని గృహ నిర్బంధం చేశారు. సిపిఎం నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం, గృహనిర్బంధానికి పాల్పడడం అప్రజాస్వామికమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు.

సమగ్ర భూ పంపిణీ కావాలి

- మొక్కుబడి కార్యక్రమాలు వద్దు
- వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పేదలకు మొక్కుబడి భూ పంపిణీ కాకుండా సమగ్ర పంపిణీ చేపట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల స్టంట్ కోసం కాకుండా కోనేరు రంగారావు కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో పేదలకు పంచడానికి అవకాశం ఉన్న 16 రకాల భూములను ప్రతి పేద కుటుంబానికీ పంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా భూ పంపిణీ ఊసే లేకుండా ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఈ కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. దీనిలో చిత్తశుద్ధి లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ 50 శాతం మందికి భూమిలేక రెక్కల కష్టమ్మీద ఆధారపడి జీవిస్తున్నారని, ప్రతియేటా ఉపాధి కోసం 22 లక్షల నుంచి 30 లక్షల కుటుంబాలు పొట్టకూటి కోసం వలసలు పోతున్నాయని పేర్కొన్నారు. వీరి జీవనం సజావుగా సాగాలంటే, పనిదొరకాలంటే భూ పంపిణీ తప్ప మరో మార్గం లేదని అన్నారు. పేదలకు పంచడానికి 30 లక్షల ఎకరాలు ఉండాలని కోనేరు రంగారావు కమిటీ చెప్పిందని, కానీ వైసిపి ప్రభుత్వం 42,307 కుటుంబాలకు 46,463 ఎకరాలు మాత్రమే పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిందని పేర్కొన్నారు. అది కూడా నాలుగైదు జిల్లాల్లోనే 90 శాతం ఉందని వివరించారు. 2005లో ఉమ్మడి రాష్ట్రంలో వామపక్షాల ఒత్తిడి మేరకు రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కోనేరు రంగారావు నాయకత్వంలో ఏర్పాటైన భూ కమిటీ ప్రతి కుటుంబానికీ ఎకరం భూమి ఇవ్వొచ్చని, అంత భూమి అందుబాటులో ఉందని 102 సిఫార్సులు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 92 సిఫార్సులు ఆమోదించిందని వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూమితోపాటు 16 రకాల భూమి సుమారు 30 లక్షల ఎకరాలకుపైగా ఉందని కమిటీ తెలిపిందని వివరించారు. ఒక్క కడప జిల్లాలోనే లక్షల ఎకరాలు అక్రమార్కుల చేతుల్లో ఉన్నట్లు కలెక్టరు చేపట్టిన విచారణలో తేలిందని, ఇలాంటి కబ్జాదారులు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాలు అక్రమంగా అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. వీరికి అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీ నాయకుల అండదండలు ఉన్నాయని తెలిపారు. వారి జోలికి పోవడం లేదని, రాష్ట్రంలో పేదలకు పంచడానికి అవకాశం ఉన్న అన్ని రకాల భూములనూ సేకరించి ప్రజలకు సమగ్ర భూ పంపిణీ చేపట్టాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ సంస్థల్లో 1500 ఏఈఈ పోస్టులు ఖాళీ

- ఏళ్ల తరబడి భర్తీ చేయని ప్రభుత్వం
- ఉన్న ఇంజనీర్లపైనే పనిభారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

విద్యుత్ సంస్థల్లో ఇంజనీర్ల కొరత వేధిస్తోంది. కొత్త నియామకాలు లేకపోవడంతో ఉన్నవారిపైనే పని భారం పడుతోంది. ప్రతి ఏటా వందల సంఖ్యలో ఇంజనీర్లు పదవీ విరమణ చేస్తున్నారు. యాజమాన్యం ఖాళీ పోస్టుల భర్తీ గురించి పట్టించుకోవడం లేదు. గత ఐదేళ్లుగా ఒక్క ఇంజనీరింగ్ పోస్టుకు కూడా నోటిఫికేషన్ విడుదల చేయలేదు. విద్యుత్ సంస్థల్లో ఇంజనీర్ల నియామకం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఏఈఈ)స్థాయి నుంచి ఉంటుంది. మొత్తం మూడు విద్యుత్ సంస్థల్లో 7,500 మంజూరైన పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతం ఆరువలేమంది మాత్రమే పనిచేస్తున్నారు. 1500 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్‌కో)లో 400 ఎఇఇ పోస్టులు, విద్యుత్ సరఫరా సంస్థ(ట్రాన్స్‌కో)లో 420 పోస్టులు, విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల్లో 380 పోస్టుల వరకు ఖాళీలు ఉన్నాయి. నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్‌డిఎస్‌టిపిపి) మూడో యూనిట్‌కు, కడపలోని ఎం.వి.రమణారెడ్డి రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంటు(ఇంతకుముందు ఆర్‌టిపిపి)లో 600 మెగావాట్ల యూనిట్‌కు ఇప్పటి వరకు సిబ్బందిని మంజూరు చేయలేదు. ఇతర యూనిట్లలో ఉన్న సిబ్బందినే జెన్‌కో ఉపయోగిస్తోంది. విజయవాడ నార్లా తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్)లో 800 మెగావాట్ల యూనిట్ నిర్మాణం జరుగుతోంది. దీనికి కూడా సిబ్బందిని మంజూరు చేయలేదు. నియామకం లేకపోవడంతో ఉన్నవారినే ఇన్‌ఛార్జులుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. డిస్కమ్‌లలో ఒక్క సర్కిల్ చూడాల్సిన ఎఇ అదనంగా రెండు సర్కిళ్లను చూస్తున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఒక విభాగం చూడాల్సిన ఉద్యోగి అదనంగా మరో విభాగం చూడాల్సి వస్తోంది. పోస్టుల భర్తీ కోసం విద్యుత్ సంస్థలు ఆయా బోర్డు సమావేశాల్లో తీర్మానం చేసుకొని ప్రభుత్వానికి పంపాలి. ఇప్పటి వరకు జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంలు ఇలాంటి ప్రతిపాదనలు పంపలేదు. తమపై పని ఒత్తిడి తీవ్రంగా ఉందని పోస్టులు భర్తీ చేయాలని ఉద్యోగులు ప్రభుత్వానికి, విద్యుత్ సంస్థల యాజమాన్యానికి పలుసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల విద్యుత్ సంస్థల్లో సుమారు 500 మంది ఉద్యోగులు స్వచ్ఛంద ఉద్యోగ విరమణ చేశారు. మరోవైపు ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్ కోర్సులు పూర్తిచేసిన లక్షల మంది అభ్యర్థులు విద్యుత్ సంస్థల్లో పోస్టుల భర్తీ నోటిఫికేషన్ ఎదురుచూస్తున్నారు.

పేలుడు పదార్థాలు రవాణా చేస్తే చర్యలు

- నిరోధానికి ప్రత్యేక అధికారులు
- విజయవాడ రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రైళ్లలో పేలుడు పదార్థాలను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనివిజయవాడ రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ హెచ్చరించారు. పేలుడు పదార్థాల రవాణాను నిరోధించేందుకు అన్ని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఆర్‌పిఎఫ్ బృందాలు, టిక్కెట్ చెకింగ్ స్క్వాడ్‌తోపాటు వివిధ విభాగాలకు చెందిన ఇన్‌స్పెక్టర్లను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. విజయవాడ రైల్వే డిఆర్ఎం కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అగ్ని ప్రమాదాల నివారణపై ప్రయాణికుల్లో అవగాహన పెంచేందుకు డివిజన్ పరిధిలో దీపావళి సందర్భంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. పండగ సీజన్‌లో 26 ప్యాంట్రీ కార్ తనిఖీలు, 193 ఎస్ఎల్ఆర్ తనిఖీలు జరిగాయన్నారు. ప్రయాణికులు రైళ్లలో గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్, కిరోసిన్, స్టవ్‌లు, అగ్గిపెట్టెలు, సిగరెట్ లైటర్లు, బాణసంచా వంటివి తీసుకెళ్లొద్దని సూచించారు. మీడియా సమావేశంలో ఎడిఆర్ఎం (ఆపరేషన్స్) ఎం శ్రీకాంత్, సీనియర్ డిసిఎం వావిళపల్లి రాంబాబు, సినియర్ డిఎస్‌సి వల్లేశ్వర్, సీనియర్ డిఇఇ మెయిన్‌టెన్స్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత, గిరిజనుల్లో తగ్గిన పేదరికం

- మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్లుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల్లో పేదరికం తగ్గిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. వైసిపి ప్రభుత్వం తీసుకున్న చరిత్రాత్మక నిర్ణయాలను చూసి తట్టుకోలేక టిడిపి దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా హక్కుల కోసం ఎదురుచూస్తున్న పేదలకు భూములపై హక్కులు కల్పించిన నాయకుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఏరోజైనా వెనుకబడిన తరగతులను పట్టించుకున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కనీసం సొంత ఇళ్లు లేని చంద్రబాబు ప్రజలకు ఏమి న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

మహేంద్ర మృతిపై విచారణ చేయాలని ధర్నా చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు, కార్యకర్తలు

హోం మంత్రి రాజీనామా చేయాలి

- మహేంద్ర కుటుంబానికి రూ.50 లక్షలు పరిహారమివ్వాలి
- రాజమహేంద్రవరంలో సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, కొవ్వూరు రూరల్

దళిత యువకుడు బొంతు మహేంద్ర మృతికి నైతిక బాధ్యత వహిస్తూ హోం మంత్రి రాజీనామా చేయాలని సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని శ్యామలా సెంటర్ వద్ద ధర్నా చేపట్టారు. మహేంద్ర మృతిపై సమగ్ర విచారణ చేయాలని, హోం మంత్రి రాజీనామా చేయాలని, దళితులపై దాడులను అరికట్టాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినదించారు. ధర్నానుద్దేశించి సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు టి.అరుణ్, తాటిపాక మధు మాట్లాడారు. దళిత యువకుడి మృతికి నైతిక బాధ్యత వహిస్తూ హోం మంత్రి రాజీనామా చేయాలని, మృతుని కుటుంబానికి రూ.50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నాయకులను గృహనిర్బంధం చేయడం దారుణమన్నారు. దళిత సంఘాల నాయకులతో కలిసి త్వరలో చలో దొమ్మేరు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

మహేంద్ర కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఆండ్ర మాల్యాద్రి తదితరులు

బాధిత కుటుంబానికి కెవిపిఎస్ పరామర్శ

బొంత మహేంద్ర కుటుంబాన్ని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి శుక్రవారం పరామర్శించారు. మహేంద్ర తల్లి శ్రీదేవితో మాట్లాడారు. మహేంద్రను ఎస్ఐ భూషణం ప్రత్యక్షంగా కారులో ఎక్కించుకుని స్టేషన్‌కు తీసుకెళ్లి అవమానించారని బాలుడి తల్లి తెలిపారు. ఫ్లెక్సీ వివాదంలో ఉద్దేశపూర్వకంగానే కేసులు పెట్టారని వాపోయారు. దీనికి కారకులైన ముదునూరి నాగరాజు, బలుపో సతీష్‌లను అరెస్టు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ.. మహేంద్ర ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి ఇవ్వాలన్నారు.ఆయన వెంట కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వల రాంబాబు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర బాబు ఉన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నిరవధిక దీక్షలు

నిరాహారదీక్ష చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విజయనగరం కలెక్టరేట్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన విద్యార్థులు శుక్రవారం నిరవధిక నిరాహారదీక్షలు చేపట్టారు. దీక్షలను ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ అశోక్ ప్రారంభించారు. పలు ప్రజాసంఘాల నాయకులు దీక్షలకు మద్దతు తెలిపారు. దీక్షలనుద్దేశించి అశోక్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగానే ఉన్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగా సాధించుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఇప్పటికీ సొంత భవనాలు కేటాయించని పరిస్థితి చూస్తుంటే ప్రభుత్వ చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు సిహెచ్ పావని మాట్లాడుతూ ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పెరుగుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదన్నారు. ఐదేళ్ల క్రితం నిరాహార దీక్షలు చేసిన సందర్భంగా విద్యార్థినులకు శానిటరీ నాప్కిన్స్ పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తే నేటి వరకు చేయలేదని తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే విద్యార్థుల ఆందోళనను ప్రభుత్వం రుచి చూడక తప్పదని హెచ్చరించారు. దీక్షలకు సిఐటియు, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, పట్టణ పౌర సంక్షేమ సంఘం, శ్రామిక మహిళా సంఘం నాయకులు మద్దతు తెలిపారు. దీక్షల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ వెంకటేష్, పి.రామ్మోహన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.సూర్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలి

- మిల్లర్లకు మంత్రి కారుమూరి సూచన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ముందుకు సాగాలని మిల్లర్లకు పౌర సరఫరాలశాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు సూచించారు. విజయవాడలోని వజ్ర గ్రౌండ్‌లో 30వ అంతర్జాతీయ రైస్ అండ్ గ్రెన్ ప్రాసిసెంగ్ టెక్నాలజీ, మిషనరీ ఎగ్జిబిషన్ సమావేశం మిల్లర్ల అసోసియేషన్ నాయకులు బాబ్జీ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. మూడు రోజులపాటు జరగనున్న ఎగ్జిబిషన్‌ను మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన ఎగ్జిబిషన్ సభలో ఆయన మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం రైతులు, మిల్లర్లకు ఎటువంటి నష్టం లేకుండా, అందరికీ న్యాయం జరిగేలా సహకరిస్తోందన్నారు. విజయవాడలో ఇంటర్నేషనల్ స్థాయి ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. మిల్లర్ల సమస్యలు తమ దృష్టికి తీసుకొస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ పంటకు చెల్లించాల్సిన నగదును ఆ పంట సమయంలోనే తమ ప్రభుత్వం చెల్లింపులు జరుపుతోందన్నారు. ఈ సమావేశంలో ఆలిండియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఛైర్మన్ గుమ్మడి వెంకటేశ్వరరావు, రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ద్వారంపూడి వీరభద్రారెడ్డి, ఉపాధ్యక్షులు ఊరా భాస్కరరావుతోపాటు పలు జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్‌లో రైస్ మిల్లింగ్ మిషనరీ అండ్ టెక్నాలజీకి సంబంధించిన మిషన్లు, మోడరన్ రైస్ మిల్స్‌లో కలర్ సార్టెక్స్ మిషనరీ ఏర్పాటుకు సంబంధించిన యంత్రాలు, నాణ్యతను సూచించే క్వాలిటీ డ్రయ్యర్స్‌ను ఉంచారు.

యండమూరికి లోక్‌నాయక్ పురస్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌కు లోక్‌నాయక్ ఫౌండేషన్ సాహిత్య పురస్కారాన్ని అందజేయనున్నట్టు ఫౌండేషన్ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తెలిపారు. 18 ఏళ్లుగా ఈ పురస్కారాన్ని ఇస్తున్నట్టు వెల్లడించారు. విశాఖ ఆంధ్ర యూనివర్సిటీలోని హిందీ భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 18న మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావు, హరి వంశరాయ్ బచ్చన్‌ల వర్ధంతి రోజున రూ.2 లక్షల నగదు బహుమతితో యండమూరి వీరేంద్రనాథ్‌ను సత్కరించనున్నామని చెప్పారు. అలాగే జీవిత సాఫల్య పురస్కారాలను ప్రముఖ మానసిక వైద్యులు, రచయిత ఇండ్ల రామసుబ్బారెడ్డి, బెంగళూరు తెలుగు సమితి రాధాకృష్ణరాజు, రచయిత తుల్లుమిల్లి విల్సన్ సుధాకర్‌లకు అందజేయనున్నట్టు వెల్లడించారు. వీరికి ఒక్కొక్కరికీ రూ.50 వేల నగదు పురస్కారం అందజేసి సత్కరిస్తామని తెలిపారు.

ఫార్మాలో 10,282 సీట్లు భర్తీ

- ముగిసిన అడ్మిషన్ల కౌన్సెలింగ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇఎపిసెట్-2023లో భాగంగా ఫార్మసీ మొదటి దశ విభాగం సీట్ల కేటాయింపు పూర్తయింది. మొత్తం 10,423 సీట్లు అందుబాటులో ఉండగా, 10,282 సీట్లు భర్తీ అయ్యాయని ఇఎపిసెట్ అడ్మిషన్ల కన్వీనర్, సాంకేతిక విద్యాశాఖ కమిషనరు సిహెచ్ నాగరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇఎపిసెట్ బైపిసి విభాగంలో 72,583 మంది అర్హత సాధించగా, 15,456 మంది కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరిలో 14,832 మంది అభ్యర్థులు ఆప్షన్లు ఎంపిక చేసుకున్నారు. 192 కళాశాలల్లో బి-ఫార్మసీ, ఫార్మ్-డి కోర్సులతోపాటు ఫార్మస్యూటికల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో మొత్తం 10,423 సీట్లు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 10,282 సీట్లు మొదటిదశ కౌన్సెలింగ్‌లో భర్తీ అయ్యాయి. ఫార్మా ఇంజినీరింగ్ కోర్సులు ఒక యూనివర్సిటీ కళాశాలతోపాటు 3 ప్రైవేటు కళాశాలల్లో 150 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బి ఫార్మాలో 8 యూనివర్సిటీ కళాశాలలు, 115 ప్రైవేటు కళాశాలల్లో 8,766 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఫార్మ్-డి కోర్సు రెండు యూనివర్సిటీ కళాశాలలతో పాటు 63 ప్రైవేటు కళాశాలల్లో ఉంది. వీటిల్లో బి-ఫార్మలో మాత్రమే 141 సీట్లు భర్తీ కాలేదు. మిగిలిన అన్ని సీట్లూ భర్తీ అయ్యాయి. రాష్ట్ర క్రీడాభివృద్ధి సంస్థ నుంచి తుది మెరిట్ జాబితా రాకపోవడంతో స్పోర్ట్స్ కోటాకు చెందిన 47 సీట్లను భర్తీ చేయలేదు. ప్రవేశాలు పొందిన అభ్యర్థులు ఈ నెల 21లోపు వ్యక్తిగతంగా కళాశాలల్లో రిపోర్టు చేయాలని కమిషనరు పేర్కొన్నారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న వనజ

రాజకీయ లబ్ధి కోసమే మహిళా బిల్లు

- ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణతోనే సామాజిక న్యాయం
- నంద్యాలలో ఎపి మహిళా సమాఖ్య15వ రాష్ట్ర మహాసభ ప్రారంభం

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

రాజకీయ లబ్ధి కోసమే పార్లమెంటులో మహిళా బిల్లు తీసుకొచ్చారని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు జాతీయ నాయకులు అక్కినేని వనజ, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు అన్నారు. కేంద్రం తీసుకొస్తున్న చట్టాలను కేంద్రీకృతం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రయివేటుపరం చేస్తున్నారని, దీంతో సామాజికన్యాయం, మహిళా సాధికారత ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభ రెండు రోజుల పాటు నంద్యాలలో జరగనుంది. తొలిరోజు శుక్రవారం నంద్యాల పెద్ద మార్కెట్ యార్డ్ నుంచి మున్సిపల్ టౌన్ హాల్ వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వనజ మాట్లాడుతూ.. దేశంలో ఆర్థిక వ్యవస్థ బాగుందని చెప్పుకునే నరేంద్ర మోడీ ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూస్తోందన్నారు. మహిళలకు కనీస గౌరవం కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. మహిళా సాధికారతను తుంగలో తొక్కారని, మహిళా రిజర్వేషన్ బిల్లు కేవలం ఒక నాటకమని విమర్శించారు. మహిళల పట్ల ప్రధాని మోడీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా చట్టసభలలో మహిళా రిజర్వేషన్లను రాబోయే 2024 సార్వత్రిక ఎన్నికలకే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లాభాల్లో ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రయివేటు రంగ సంస్థకు అప్పగిస్తూ ఉపాధిని దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కరువు విలతాండవమాడుతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కరువును తగ్గించి చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఉమ్మడి కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి గుంటూరు పల్నాడు వంటి ప్రాంతాలకు ప్రజలు వలసలు పోతున్నారని, వారిని ఆదుకోవడంలో సిఎం పూర్తిగా వైఫల్యం చెందారని విమర్శించారు. బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి అధ్యక్షత వహించారు . రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గ భవాని, వర్కింగ్ అధ్యక్షులు అత్తిలి విమల, రాష్ట్ర కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యక్తిగత రుణాలపై పెద్ద ప్రభావముండదు

ఆర్‌బిఐ కొత్త నిబంధనలపై ఎస్‌బిఐ ఛైర్మన్

న్యూఢిల్లీ : వ్యక్తిగత రుణాల జారీలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించిన నూతన నిబంధనలు తమ బ్యాంక్‌పై స్వల్ప ప్రభావం మాత్రమే చూపనున్నాయని ఎస్‌బిఐ ఛైర్మన్ దినేష్ ఖారా పేర్కొన్నారు. పైగా తమ బ్యాంక్ మూలధన నిష్పత్తి పెరగనుందన్నారు. ఎస్‌బిఐ వద్ద తగినన్ని రిజర్వులు ఉన్నాయని.. కొత్త నిధుల సమీకరణ కూడా అవసరం లేదన్నారు. బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిలు జారీ చేసే వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్ రుణాల నిబంధనలను కఠినతరం చేస్తూ ఆర్‌బిఐ గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. హామీలేని వ్యక్తిగత రుణాలకు రిస్క్ వెయిట్‌ను 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. ఈ సవరించిన నిబంధనలు గృహ, విద్య, వాహన, బంగారం తనఖా రుణాలకు వర్తించవు. ఈ రుణాలకు యథాతథంగా 100 శాతం రిస్క్ వెయిట్ కొనసాగుతుందని తెలిపింది. కాగా.. హామీలేని వ్యక్తిగత రుణాలపై రిస్క్ వెయిట్‌ను 25 పర్సెంటేజీ పాయింట్లు పెంచి 125 శాతానికి చేర్చింది. అదే సమయంలో క్రెడిట్ కార్డు రుణాల విషయంలో రిస్క్ వెయిట్‌ను 25 పర్సెంటేజీ పాయింట్లు పెంచి ప్రస్తుత 125 శాతం నుంచి 150 శాతానికి చేర్చింది. అధిక రిస్క్ వెయిట్ ఉంటే.. బ్యాంకులు ఆయా హామీలేని వ్యక్తిగత రుణాల కోసం మరిన్ని నిధులను పక్కన పెట్టాల్సి వస్తుంది. ఆర్‌బిఐ నిర్ణయంతో శుక్రవారం స్టాక్ మార్కెట్‌లో బ్యాంక్‌లు, ఎన్‌బిఎఫ్‌సిల షేర్లు ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

Cressanda

క్రెసండ సొల్యూషన్స్ రెవెన్యూ 38% వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన ద్వితీయ త్రైమాసికం (క్యూ2)లో క్రెసండ సొల్యూషన్స్ రెవెన్యూ 38 శాతం పెరిగి రూ.19.49 కోట్లుగా నమోదయ్యినట్లు తెలిపింది. ఐటి, డిజిటల్ మీడియా ఆధారిత సేవలను అందించే తమ సంస్థ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రూ.14.13 కోట్ల రెవెన్యూ ఆర్జించినట్లు పేర్కొంది. గడిచిన క్యూ2లో కంపెనీ నికర లాభాలు బహుళ రెట్లు పెరిగి రూ.5.1 కోట్లుగా నమోదయ్యిందని.. ఇంతక్రితం త్రైమాసికంలో రూ.12 లక్షల లాభాలను నమోదు చేసినట్లు పేర్కొంది. 2022-23లో మొత్తంగా రూ.6.08 కోట్ల లాభాలను సాధించినట్లు గుర్తు చేసింది.

మార్కెట్లోకి ఎల్‌జి 'వాష్ టవర్' విడుదల

న్యూఢిల్లీ : ప్రముఖ గృహోపకరణాల కంపెనీ ఎల్‌జి భారత మార్కెట్లోకి కొత్త వాష్ టవర్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. లాండ్రీ చేసే విధానంలో భారతీయ గృహాల కోసం యూనిబాడీని డిజైన్ చేయడం జరిగిందని ఎల్‌జి ఇండియా ఎండి హాంగ్ జు జియోన్ పేర్కొన్నారు. లాండ్రీ సొల్యూషన్స్‌లో ఇది ఒక గొప్ప మైలురాయి అని తెలిపారు. ఎల్‌జి వాష్‌టవర్ గరిష్ఠ అమ్మకం ధరను రూ.2,75,000గా నిర్ణయించింది.

మరో రెండు దేశాలకు ఎస్‌బిఐ యోనో సేవలు

న్యూఢిల్లీ : దిగ్గజ బ్యాంకింగ్ సంస్థ ఎస్‌బిఐ తన డిజిటల్ బ్యాంకింగ్ యాప్ 'యోనో'ను అమెరికా, సింగపూర్‌లకు విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఆ రెండు దేశాల్లో త్వరలోనే సేవలను అందుబాటులోకి తేనున్నామని ఎస్‌బిఐ ఐటి విభాగం డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ విద్య కృష్ణన్ తెలిపారు. డిజిటల్ లావాదేవీలతో పాటు ఇతర బ్యాంకింగ్ ఆధారిత సేవలను ఆయా దేశాల్లోని వినియోగదారులు పొందవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం సింగపూర్‌కు చెందిన డిజిటల్ లావాదేవీల నిర్వహణ సంస్థతో పాటు, సింగపూర్ మానిటరీ అథారిటీతో చర్చలు జరుపుతున్నామన్నారు. ప్రస్తుతం ఎస్‌బిఐ యోనో గ్లోబల్ సర్వీసులు 9 దేశాల్లో అందుబాటులో ఉన్నాయి. 2019లో బ్రిటన్‌లో ప్రారంభించిన ఈ సర్వీసులను క్రమంగా మారిషస్, కెనడా, బ్రెహెయిన్, మాల్దీవులు, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, నేపాల్‌లకు విస్తరించారు.

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి రథోత్సవం

ప్రజాశక్తి - తిరుచానూరు

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శుక్రవారం ఉదయం రథోత్సవం కన్నులపండువగా జరిగింది. యాత్రికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని, రథాన్ని లాగారు. రథోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి రథమండపంలో అమ్మవారికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి ఏడు గంటల నుంచి తొమ్మిది గంటల వరకు అశ్వవాహనంపై అమ్మవారిని ఊరేగించారు. రథోత్సవంలో తిరుమల పెద్ద జీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇఒ ఎవి.ధర్మా రెడ్డి, జెఇఒ వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

25 జిల్లాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లా మినహా 25 జిల్లాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు రవాణాశాఖ తెలిపింది. ఈ మేరకు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్‌ల ఏర్పాటు కోసం టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు రవాణాశాఖ కమిషనరు మనీష్‌కుమార్ సిన్హా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు టెండర్లను దాఖలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్‌లో వివరాలు వుంటాయని తెలిపారు.

నరేంద్రపై అక్రమ కేసులు

- టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ వైఫల్యాలను, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా తమ పార్టీ నేతలపై వందలాది అక్రమ కేసులు నమోదు చేసి ఏం సాధించారని శుక్రవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సంఘం డెయిరీని ఆక్రమించుకోవాలని ప్రభుత్వం ప్రయత్నించిందని, ఫలించకపోవడంతోనే అక్రమ కేసులు పెట్టిస్తోందని విమర్శించారు.

కొట్టేసిన భూముల కోసమే భూరక్ష : నక్కా ఆనంద్‌బాబు

వైసిపి నేతలు కొల్లగొట్టిన పేదల భూములపై సర్వహక్కులు కల్పించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దురాలోచన అని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు విమర్శించారు. ఆ పార్టీ నేతలు కొట్టేసిన 14 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు, ఇతర భూములకు సర్వహక్కులు కల్పించడానికే భూహక్కు-భూరక్ష అని ఆరోపించారు. టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పేదలకు భూ పంపిణీ పేరుతో ఏలూరులో ఆర్భాటంతో కూడిన అసత్యాలతో జగన్ తన అక్కసు మొత్తం చంద్రబాబుపై వెళ్లగక్కారని అన్నారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి 40 వేల ఎకరాలు కొల్లగొట్టారని విమర్శించారు.

తమ పార్టీకి ప్రజలిచ్చిన సొమ్మును అవినీతి సొమ్ముగా చూపే దుస్థితికి జగన్, జేబు సంస్థ సిఐడి దిగజారాయని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. పార్టీకి వచ్చే విరాళాల వివరాలు ఇవ్వాలని తమ పార్టీ కార్యాలయానికి నోటీసులిచ్చిందన్నారు. వివిధ మార్గాల్లో వైసిపికి వస్తున్న డబ్బు వివరాలు ఇవ్వాలని అడిగే ధైర్యం సిఐడికి ఉందా? అని ప్రశ్నించారు.

ఆరు రోజులు బ్యాంక్‌లు బంద్

- ఎఐబిఇఎ పిలుపు
- అవుట్ సోర్సింగ్‌ను నిలిపివేయలని డిమాండ్
- కొత్త నియామకాలు చేపట్టాలి

న్యూఢిల్లీ : ప్రభుత్వ, ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిని నిలిపివేయాలని, తగినన్ని శాశ్వత నియామకాలు చేపట్టాలని ఎఐబిఇఎ డిమాండ్ చేస్తోంది. ఇందుకోసం డిసెంబర్ 4-11వ తేదిల్లో ఆరు రోజుల పాటు దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని బ్యాంక్‌ల్లో సమ్మెకు పిలుపునిస్తున్నామని ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ) ప్రధాన కార్యదర్శి సిహెచ్ వెంకటాచలం తెలిపారు. వివిధ తేదిల్లో ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంక్ ఉద్యోగులు పాల్గొంటారని అన్నారు. డిసెంబర్ 4న పంజాబ్ నేషనల్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ అండ్ సింద్ బ్యాంక్‌ల ఉద్యోగులు దేశవ్యాప్త సమ్మెలో పాల్గొననున్నారు. డిసెంబర్ 5న బ్యాంక్ ఆఫ్ బరోడా, బ్యాంక్ ఆఫ్ ఇండియాలో, డిసెంబర్ 6న కెనరా బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్‌లలో, డిసెంబర్ 7న ఇండియన్ బ్యాంక్, యూకో బ్యాంక్‌లలో, డిసెంబర్ 8న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర ఉద్యోగులు దేశవ్యాప్తంగా నిరసనల్లో పాల్గొంటారని వెంకటాచలం తెలిపారు. డిసెంబర్ 11న ప్రయివేటు బ్యాంక్‌ల్లో అఖిల భారత సమ్మె జరగనుందన్నారు. కొన్ని బ్యాంకులు ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్ చేయడం వల్ల దిగువ స్థాయిలో నియామకాలు తగ్గడమే కాకుండా ఖాతాదారుల గోప్యత, వారి డబ్బు ప్రమాదంలో పడుతుందని వెంకటాచలం ఆందోళన వ్యక్తం చేశారు. అదే విధంగా కొన్ని బ్యాంకులు పారిశ్రామిక వివాదాల (సవరణ) చట్టాన్ని ఉల్లంఘిస్తున్నాయన్నారు. లేబర్ అధికారులు జోక్యం చేసుకున్నప్పటికీ, యాజమాన్యం వారి సలహాను పట్టించుకోవడం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులను బలవంతంగా బదిలీ చేస్తున్నాయన్నారు.

సంపాదకీయం

ఇదేనా దళితోద్ధరణ?

కులదురహంకార దుర్మార్గ భావజాలానికి, పెత్తందార్ల దౌర్జన్యకాండకు రాష్ట్రంలో మరో దళితుడు బలైపోయాడు. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గంలోని దొమ్మేరు గ్రామంలో అధికార పార్టీ ఆధిపత్య సామాజిక తరగతుల ముఠా ఘర్షణలకు అమాయక దళిత యువకుడైన బొంతా మహేంద్ర ప్రాణాలు కోల్పోవాల్సిరావడం బాధాకరం. అధికార పార్టీ స్థానిక పెత్తందారీ నేతలు, పోలీసులు వేధింపులే మహేంద్రను ఆత్మ'హత్య' చేసుకునేలా ప్రేరేపించాయన్నది స్పష్టం. ఆత్మహత్యకు ఉసి కొల్పడం కూడా హత్యతో సమానమే. గత ఎన్నికల్లో హోంమంత్రి తానేటి వనిత విజయం కోసం మహేంద్ర అహర్నిశలు కృషి చేశారని, పోలీసులు వేధిస్తున్నారని మొరపెట్టుకున్నా అమాత్యులు పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణం జరిగిందని బాధితుని కుటుంబ సభ్యులు వాపోతుంటే ఆ దయనీయ దుస్థితిని చూసినవారెవ్వరికైనా కన్నీళ్లు ఆగవు. శాంతిభద్రతలు పర్యవేక్షించాల్సిన రాష్ట్ర హోంమంత్రి ఇలాకలోనే దళితుల పరిస్థితి ఇంత దయనీయంగా ఉంటే ఇక రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో పెత్తందారీ దౌర్జన్యాలకు బలైపోతున్న అణగారిన ప్రజల అరణ్య రోదనలు పట్టించుకునేదెవరు?

దేశాధ్యక్ష పదవి అయిన రాష్ట్రపతి పీఠంపైనే దళిత, గిరిజన నేతలను కూర్చొబెట్టామని, ఇంతకంటే దళితోద్ధరణ, గిరిజనోద్ధరణ ఉంటుందా? బడుగుజీవులకు ఇంతకుమించి కావాల్సిందేముంటుంది? అంటూ కేంద్ర, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు, దానికి వంతపాడుతున్న వైసిపి లాంటి ఎన్డీయేతర పాలకులు మోసపూరిత చర్యలతో ప్రజలను మభ్యపెడుతున్నారు. వీరి నయవంచక విధానాల మాటున బొంతా మహేంద్రలాగో, వేముల రోహిత్ మాదిరో, సత్యంబాబులాగో, అనంతబాబు కారుడ్రైవర్ తరహాలోనో ఆసేతుహిమచలం అణగారిన జనం అనునిత్యం అకృత్యాలకు, అమానవీయ దాడులకు బలైపోతూనేవున్నారు. స్వతంత్ర భారత అమృతోత్సవాల వేడుకల్లో అమృత ఫలాలన్నీ పెత్తందారీ తరగతులకే పరిమితమై..నిరుపేదలకు కారుచీకట్లు, కన్నీటి కడగండ్లే మిగులుతున్నాయంటే పాలకులు అవలంభిస్తున్న దగాకోరు విధానాలే కారణం. అణగారిన జనాలకు చెందిన నేతల్లో ఒకరిద్దరికి పదవులు ఎరవేసి నిరుపేదలను మొత్తంగా వంచిస్తుండటం ఇప్పుడు కొత్త ట్రెండ్‌గా మారిపోయింది. అధికారంలోకి వచ్చిననాటి నుంచి ఎస్సీ వర్గీకరణపై నోరుమెదపని మోడీ సర్కార్.. ఇప్పుడు ఆ సామాజిక తరగతికి చెందిన అగ్రనాయకుడిని పంచన చేర్చుకొని ఓదార్చి 'ఇదిగో వర్గీకరణకు కమిటీ వేసేస్తున్నాం' అంటూ నాటకరంగాన నంది పురస్కార సమానమైన నటనతో రక్తికట్టించింది.

మనుధర్మ వర్ణసిద్ధాంతాన్ని ఒళ్లంతా పులుముకున్న కాషాయ కూటమి కుట్రలకు వేర్వేరు కారణాలతో పలు ప్రాంతీయ పాలక పార్టీలూ జీ హుజూర్ అంటుండడం సిగ్గుచేటు. టిడిపి అధినేత చంద్రబాబు గత ఎన్నికల వేళ 'దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారు?' అంటూ వ్యాఖ్యానించడంతో అప్పటికే అన్యాయానికి గురయ్యామని భావించిన దళితులు గంపగుత్తగా వైసిపి వైపు మళ్లారు. పాలకులు అయితే మారారు కానీ పరిస్థితిలో ఏమాత్రం మార్పు రాలేదన్న వాస్తవాన్ని గ్రహించేలోపే మళ్లీ ఎన్నికలొచ్చేశాయి. ఇప్పటికీ 'నా ఎస్సీ, నా ఎస్టీ..' అని తన ప్రసంగాల్లో ముఖ్యమంత్రి జగన్ దట్టిస్తూనేవుంటారు. కానీ దళిత కారుడ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటూ బెయిల్‌పై ఉన్న ఎమ్మెల్సీ అనంతబాబును తన వెనుకే తిప్పుకుంటున్నారు. దీనిద్వారా ఏం సంకేతం ఇవ్వదలచుకున్నారు? దళితులపై మాటల్లో ప్రేమ కురిపిస్తే సరిపోదు. ఆచరణలోనూ ఆదరాభిమానాలు చూపించాలి. అంతేకాని అడుగడుగునా పోలీసు పహారాలో అడుగులేస్తూ సమస్యలపై గళమెత్తినవారిని అణిచేస్తూ, వేధింపులకు గురిచేస్తూ పెత్తందారీ పోకడలతో పాలన సాగిస్తామంటే జనం హర్షించరు. ప్రజాసంక్షేమాన్ని, అణగారిన జనోద్ధరణను కోరుకుంటున్నామని చెప్పే నాయకులకూ ఇది తగని పని. ఇప్పటికైనా దళితులపై జరుగుతున్న దాడుల నివారణకు గట్టి చర్యలు చేపట్టాలి. దోషులను కఠినంగా శిక్షించాలి. అనునిత్యం అకృత్యాలకు బలైపోతున్నవారికి ఆర్థిక సాయం చేసి చేతులు దులిపేసుకోకుండా వారి మనుగడకు, బతుకుదెరువులకు భరోసా కల్పించే చర్యలు చేపట్టాలి.

మహనీయుని మాట



నువ్వు ధైర్యంగా
ఒక అడుగు ముందుకేస్తే
విజయం పది అడుగులు
ముందుకొస్తుంది.
- రవీంద్రనాథ్ టాగూర్,
విశ్వకవి.

Rabindranath Tagore

విశ్లేషణ

బిజెపి : బిసి ఆత్మగౌరవం

నూరు ఎలుకలు తిన్న పిల్లి హజ్‌కు వెళ్లిందని సామెత. బిజెపి బిసి ఆత్మగౌరవ సభ కూడా అలాంటిదే. దేశ ప్రధాని నరేంద్ర మోడీయే స్వయంగా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ శాసనసభకు ఎన్నికలు జరుగనున్న సందర్భంలో ఎన్నికల ప్రచార సభగా కాకుండా బిసి ల ఆత్మగౌరవం పేర జరిపిన సభ ఒక అపదమొక్కు మాత్రమే.

బిజెపి కి బడుగులకు రిజర్వేషన్లు అంటే వంటికి కారం పూసుకొన్నట్లు ఉంటుంది. కనుక కేంద్ర సర్వీసుల్లో బిసి రిజర్వేషన్లు ప్రతిపాదించిన మండల్ సిఫారసులను వెనక్కి నెట్టడానికి అద్వానీ ఆధ్వర్యంలో అయోధ్య రథయాత్ర జరిపింది. రథయాత్రలో అద్వానీ వెనకే ఉంటూ సమన్వయం చేసిన సిపాసాలార్ (సేనాని) ఈ మోడీయే. ఆనాడు కూడా పెద్దపత్రికలు మండల్ సిఫారసులను వ్యతిరేకించినా, ప్రతిభ అన్న అమాంబాపతు వాదనను ముందుకు తెచ్చినా ఆ యుద్ధానికి అవి మండల్-కమండల్, మండల్-మందిర్ వంటి పదబంధాలు సృష్టించాయి.

ఆ యుద్ధానికి ఒకవైపు అప్పటి ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ సారథ్యం వహిస్తే మరోవైపు అద్వానీ సారథ్యం, ఆయన వెనుక సెకెండ్ ఇన్ కమాండ్‌గా మోడీ. విశ్వనాథ ప్రతాప్ సింగ్‌ను ప్రధాని పదవి నుండి లాగేసే దాకా బిజెపి నిద్రపోలేదు. రామమందిర నిర్మాణం కోసం రథయాత్ర అని బిజెపి చెప్పుకొన్నా దాని అసలు ఉద్దేశాల్లో బిసి రిజర్వేషన్లకు మోకాలడ్డటం ఒకటి. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దేశమంతా ఆనాడు జరిపిన ఆందోళనలో కూడా బిజెపి ప్రచ్ఛన్న హస్తానిది ప్రధాని పాత్రే. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌టి రామారావు బిసి ల రిజర్వేషన్ కోటాను పెంచగా ఇక్కడ కూడా బాపతే అడ్డుపడింది. బిసి కోటా పెంపును వ్యతిరేకిస్తూ ఎన్ఎస్ఎస్ అనే ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి ఆర్ఎస్ఎస్ చక్రం తిప్పింది. ఎన్టీఆర్‌కు ఊపిరాడని స్థితిని తెచ్చిపెట్టింది. ఆత్మగౌరవ సభలో వేదిక మీదున్న జనసేన అధ్యక్షుడికి ఆ విషయం తెలుసో లేదో గానీ, ఈటెల రాజేందర్‌కు బాగానే తెలిసుండాలి. తెలంగాణ ఎన్నికల ఎత్తుగడల్లో భాగంగా బిజెపి ఏకాఏకిన బండి సంజయ్‌ని రాష్ట్ర అధ్యక్షపదవి నుండి తప్పించి కిషన్‌రెడ్డిని కూర్చోబెట్టింది. ఎన్నికల సందర్భంగా అత్యంత ఆంతరంగిక వలయాల్లో వేయాల్సిన ఎత్తులకు జిత్తులకు బండి సంజయ్ పనికి రాకుండా పోయారు.

ఎస్. వినయ కుమార్

నేను కూడా బీసీనే అని మోడీ చేసే తర్కం కూడా చెల్లుబాటు కాదు. ఎందుకంటే 'తెలి' వైశ్య కులాల్లో ఒకటి. వృత్తి రీత్యా ఉత్పత్తి ప్రక్రియలో పాల్గొనే శూద్రకులమే అయినా ఆ కులంలో ఆస్తిపాస్తులు గలవారు, చదువుకొన్నవారు గణనీయ సంఖ్యలో ఉన్నారు. కనుకనే 'తెలి' కులాన్ని వెనకబడిన కులంగా పరిగణించలేదు.

హిందూ మతం ఏకశిల వంటిదని నమ్మించడానికి బిజెపి ప్రయత్నిస్తున్నది. హిందువుల్లోని అంతరాలను మరుగుపర్చాలని చూస్తున్నది. కులగణన జరిగితే అంతరాలు ఏ స్థాయిలో ఉన్నాయో బయట పడతాయి. తన మనుస్మృతిని పొగిడేవారు, చాతుర్వర్ణ వ్యవస్థను ఎలా వద్దంటారు? అంటరానితనంపై, కుల అసమానతలపై ఎందుకు పోరాడుతారు? కర్మ సిద్ధాంతాన్ని ప్రభోదించేవారు నిచ్చెనమెట్ల కులవ్యవస్థను ఎందుకు నాశనం చేయాలనుకొంటారు? కనుక పైకి ఏం చెప్పినా సిద్ధాంత పరంగానే బిజెపి ...బీసీల, ప్రత్యేకించి బాగా వెనుకబడిన బీసీల ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల అభ్యున్నతికి వ్యతిరేకం.

గుజరాత్‌లో 1979-80లో మాత్రమే 'తెలి' కులాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం, 1999లో కేంద్ర ప్రభుత్వం బిసి కులాల జాబితాలో చేర్చాయి. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఆ రాష్ట్ర స్థానిక సంస్థల్లో బీసీలకు 10 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు చేశారు. ఈ ఏడాది ఆగస్టు 27 నుండి మాత్రమే ఆ కోటాను 22 శాతానికి పెంచారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న విధంగా బిసి కోటాను మరింత పెంచే అవకాశం ఉందన్న ప్రతిపక్ష కాంగ్రెస్ సభలో చేసిన వాదనను బిజెపి ప్రభుత్వం ఒప్పుకోలేదు. కాగా తెలంగాణలో 2018 నవంబర్ నుండి స్థానిక సంస్థల్లో బిసి కోటా 34 శాతం అమలవుతోంది. రెండు రోజుల క్రితం బీహార్ ప్రభుత్వం విద్యా ఉద్యోగాల్లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి రిజర్వేషన్లు 65 శాతానికి పెంచింది.

బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ కులగణన ఫలితాలను వెల్లడి చేయగానే కాంగ్రెస్ ముఖ్యమంత్రులు ఒకరి వెంట ఒకరుగా తమ రాష్ట్రాల్లోనూ కులగణన నిర్వహిస్తామని ప్రకటించారు. దేశం మొత్తం మీద బిసి కులాల ఓట్లు కాంగ్రెస్‌కు నానాటికీ తగ్గిపోయాయి. బిజెపి కి పెరిగాయి. గనుక కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ వెంటనే కులగణన రాగం అందుకొన్నారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉన్నా ఎన్నడూ కాంగ్రెస్ ఆ పని చేయలేదు. జనాభా లెక్కల సేకరణకు వెళ్లే ముందు ప్రతిసారి కులగణన కూడా జరిపాలన్న డిమాండ్ ముందుకొచ్చింది. కులగణన వల్ల జనాభా సంఖ్యలతో పాటు ఏ కులం విద్యా, ఉద్యోగాల్లో, ఆర్థికంగా ఏ స్థాయిలో ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుంది. దాన్ని బట్టి ఎవరికి ఎలాంటి ప్రత్యేక సహాయం అవసరమన్నది నిర్ణయించుకోవచ్చు. బిసి రిజర్వేషన్లలో అంతర్గత కోటాలపై పున:పరిశీలన చేయవచ్చు. కాంగ్రెస్ ఆ పని చేయలేదు. కానీ ఇప్పుడు కులగణన కోసం డిమాండ్ చేస్తోంది. ఇప్పటికైనా ఆ పని చేస్తున్నందుకు సంతోషం.

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మొదట కులగణనకు ససేమిరా అన్నా ఇప్పుడు శషబిషలు పడుతోంది. హోంమంత్రి అమిత్ షా కొన్నిరోజుల క్రితం తన పార్టీ రాష్ట్ర అధ్యక్షులతో సుదీర్ఘ సమావేశం జరిపారు. రాహుల్ గాంధీ కులగణన కోసం డిమాండ్ చేస్తున్నందున ఎన్నికల్లో దాని ప్రభావం ఎలా ఉంటుందని అడిగారు. వాళ్లనడిగితే ఏం తెలుస్తుంది? కనుక 'ఏడుగురు అంధులు-ఒక ఏనుగు' అన్న కథలాగే ఉంటుంది. చివరకు కులగణనకు మేము వ్యతిరేకమని ఎప్పుడూ చెప్పలేదు. పోతే ఇప్పటిదాకా ఒక నిర్ణయం చేయలేదంతే అని బిజెపి గోడమీది పిల్లి లాంటి వైఖరి చూపెట్టింది.

బిజెపి కి ప్రధానంగా బ్రాహ్మణ, వైశ్య కులాలతో పాటు ఇతర ఆధిపత్య కులాల పార్టీ. అడుగడుగునా అది కన్పిస్తుంది. దాన్ని పోగొట్టడానికి సీట్ల కేటాయింపుల్లో బీసీల సంఖ్యను కాస్త పెంచినా ఆధిపత్య కులాల పెత్తనమే బిజెపి ని నడిపిస్తోంది. దాని మార్గదర్శి ఆర్ఎస్ఎస్ గురించి చెప్పనే అక్కర్లేదు. దాని ఎగశ్వాస దిగశ్వాస రెండూ అధిపత్యకులమే. యూపీలో చూశాం కదా. అక్కడ గతంలో ఎన్నికల ముందు బిజెపి సోషల్ ఇంజనీరింగ్ చేసి ముఖ్యమంత్రిగా ఒక బిసి నేతను ఎంపిక చేయవచ్చు అన్న భ్రమను సృష్టించింది. చివరకు అధికారాన్ని రాజ్‌పుత్ అయిన యోగి ఆదిత్యనాథ్ చేతుల్లో పెట్టింది. యూపీలో చేయలేని పనిని తెలంగాణలో మోడీ చేస్తారట. 'గాలికి పోయే పేలంపిండి కృష్ణార్పణం' అంటే ఇదే. యుపి లో ఎస్‌పి, బిఎస్‌పి లు తమ అవకాశవాదం వల్ల ఆ ఎన్నికల్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1983 శాసనసభ ఎన్నికల్లోనూ, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లోనూ ఎన్టీఆర్ నాయకత్వంలోని తెలుగు దేశానికి బిసి కార్డు బాగా ఉపయోగపడింది. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ అదే విధానాన్ని ఆయన అనుసరించారు. శాశ్వతమనుకొన్న కాంగ్రెస్ కోటలను కూలగొట్టారు. బీసీని ముఖ్యమంత్రిని చేస్తానని ఎన్టీఆర్ చెప్పలేదు. కాని మంత్రివర్గ సామాజిక సమతుల్యంలో కొన్ని మార్పులు చేశారు. యుపి లో అలా జరగలేదు. మైనారిటీలు, ఎస్‌సి లు బలహీన వర్గాలపై ఆ రాష్ట్రంలో ఇదివరకెప్పుడూ లేనన్ని దౌర్జన్యాలు, అఘాయిత్యాలు. గోరక్‌పూర్ బాబా (మఠాధిపతి) బుల్డోజర్ బాబాగా పేరు గడించారు.

ఎన్నికల్లో గెలవడం కోసం 2013లో బిజెపి ముజఫర్‌నగర్‌లో మతకలహాలను సృష్టించింది. వేలాది మంది ముస్లింలకు నేటి పాలస్తీనియన్లకు పట్టిన గతిని పట్టించింది. ఊళ్లకు ఊళ్లు ఖాళీ అయ్యాయి. పెద్ద సంఖ్యలో మరణాలు సంభవించాయి. అదంతా జాట్లను ఎన్నికల్లో తనవైపు తిప్పుకొనడానికి బిజెపి చేసిన దుర్మార్గం. ఇదే కుటిల విధానాన్ని మరో రూపంలో బిజెపి చేయగలదు. తన రాజకీయ అవసరాల కోసం కొన్ని ఆధిపత్య కులాలను బిసి జాబితాలో అది తప్పక చేర్చుతుంది. ఏ మాత్రం అవకాశం దొరికినా నేడు నిజమైన వెనుకబడిన కులాలపై అది శఠగోపం పెడ్తుంది.

'ఇండియా' వేదిక లోని అన్ని పార్టీలు నేడు కులగణన కోసం డిమాండ్ చేస్తున్నాయి. యుపిఎ ప్రభుత్వ హయాంలో, 2011 జనాభా లెక్కల సేకరణ సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని భావించారు. కాని కాంగ్రెస్‌లోని కొందరు నాయకుల నుండి వచ్చిన ఒత్తిడి వల్ల ఆ ప్రయత్నం విరమించుకొన్నారు. ఇతర పార్టీల ఒత్తిడి మీద గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖల ద్వారా సోషియో ఎకనామిక్ కాస్ట్ సెన్సెస్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం జరిపించింది. దాని కోసం రూ.5 వేల కోట్లు ఖర్చు చేసింది. 2014 లోక్‌సభ ఎన్నికలకు కొద్దిగా ముందు ఆ కసరత్తు ముగిసింది.

ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం... అందులో సవాలక్ష తప్పులున్నాయంటూ ఆ గణాంకాలను వెల్లడించలేదు. 1931లో బ్రిటిష్ పాలనలో కుల గణాంకాల లెక్కతీశారు. 2010 మే నెలలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో అనంత కుమార్ (బిజెపి) కులగణన జరపాలని డిమాండ్ చేశారు. ఇతర పక్షాల సభ్యులతోపాటు బిజెపి సభ్యుడు గోపీనాథ్ ముండే కూడా కులగణన జరపాలని కోరారు. ప్రతిపక్షంలో కులగణన జరపాలని పట్టుబట్టిన బిజెపి తాను అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తలేదు.

హిందూ మతం ఏకశిల వంటిదని నమ్మించడానికి బిజెపి ప్రయత్నిస్తున్నది. హిందువుల్లోని అంతరాలను మరుగుపర్చాలని చూస్తున్నది. కులగణన జరిగితే అంతరాలు ఏ స్థాయిలో ఉన్నాయో బయట పడతాయి. తన మనుస్మృతిని పొగిడేవారు చాతుర్వర్ణ వ్యవస్థను ఎలా వద్దంటారు? అంటరానితనంపై, కుల అసమానతలపై ఎందుకు పోరాడుతారు? కర్మ సిద్ధాంతాన్ని ప్రభోదించేవారు నిచ్చెనమెట్ల కులవ్యవస్థను ఎందుకు నాశనం చేయాలనుకొంటారు? కనుక పైకి ఏమి చెప్పినా సిద్ధాంత పరంగానే బిజెపి బీసీల, ప్రత్యేకించి బాగా వెనుకబడిన బీసీల ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీల అభ్యున్నతికి వ్యతిరేకం.

బిజెపి ప్రభుత్వం జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసులను కూడా అమలు చేయడానికి సిద్ధంగా లేదు. ఆ సిఫారసులను అమలు చేస్తే బీసీల్లో అభివృద్ధి చెందిన కులాల నుండి వ్యతిరేకత వస్తుందని భయం. ఎం.ఆర్.బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూరు కేసులో 1963లో సుప్రీంకోర్టు తీర్పు చెప్తూ రాజ్యాంగంలోని 15(4) ఆర్టికల్ బీసీల్లో వర్గీకరణ చేయాలని చెప్పడం లేదని పేర్కొంది. కాని ఇందిరా సాహ్నే కేసులో (1992), బీసీల్లో వర్గీకరణ చేయరాదన్న రాజ్యాంగపరమైన, చట్టపరమైన నిషేధం ఏదీ లేదని అదే సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయినప్పటికీ రోహిణీ కమిటీ సిఫారసుల మేరకు బీసీల్లో వర్గీకరణ జరిపి అత్యంత వెనుకబడిన వారికి మేలు చేసే ఉద్దేశం మోడీలో బిజెపి ఏ కోశానా ఉండే అవకాశం లేదు. కనుక బిజెపి బిసి ఆత్మగౌరవ సభను దగాకోరు సభగానే చూడాలి.

/ వ్యాసకర్త 'ప్రజాశక్తి' పూర్వ సంపాదకులు /

★

సందర్భం

సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడం కమ్యూనిస్టుల ప్రథమ కర్తవ్యం

(నిన్నటి తరువాయి)

ఈ విరోధానికి అమెరికా ఎలా స్పందించిందో మనం చూడవచ్చు. ఆ ప్రాంతానికి రెండు వాయు విమాన వాహనాల్ని పంపింది. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ సంఘీభావాన్ని తెలిపేందుకు ఇజ్రాయిల్ చేరాడు. ఆసక్తికరంగా, హమాస్‌ను ఎదిరించడానికి అమెరికా కర్తవ్యం గురించి బైడెన్ మాట్లాడతాడు కానీ గాజాలో ఇజ్రాయిల్ దారుణాల గురించి మాట్లాడడు. నేటికీ బాంబుల దాడిలో వేలాది మంది సాధారణ పాలస్తీనియన్లను చంపే విషయం గురించి అతడు మాట్లాడడు. గాజాలో సగటు వయసు 18, అంటే జనాభాలో 50 శాతం ప్రజలు 18 ఏళ్ల లోపు వారే. కాబట్టి, వారు గాజాపై బాంబు దాడి చేసినప్పుడు మొదటి బాధితులు పిల్లలే. కానీ 11 లక్షల మంది ప్రజలు గాజాను ఖాళీ చేసి, నీరు లేని చిన్న ప్రాంతానికి వెళ్లాలన్న ఇజ్రాయిల్ పిలుపు గూర్చి బైడెన్ ఏమీ మాట్లాడడు. ఇజ్రాయిల్ ఈ ప్రాంతానికి పోలీసుగా నియమితుడైన వారి సైనికుడు కాబట్టి వారేమీ మాట్లాడరు.

మరోవైపు ఇరాన్, పాలస్తీనాకు పూర్తి మద్దతు ఇస్తుంది. లెబనాన్‌లో ఇజ్రాయిల్‌తో పోరాడుతున్న హిజ్బుల్లా ఉంది. ఇజ్రాయిల్ సైన్యం ఆక్రమించిన సిరియన్ గోలన్ హైట్స్ అనేది నైరుతి సిరియాలో ఒక ప్రాంతం. అది మరొక వలస. దీనిని కొనసాగించేందుకు అమెరికా వారికి పూర్తిగా మద్దతిస్తుంది. ఇది కొందరు యూదులు, ముస్లింల మధ్య జరిగే పోరాటం కాదు. భారత ప్రధానిగా మొదటిసారి మోడీ ఎందుకు ఇజ్రాయిల్‌కు ఏకపక్షంగా మద్దతు ప్రకటించాడు? తీవ్రవాద దాడిని మేం ఖండించి, తమ మద్దతును ఇజ్రాయిల్‌కు ప్రకటిస్తున్నామని ఆయనన్నాడు. సాధారణంగా మనం ఇజ్రాయిల్ ఉనికికి మద్దతిస్తామని ఎప్పుడూ చెప్తాం కానీ పాలస్తీనియన్లు రాజ్యం కోసం హక్కులు పొందాలని కూడా అంటాం. భారతదేశం ఎప్పుడూ ఇదే వైఖరిని తీసుకుంటూ వచ్చింది. కానీ ఇప్పుడది మారింది. నేటి మన భారత ప్రభుత్వం, దాని నాయకుని ఆలోచనలు, నెతన్యాహు మితవాద ప్రభుత్వాన్ని పోలి ఉన్నాయి.



ప్రకాశ్ కరత్

చాలాకాలం క్రితం, హిందూత్వ పితామహుడు వి.డి.సావర్కర్, 1950లో ఇజ్రాయిల్‌ను ప్రశంసించి, వారి పొరుగునున్న ముస్లింలతో వారెలా వ్యవహరిస్తున్నారో మనం వారి నుంచి నేర్చుకోవాలన్నాడు. అంటే జియోనిస్టులు, హిందూత్వ శక్తులు భావజాల పరంగా ఒకే విధంగా ఉన్నట్లు తెలుసుకున్నారు. వాజ్‌పేయి నాయకత్వంలో బిజెపి తొలిసారి అధికారం చేపట్టినప్పుడు వాషింగ్టన్, టెల్-అవీవ్, ఢిల్లీల మధ్య బంధానికి బీజం వేశారు. వాజ్‌పేయి ప్రధాన కార్యదర్శి, జాతీయ భద్రతా సలహాదారైన బ్రిజేష్ మిశ్రా అమెరికా వెళ్లి,

యూదు రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నిస్తున్న ఇజ్రాయిల్ వలె హిందూ రాజ్యాన్ని స్థాపించడానికి మైనారిటీల్ని లక్ష్యంగా చేసుకొని, వారిని రెండవ తరగతి పౌరులుగా మార్చడమే హిందూత్వవాదుల దేశీయ విధానం. కాబట్టి, నేడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న మన పోరాటం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య నిర్మాణం, రాజ్యాంగం, మొత్తంగా ప్రతిపక్షాల ప్రజాస్వామిక హక్కులపై అది చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మాత్రమే కాక, ఈ ప్రభుత్వ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం కూడా. దానిని ఆపకుంటే, అది నయా ఫాసిజానికి దారితీసే మార్గంలోకి పోతుంది.



యూదు మహాసభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భవిష్యత్తులో భారత్-అమెరికా-ఇజ్రాయిల్ కూటమిగా ఉంటుందని ప్రకటించారు. భారత దేశానికి, ఇజ్రాయిల్ భారీగా మిలిటరీ సామాగ్రిని సమకూర్చే పెద్ద సరఫరాదారుగా మారిందని మనకు తెలుసు. అది, భారత్‌కు అన్ని గూఢచార వ్యవస్థ పరికరాల్ని సరఫరా చేస్తుంది. ఇజ్రాయిల్ సమకూర్చిన పెగాసస్ సాంకేతికతను, మన ఫోన్లకు హాని కల్గించేందుకు ఉపయోగిస్తున్నారని విన్నాం. కాశ్మీర్‌లో, ఇప్పుడే కాదు, గత 20 ఏళ్ళుగా కాశ్మీర్ ప్రజలపై నిఘా ఉంచేందుకు వినియోగించే సాంకేతికతలన్నీ ఇజ్రాయిల్ నుండి తెచ్చినవే.

కాబట్టి కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టో మనకేం నేర్పింది?

ప్రపంచ వ్యాప్తంగా మనం సామ్రాజ్యవాదంపై పోరాడాలి, దాన్ని వ్యతిరేకించాలి, సామ్రాజ్యవాదం వల్ల బాధపడుతున్న వారికి సంఘీభావాన్ని తెలియజేయాలి. అందుకే, మన జాతీయ విముక్తి పోరాట కాలంలో ఇజ్రాయిల్ వ్యాపారం మొత్తం పాలస్తీనియన్ల ఖర్చుతో చేసినప్పుడు, రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన వెంటనే గాంధీతో సహా జాతీయోద్యమ నాయకత్వం, పాలస్తీనాకిప్పుడు అన్యాయం జరుగుతుందని అన్నారు. పాలస్తీనియన్ల ఖర్చుతో మీరు యూదులకు న్యాయం చేయలేరు. తమ మాతృభూమిని పొందే హక్కు పాలస్తీనియన్లకు ఉంది. అప్పటి నుండి అదే మన స్థిరమైన విధానం.

అందువల్ల మోడీ ఏం చేస్తాడనే దానితో నిమిత్తం లేకుండా పాలస్తీనా ప్రజలకు సంఘీభావాన్ని తెలియజేయడమే మన మొదటి కర్తవ్యం. భారతదేశంలో, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కార్పొరేట్ మీడియా వాస్తవ పరిస్థితిని ప్రతిబింబించడం లేదని మనం అర్థం చేసుకోవాలి. ఇజ్రాయిల్‌కు మాత్రమే మద్దతిచ్చే మీ వైఖరి తప్పు అని తమ ప్రభుత్వాలకు చెప్పే ప్రజలు కూడా అమెరికా, ఐరోపా దేశాల్లో ఉన్నారు. ఇజ్రాయిల్ ఆక్రమణకు, దాడికి పాలస్తీనియన్లు చాలా కాలంగా బాధితులుగా ఉంటున్నారు. తమ మనుగడ, విముక్తి కోసం పోరాటం చేస్తున్న బాధితులు పాల్పడే హింసను, వలసవాదులు మరియు అణచివేతదారులు పాల్పడే హింసతో సమానంగా చూడకూడదని మన బూర్జువా మేధావులకు, మీడియాకు చెప్పాలి. హమాస్ దాడి సమయంలో అమాయక ప్రజలు, ముఖ్యంగా మహిళల్ని, పిల్లల్ని చంపడాన్ని ఖండిస్తూ, బహిరంగంగా విమర్శించాలి. అంటే దానర్థం, గాజాపై చేసిన దుర్మార్గమైన దాడిలో వందలాది మంది సాధారణ మహిళలు, పిల్లలను చంపడం వంటి దారుణాల పట్ల మనం గుడ్డిగా ఉండాలని కాదు. ఒక పిల్లవాడిపై కాల్పులు జరపడం అనాగరికమనీ, ఒక పిల్లవాడిపై బాంబు విసరడం సరైనదేనని ఎవరైనా చెప్పగలరా? ఈ రెండూ యుద్ధ నేరాలే. కాబట్టి ఆ రెండిటినీ ఖండించాలి.

అణచివేతకు గురైనప్పటికీ వలస ప్రజలు స్వాతంత్ర్యం పొందడంలో విజయం సాధించారు. వీరి వలె కాక పాలస్తీనియన్లు, దురదృష్టవంతులుగా అణచివేతకు గురవుతున్నారని మనం గమనించకుంటే, ఈ విషాద వైరుధ్యాన్ని అర్థం చేసుకోలేం. నేను చెప్పినట్లు, పాలస్తీనా పని 20వ శతాబ్దంలో అసంపూర్తిగా మిగిలి ఉంది. 21వ శతాబ్దంలో మనం ఆ దిశగా పని చేయాల్సి ఉంటుంది. ఇజ్రాయిల్‌కు ఉనికిలో ఉండే హక్కుంది. 75 ఏళ్ళుగా ఉనికిలో ఉంటూనే ఉంది. ఇజ్రాయిల్‌కు ఉనికిలో ఉండే హక్కు లేదంటున్న హమాస్‌తో కూడా మేము ఏకీభవించం. 1967కు ముందున్న హద్దుల్లో వారిని ఉనికిలో ఉండనివ్వండని మేము అంటున్నాం. 1967 యుద్ధం తరువాత ఇజ్రాయిల్ ఈ అదనపు భూభాగాలు అన్నిటినీ ఆక్రమించింది. 1967 ముందున్న హద్దులకు తిరిగి వెళ్తే, మిగిలిన ఈ భూభాగాలన్నీ ఎలాంటి అడ్డంకుల్లేకుండా పాలస్తీనా మాతృభూమిగా మారుతాయి అని మేం వారికి చెప్తున్నాం.

నేడు మన దేశంలోని ఆధిపత్య హిందూత్వ కథనం ప్రకారం, ఇలా మాట్లాడుతున్నందుకు మనపై దాడి జరగొచ్చు. తమను వ్యతిరేకిస్తున్న ఎవరినైనా ఈ ప్రభుత్వం ఏదో విధంగా టెర్రరిస్టులని ముద్ర వేస్తుంది. కాశ్మీర్‌లో ప్రతీ ఒక్కరూ టెర్రరిస్టే. ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న జర్నలిస్టులు కూడా టెర్రరిస్టులే. కాబట్టి, వారు మనను టెర్రరిజానికి మద్దతుదార్లని ముద్ర వేయడం సహజం. అయితే, మనం ఇలాంటి వాటికి నిరుత్సాహపడొద్దు. ఎందుకంటే ఈ పోరాటం మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఓ భాగం. విదేశాంగ విధానం కేవలం దేశీయ విధానం పొడిగింపు మాత్రమే. యూదు రాజ్యాన్ని స్థాపించేందుకు ప్రయత్నిస్తున్న ఇజ్రాయిల్ వలె హిందూ రాజ్యాన్ని స్థాపించడానికి మైనారిటీల్ని లక్ష్యంగా చేసుకొని, వారిని రెండవ తరగతి పౌరులుగా మార్చడమే హిందూత్వవాదుల దేశీయ విధానం. కాబట్టి, నేడు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న మన పోరాటం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య నిర్మాణం, రాజ్యాంగం, మొత్తంగా ప్రతిపక్షాల ప్రజాస్వామిక హక్కులపై అది చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మాత్రమే కాక, ఈ ప్రభుత్వ విదేశాంగ విధానానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటం కూడా. దానిని ఆపకుంటే, అది నయా ఫాసిజానికి దారితీసే మార్గంలోకి పోతుంది.

ఇదే ఇజ్రాయిల్‌లో జరుగుతుంది. విచిత్రమైన విషయం ఏమంటే, హమాస్ దాడికి ముందు, నెతన్యాహు ప్రభుత్వం ప్రజల నుంచి భారీగా నిరసనలను ఎదుర్కొంటుంది. నెతన్యాహు, న్యాయ వ్యవస్థను అదుపు చేసేందుకు చట్టాల్ని ఆమోదింపచేసుకునే ప్రయత్నం చేస్తున్నాడు. అక్కడ ప్రజలు పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తున్నారు. ఇక్కడ మన భారత ప్రభుత్వం పార్లమెంట్‌తో పాటు మీడియాను, న్యాయ వ్యవస్థను, ప్రతీదాన్ని అదుపు చేయాలని అనుకుంటుంది. ఇప్పటికే మనకు హిందూత్వ నిరంకుశ పాలన ఉంది. మనం అర్థం చేసుకోవాల్సిందే మంటే, దాన్ని నిరోధించకుండా, ప్రతిఘటించ కుండా అనుమతిస్తే, అది నయా ఫాసిజం రూపానికి దారితీస్తుంది. మనం మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిలబడినప్పుడు, దాని విదేశాంగ విధానానికి కూడా వ్యతిరేకంగా నిలబడుతున్నట్లే లెక్క. ఎందుకంటే అమెరికా, బైడెన్‌లు ఇజ్రాయిల్‌లోని ప్రగతి నిరోధక ప్రభుత్వానికి, సామ్రాజ్య వాదానికి మద్దతు ఇచ్చినట్లే, యునైటెడ్ స్టేట్స్ మోడీకి, హిందుత్వవాదులకు పూర్తి మద్దతుగా ఉంటుంది. కాబట్టి, మన పోరాటాలు సమగ్రంగా ఉండాలి. అవి విదేశాంగ, దేశీయ విధానాలకు వ్యతిరేకంగా, భారతదేశ లౌకిక, ప్రజాస్వామిక లక్షణాలను మార్చే అన్ని దాడులకు వ్యతిరేకంగా ఉండాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సౌజన్యంతో)

★

కవిత్వం

ప్రశ్నలు

పేరు మారితే తీరు మారే
మంచి కాలం రహిస్తుందా!
నిజంగానే మాతృభారతి
నిండు హర్షం వహిస్తుందా!?
నిజంగానే! నిజంగానే!?
అగ్రభావపు ఉగ్రమూకలు
అంతరిస్తాయా?
భగ్న బ్రతుకుల నగ్న ప్రశ్నలు
ఆవిరవుతాయా?
నిజంగానే! నిజంగానే!?
నేలకొరిగిన నీతి జెండా
నింగికెగిరేనా?
గాయపడిన జాతిజనుల
ఖ్యాతి పెరిగేనా?
నిజంగానే! నిజంగానే!?
మంచుకొండ.. లోయ నిండా
ప్రేమ నిండేనా?
మణిపురంలో మయూరాలు
నాట్యమాడేనా?
నిజంగానే! నిజంగానే!?
సామరస్యపు భావనలతో
శాంతి పండేనా?
ఘర్మజలమూ.. ధర్మజలమూ
గంగ సాటేనా?
నిజంగానే! నిజంగానే!?
ద్వేష పాలన.. వేట పాలన
ఆగిపోయేనా?
ప్రజాస్వామిక నిజరథం
సాగిపోయేనా?
నిజంగానే! నిజంగానే!?

- నల్లి ధర్మారావు
సెల్ : 76609 67313
(మహాకవి శ్రీశ్రీ శైలి స్ఫూర్తితో)

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

ప్రముఖ కళా చరిత్రకారులు బిఎన్ గోస్వామి ఇకలేరు



న్యూఢిల్లీ : ప్రముఖ కళా చరిత్రకారులు బిజిందర్ నాథ్ గోస్వామి శుక్రవారం తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 90 ఏళ్లు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోస్వామి చండీగఢ్‌లో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కళారంగంలో బిఎన్‌జిగా సుప్రసిద్ధులైన గోస్వామి 1933 ఆగస్టు 15న సర్గోధ (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది)లో జన్మించారు. పహారీ స్టైల్ పెయింటింగ్స్‌లో చేసిన కృషితో ప్రపంచం దృష్టిని ఆయన ఆకర్షించారు. 1958లో అప్పటి వరకూ మూడేళ్లపాటు పనిచేసిన ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్‌ను విడిచిపెట్టి కళారంగంలోకి ప్రవేశించారు. కాంగ్రా పెయింటింగ్స్‌పై మూడేళ్లపాటు పరిశోధన చేసి పిహెచ్‌డి చేశారు. టంక్రి పహారి లిపిని నేర్చుకున్నారు. తరువాత సూక్ష్మ చిత్రాల శాసనాలు, భూమి రికార్డులు పునర్‌లిఖించడంపై ఒక నమూనాను అభివృద్ధి చేశారు. ప్రొఫెసర్ గోస్వామి 26 కంటే ఎక్కువ పుస్తకాలను రచించారు. ది స్పిరిట్ ఆఫ్ ఇండియన్ పెయింటింగ్, వండర్ ఆఫ్ ది ఏజ్-మాస్టర్ పెయింటర్స్ ఆఫ్ ఇండియా 1100-1900.. వంటి పుస్తకాలు ప్రపంచ ప్రసిద్ధి పొందాయి. కళల పట్ల సున్నితమైన అభిప్రాయం ఉన్న తరాన్ని తయారు చేసే ప్రాముఖ్యతను గోస్వామి తరచూ ప్రస్తావించేవారు. పద్మశ్రీ, పద్మ భూషణ్ వంటి అవార్డులతో భారత ప్రభుత్వం గోస్వామిని సత్కరించింది. ఐఎఎస్‌ను విడిచిపెట్టి మరీ జీవితకాల పరిశోధన, విద్యావేత్తలను తయారు చేయడాన్ని కొనసాగించిన బిఎన్ గోస్వామి అభిరుచి, అంకితభావాన్ని కళా ప్రపంచం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని ప్రముఖులు నివాళు లర్పించారు.

మధ్యప్రదేశ్‌లో 71.64 శాతం, ఛత్తీస్‌గఢ్ చివరి దశలో 68.15 శాతం

న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్, ఛత్తీ అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 7:30 గంటల సమయానికి మధ్యప్రదేశ్‌లో 71:64 శాతం, ఛత్తీస్‌గఢ్ రెండో దశలో 68.15 శాతం పోలింగ్ నమోదయింది. ఓటర్ టర్నౌట్ యాప్ ద్వారా భారత ఎన్నికల సంఘం ఈ వివరాలను వెల్లడించింది. రెండు రాష్ట్రాల్లోనూ ఓటింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమైంది. మధ్యప్రదేశ్‌లో సాయంత్రం 6 గంటలకు, ఛత్తీస్‌గఢ్‌లో సాయంత్రం 5 గంటలకు ఓటింగ్ ముగిసింది. ఈ సమయంలో క్యూలైన్‌ల్లో ఉన్నవారిని ఓటింగ్‌కు అనుమతించినట్లు అధికారులు తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని ధమంతరి జిల్లాలో అత్యధికంగా 79.89 శాతం ఓటింగ్ నమోదు కాగా, రాయ్‌పూర్ జిల్లాలో అత్యల్ప ఓటింగ్ నమోదైంది. మధ్యప్రదేశ్‌లో షాజాపూర్ జిల్లాలో అత్యధికంగా 70.27 శాతం ఓటింగ్ నమోదు కాగా, రాజధాని భోపాల్‌లో అత్యల్పంగా 45.34 శాతం ఓటింగ్ నమోదయింది.

మధ్యప్రదేశ్‌లో...

ఇండోర్ నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే మాలిని గౌర్ కుమారుడు ఏకలవ్య గౌర్ కాంగ్రెస్ నాయకులు, మద్దతుదారులపై దాడికి పాల్పడ్డాడు. దీంతో నిందితుడిపై ఇండోర్ పోలీస్‌స్టేషన్‌లో కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

మధ్యప్రదేశ్‌లో మెహగాన్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం వద్ద ఒక వ్యక్తి గాలిలోకి కాల్పులు జరపడంతో బిజెపి అభ్యర్థి, ఆప్ మద్దతుదారుడు గాయపడ్డారు. చతర్‌పూర్ జిల్లా రాజ్‌నగర్ అసెంబ్లీ సిగ్మెంట్‌లో కాంగ్రెస్ కార్యకర్త హత్యకు గురయ్యాడు. కాంగ్రెస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే విక్రమ్‌సింగ్ నటిరాజా మాట్లాడుతూ తనపై ప్రత్యర్థి గ్రూపు వారు దాడికి పాల్పడ్డారని తెలిపారు. తాను హడావిడిగా కారులో వచ్చేశానని, తమ కార్యకర్త సల్మాన్‌ను కారుతో తొక్కించి హత్య చేశారని చెప్పాడు. దిమాని నియోజకవర్గంలోని 147, 148 పోలింగ్ బూత్‌ల వద్ద ఇరు గ్రూపులు పరస్పరం రాళ్లదాడికి పాల్పడ్డాయి. భద్రతా సిబ్బంది వెంటనే ఆ పోలింగ్ బూత్ వద్దకు చేరుకుని, లాఠీఛార్జ్ చేసి ఇరు గ్రూపులను చెదరగొట్టారు. రాళ్ల దాడిలో ఒకరు గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో క్యూలైన్‌లో మహిళా ఓటర్లు

ఛత్తీస్‌గఢ్‌లో ఐఇడి పేలి జవాను మృతి

ఛత్తీస్‌గఢ్‌లోని గరియాబంద్‌లో నక్సలైట్లు అమర్చిన ఐఇడి పేలి ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటిబిపి)కు చెందిన ఒక జవాన్ మరణించాడు. మధ్యప్రదేశ్‌లోని మొత్తం 230 అసెంబ్లీ స్థానాలకు శుక్రవారం పోలింగ్ జరిగింది. మొత్తం 2,533 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. 5,60,60,925 మంది ఓటర్లు ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 90 స్థానాలు ఉండగా, రెండో దశలో శుక్రవారం 70 స్థానాల్లో ఓటింగ్ జరిగింది. మొత్తం 958 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఈ రాష్ట్రంలో తొలి దశలో ఈ నెల 7న 20 స్థానాల్లో పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ రెండు రాష్ట్రాల్లోనూ డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు జరగనుంది.

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లో ఓటింగ్ పూర్తికావడంతో మొత్తంగా మూడు రాష్ట్రాల్లో ఓటింగ్ పూర్తయింది. ఇంకా, రాజస్థాన్, తెలంగాణల్లో పోలింగ్ జరగాల్సి ఉంది.

మధ్యప్రదేశ్‌లో 15 శాతం పెరిగిన మద్యం అమ్మకాలు

మధ్యప్రదేశ్‌లో మద్యం అమ్మకాలు 15 శాతం పెరిగాయి. సోమవారం, బుధవారం అధిక స్థాయిలో అమ్మకాలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ నెల 13న సుమారు 8,67,282 లీటర్ల మద్యాన్ని అమ్మినట్లు అధికారులు చెప్పారు. దీంట్లో విదేశీ లిక్కర్ కూడా ఉన్నట్లు తెలిపారు. ఆ తర్వాత రోజుల్లో 9,17,823 లీటర్లు, 8,81,550 లీటర్ల మద్యాన్ని అమ్మారు.

ఓటు వేసిన వారికి.. ఉచితంగా పోహా, జిలేబీ పంపిణీ

ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలను ప్రోత్సహించేందుకు ఒక స్వీట్ షాపు యజమాని చొరవచూపాడు. ఇండోర్‌కు చెందిన ఒక స్వీట్ షాప్ ఓనర్ ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటల మధ్య ఓటు హక్కు వినియోగించుకున్న వారికి పోహా, జిలేబీని ఉచితంగా పంపిణీ చేశాడు. వేలిపై సిరా మార్క్ చూపించిన వారికి వీటిని అందజేశాడు. ఎన్నికల్లో వంద శాతం ఓటింగ్ నమోదవుతుందని తాను భావిస్తున్నట్లు స్వీట్ షాప్ ఓనర్ శ్యామ్ శర్మ తెలిపాడు.

5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు 2023



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న పుణ్యవతి

అవకాశవాదులకు ఓటు అడిగే హక్కు లేదు

- సిపిఎం నాయకురాలు ఎస్ పుణ్యవతి
- వైరాలో ప్రచారం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అవకాశవాదులకు, పార్టీల ఫిరాయింపుదారులకు ప్రజల ఓట్లు అడిగే హక్కు లేదని సిపిఎం నాయకురాలు ఎస్ పుణ్యవతి అన్నారు. ఖమ్మం జిల్లా ఏన్కూరు మండల పరిధిలోని జన్నారం గ్రామంలో శుక్రవారం వైరా నియోజకవర్గ సిపిఎం అభ్యర్థి భూక్య వీరభద్రంతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేగళ్ల తిరుమలరావు అధ్యక్షతన జరిగిన సభలో పుణ్యవతి మాట్లాడుతూ.. ఈ నెల 30న రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించే అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయని, ఈ ఎన్నికల్లో అవకాశవాదులకు, ఫిరాయింపుదారులకు బుద్ధి చెప్పాలని కోరారు. ప్రజల కోసం నిర్బంధాలు ఎదుర్కొని, జైలు శిక్షణ అనుభవించిన భూక్యా వీరభద్రంను గెలిపించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి చేశారని చెబుతున్న సిఎం కెసిఆర్.. గ్రామాల్లో పర్యటిస్తే ఏం అభివృద్ధి చేశారో తెలుస్తుందన్నారు. మరోవైపు గ్యారంటీ లేని పథకాల పేరుతో అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. విజ్ఞతతో ఆలోచించి, ప్రజలకు అందుబాటులో ఉంటున్న సిపిఎంను గెలిపించి.. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం ఏన్కూర్, టిఎల్ పేట, కేసుపల్లి గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రచార బృందానికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సభకు హాజరైన ఆదివాసీలు, (ఇన్‌సెట్‌లో) నేతలు

కదంతొక్కిన ఆదివాసీలు

- సిపిఎం ఆధ్వర్యంలో ఝార్ఖండ్‌లో వేలాది మంది ర్యాలీ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

అమరవీరుడు బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఝార్ఖండ్‌లోని రాంచీ జిల్లా బుండులో ఆదివాసీలు కదంతొక్కారు. సిపిఎం ఆధ్వర్యాన వేలాది మంది ఆదివాసీలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బహిరంగ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు, ఎఐకెఎస్ అధ్యక్షులు అశోక్ ధావలే పాల్గొన్నారు. సిపిఎం ఝార్ఖండ్ రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ విప్లవ్, సిపిఎం, సిఐటియు, ఎఐకెఎస్, ఐద్వా నాయకులు సురేష్ ముండా, సుఫల్ మహతో, రంగోవతి దేవి, సుఖ్‌నాథ్ లోహారా, భవన్ సింగ్, వీణా లిండా తదితరులు ప్రసంగించారు. రెండు రోజుల క్రితం ఝార్ఖండ్‌లో పర్యటించిన ప్రధాని నరేంద్ర మోడీ ఆదివాసీల హక్కుల గురించి మాట్లాడలేదని విమర్శించారు. ఆదివాసీల భూమిని కార్పొరేట్లు స్వాధీనం చేసుకునేందుకు వీలుగా అటవీ సంరక్షణ చట్టంలో తిరోగమన గిరిజన వ్యతిరేక సవరణలు చేశారని దుయ్యబట్టారు. విపరీతమైన ధరల పెరుగుదల, నిరుద్యోగానికి దారితీసిన బిజెపి విధానాలను, దేశాన్ని కార్పొరేట్లకు అమ్మే ప్రయత్నం, ప్రజలను మతం, కులాల ప్రాతిపదికన విభజించే మతతత్వ కుట్రలను నేతలు విమర్శించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని, వామపక్షాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజ్యాంగ సంస్కరణలకు చిట్టచివరి యత్నంగా రిఫరెండం

- డిసెంబరు 17న పోలింగ్
- చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్

శాన్‌ఫ్రాన్సిస్కో : డిసెంబరులో జరగనున్న రిఫరెండమే దేశ రాజ్యాంగాన్ని సంస్కరించడానికి తమ ప్రభుత్వం చేస్తున్న చివరి ప్రయత్నమని చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ వ్యాఖ్యానించారు. దేశానికి సుస్థిరత అవసరమని ఆయన అన్నారు. 1980 నుండి అమల్లో వున్న రాజ్యాంగం స్థానే కొత్త రాజ్యాంగాన్ని తీసుకురావాలా వద్దా అనే విషయమై ఈ ప్రజాభిప్రాయ సేకరణ డిసెంబరు 17న నిర్వహించనున్నారు. ఇప్పుడున్న రాజ్యాంగం మాజీ నియంత పినోచెట్ హయాంలో రూపొందించినది.శాన్‌ఫ్రాన్సిస్కోలో బిజినెస్ లీడర్స్ ఫోరం సమావేశంలో బోరిక్ మాట్లాడుతూ, కొన్నేళ్ళ నుండి దేశంలో అస్థిరత నెలకొంది. ఈ అస్థిరత లోపభూయిష్టమైన రాజ్యాంగం నుంచి వచ్చినదే" అని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా కొత్త రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. సుదీర్ఘ కాలంలో అభివృద్ధి కావాలంటే దేశానికి ఒక స్థిరత్వం, కచ్చితత్వం అవసరమని అన్నారు.. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వేదిక సమావేశాల్లో భాగంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గతేడాది ప్రధానంగా వామపక్ష భాగస్వామ్యం కలిగిన పార్లమెంట్ రూపొందించిన మొదటి ప్రతిపాదనను బోరిక్ సమర్ధించినప్పటికీ ప్రజలు తిరస్కరించారు. దీంతో ఈ రిఫరెండమ్ అనివార్యమైంది.

పోరాడే పార్టీకే ఓటేయండి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కమ్యూనిస్టులకు ఓటేస్తే అది వజ్రాయుధమవుతుంది : రాఘవులు

పోరాటాలు చేసే సిపిఎంకి ఓటు వేస్తే.. రేపు గల్లబట్టి నిలదీసి సమస్యలు పరిష్కరించుకోవచ్చని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు తెలిపారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్న సిపిఎం అభ్యర్థి ఎం. దశరథ్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్ ముషీరాబాద్‌లోని కవాడిగూడ డివిజన్ భీమా మైదానం బస్తీలో పాదయాత్ర నిర్వహించిన ఆ పార్టీ అభ్యర్థి దశరథ్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాఘవులు మాట్లాడుతూ.. ఈ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గంలో నాలుగు ప్రధాన పార్టీలు పోటీలో ఉన్నాయని, మీరంతా డబ్బులు తీసుకొని ఓట్లు వేస్తారనే ఆలోచనతో వారంతా డబ్బులను నమ్ముకున్నారని, గెలిచిన తర్వాత ఖర్చు పెట్టిన డబ్బులు సంపాదించుకునే పనిలోనే ఉంటారు తప్పితే.. ప్రజల సమస్యలు పట్టించుకోరని తెలిపారు. అదే.. సిపిఎంకి వేసే ప్రతి ఓటు ఒక పోరాట ఆయుధమవుతుందని అన్నారు. మతం పేరుతో బిజెపి ఓట్లు సంపాదించే ప్రయత్నం చేస్తుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా మారి ప్రజల పక్షాన ఉన్నామంటూ ప్రజలను మభ్యపెడుతూ మతోన్మాద పార్టీకి మద్దతు తెలియజేస్తుందని తెలిపారు. కేంద్రంలో మోడీ అయినా రాష్ట్రంలో కెసిఆర్ అయినా ప్రజల సమస్యలు పక్కనపెట్టి వాళ్ళ ఆస్తులు కాపాడుకోవడంలో ముందుంటారన్నారు. భీమ మైదానంలో ఇండ్లు కూలిపోతున్నా ఇక్కడ గెలిచిన ముఠాగోపాల్ ఇప్పటివరకు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. రోడ్ల సమస్య, కుట్టు మిషన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలతోపాటు రేషన్ కార్డుల సమస్యలపై సిపిఎం నాయకత్వంలో నిరంతరం పోరాటం చేసి సాధించుకున్నామని గుర్తు చేశారు. సిపిఎం అభ్యర్థి ఎం.దశరథ్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డిజి నర్సింహారావు, రాష్ట్ర నాయకులు అరుణ జ్యోతి, పార్టీ నగర కార్యదర్శి ఎం. శ్రీనివాస్, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. వెంకటేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న రాఘవులు

పాలస్తీనాకు సంఘీభావంగా సిపిఎం భారీ ర్యాలీ

తిరువనంతపురం : ఇజ్రాయిల్ సైన్యం చేస్తున్న క్రూరమైన దాడులను నిరసిస్తూ, పాలస్తీనాకు సంఘీభావంగా తిరువనంతరంలో ర్యాలీ, సభను సిపిఎం నిర్వహించింది. గాజాలో మానవతా సహాయ కార్యక్రమాలను ఇజ్రాయిల్ అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండించింది. గురువారం నిర్వహించిన ఈ సభలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడుతూ 'స్వాతంత్ర్యానికి ముందు, తరువాత చేసిన విధంగానే ప్రస్తుతం కూడా పాలస్తీనా ప్రజలకు భారత్ అండగా నిలవాలి' అని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయిల్‌ను గుర్తించడం, దౌత్య సంబంధాలను నెలకొల్పడం పివి నరసింహారావు పాలన నుంచి ప్రారంభమైందని, ప్రస్తుతం ఆర్ఎస్ఎస్ మార్గనిర్దేశంలో నడుస్తున్న మోడీ ప్రభుత్వం కూడా ఇజ్రాయిల్‌కు మద్దతు తెలిపిందని విజయన్ విమర్శించారు. ఇజాయిల్ బాంబు దాడుల్లో చిన్నారులు, మహిళలతోసహా 11 వేల మందికిపైగా మరణించినా కాంగ్రెస్ మౌనంగా ఉండటాన్ని విజయన్ ప్రశ్నించారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఏర్పాటు చేసిన విధానం నుంచి కాంగ్రెస్ యూటర్న్ తీసుకోవడంగా ఆయన విమర్శించారు. పాలస్తీనాకు అనుకూలంగా వామపక్ష పార్టీలు మాత్రమే సంఘీభావ ర్యాలీలు, సభలు నిర్వహిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంతోపాటు, ఎల్‌డిఎఫ్, ప్రజాతంత్ర, లౌకిక, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈనెల 11న, 14న కోజికోడ్, త్రిసూర్‌లలో పాలస్తీనాకు సంఘీభావంగా భారీ ర్యాలీ, బహిరంగ సభలను సిపిఎం నిర్వహించింది.

సభలో మాట్లాడుతున్న పినరయి విజయన్

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

- ఐదుగురు మిలిటెంట్ల మృతి

శ్రీనగర్ : జమ్ముకాశ్మీర్ కుల్గాం జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు మరణించారు. గురువారం రాత్రి ప్రారంభమైన ఈ ఎన్‌కౌంటర్ శుక్రవారం ఉదయం వరకూ కొనసాగింది. జిల్లాలోని సమ్నో ప్రాంతంలో మిలిటెంట్లు దాక్కొని ఉన్నారనే సమాచారం రావడంతో భద్రతా సిబ్బంది అక్కడ తనిఖీలు ప్రారంభించారు. ఈ సమయంలో ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిపై కాల్పులు ప్రారంభించడంతో ఈ ఎన్‌కౌంటర్ ప్రారంభమయిందని, శుక్రవారం ఉదయానికి తుది దశకు చేరుకుందని అధికారులు వెల్లడించారు. గురువారం రాత్రి కొద్ది సేపు కాల్పులకు విరామం ఇచ్చి, ఎన్‌కౌంటర్ ప్రాంతంలో భారీ విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మరణించిన వారిని గుర్తించే ప్రక్రియ ప్రారంభమైనట్లు అధికారులు చెప్పారు. మరోవైపు, రాజౌరీ జిల్లా గుల్లెర్ గబ్బర్ గ్రామంలోనూ శుక్రవారం మరొక ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులు ప్రారంభించారని, ఎన్‌కౌంటర్ కొనసాగుతుందని అధికారులు చెప్పారు.

బహిరంగ సభలో మాట్లాడుతున్న రాహుల్ గాంధీ

అధికారంలోకి వచ్చిన వెంటనే కుల గణన

- బిజెపిని కూకటి వేళ్లతో పెకిలిస్తాం : రాహుల్‌గాంధీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపిని 2024 ఎన్నికల్లో కూకటి వేళ్లతో పెకిలిస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణలో ఇకపై బిజెపి కనిపించబోదన్నారు. అధికారలోకి రాగానే కేంద్రంలో కులగణన చేపడతామని తెలిపారు. బిసిల రిజర్వేషన్లు పెంచుతామన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌తోనే తమ యుద్ధమని, కాంగ్రెస్ తుపాన్‌లో కెసిఆర్ గల్లంతు కాక తప్పదన్నారు. కెసిఆర్ దోచుకున్న కోట్ల సొమ్ము అంతా పేదలకు పంచుతామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలపై తొలి సంతకం చేస్తామని చెప్పారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, వరంగల్ జిల్లా నర్సంపేట, వరంగల్‌లో రోడ్డు షోలు నిర్వహించారు. జైపూర్ నుంచి ఎపిలోని గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన రాహుల్ గాంధీ అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో మణుగూరుకు చేరుకున్నారు.

ఆయా బహిరంగ సభల్లో రాహుల్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. దేశంలో ప్రధాని మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ అబద్ధపు మాటలు మాట్లాడి ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎం అన్నదమ్ముళ్ల వలే కలిసి రాష్ట్రంలో పనిచేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో ఇందిరా, రాజీవ్ గాంధీ చేసిన అభివృద్ధి కనబడుతుందని, బిఆర్ఎస్ చేసిందేమీ లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ వల్ల లక్ష కోట్ల దుర్వినియోగం చేశారని విమర్శించారు. తెలంగాణ ఏర్పాటులో ఎన్నో సమస్యలు వచ్చినా సోనియా గాంధీ నిర్ణయం తీసుకొని రాష్ట్రాన్ని ఇస్తే.. దాన్ని కెసిఆర్ కుటుంబం దోచుకుంటుందని విమర్శించారు. దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేలు రూ.మూడు లక్షలు వసూళ్ల చేయడం సిగ్గు చేటన్నారు. బిఆర్ఎస్, బిజెపి స్కీములతో కొంతమందికే లాభం చేకూరుతుందని, అదానికి మోడీ లాభం చేకూరుస్తున్నారన్నారు. భారత్ జోడోయాత్ర సమయంలో ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రజలను ఏ విధంగా విభజిస్తున్నాయో అర్థమైందన్నారు. ఇది విద్వేషాలు రగిలించే దేశం కాదని, ప్రేమను పంచే దేశమని తెలిపారు.

సమగ్ర కులగణన కావాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి వెనక్కి తగ్గారు. కలెక్టరు కె.మాధవీలత మాట్లాడుతూ.. వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించాలని, కొంత మందికే అవకాశం ఉన్నందున ఇతర సమస్యలపై వినతిపత్రాలు స్వీకరిస్తామని తెలిపారు. మాజీ కార్పొరేటర్ అనసూరి పద్మలత మాట్లాడుతూ.. కులగణన రిపోర్టులను ప్రజలు నేరుగా చూసుకునేలా సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. న్యాయవాది ఐ.శివప్రసాద్ మాట్లాడుతూ.. కులగణన చేసే వారికి సమగ్ర శిక్షణ ఇచ్చిన తర్వాతే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మోజెస్ బాబు మాట్లాడుతూ.. ఈ గణనను స్వాగిస్తున్నామని తెలిపారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. కులగణనతో పాటు ప్రజల ఆర్థిక పరిస్థితులను సేకరించాలని, అగ్రవర్ణాల్లోనూ పేదలు ఉన్నారని తెలిపారు. సూర్యచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ఈ కులగణనలో కుల పెద్దలను భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జెసి తేజ్‌భరత్, మున్సిపల్ కమిషనర్ దినేష్‌కుమార్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం నగరంలోని స్థానిక బృందావన్ ఫంక్షన్ హాల్‌లో ప్రజాప్రతినిధులు, వివిధ వర్గాలు, కుల సంఘాల ప్రతినిధులతో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. తొలుత స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ.. ఈ గణన వల్ల చిన్న కులాలనూ గుర్తించి వారి సమస్యలు, స్థితిగతులు తెలుసుకుని అభివృద్ధి ఫలాలను అందించడానికి దోహదపడుతుం దన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని తరగతులకు చెందిన కులాల వారి సంఖ్యను ఈ నెల 27 నుంచి లెక్కించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సంపతిరావు హేమసుందరరాజు మాట్లాడుతూ.. టెక్కలి నియోజకవర్గంలో పలు పంచాయతీల్లో నివాసముంటున్న 'ఏనేటి కొండలు' 15 ఏళ్లుగా ఏ కులానికి చెందక నిరుద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారికి గతంలో వలే ఎస్‌టిలుగా గుర్తించాలని కలెక్టర్‌ను కోరారు. ప్రస్తుతం వారికి ఏ కులం లేకపోవడంతో ధ్రువీకరణ పత్రాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

కులగణన చేపట్టే విధానంపై తిరుపతి కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ విధానంలో డివిజన్, మండల స్థాయి అధికారులకు కలెక్టర్, జాయింట్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 27 నుంచి డిసెంబర్ 10 వరకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి కుల గణన చేపట్టాలని తెలిపారు. సర్వే సమయంలో ఆధారాల కోసం ఎలాంటి ధ్రువీకరణ పత్రాలను అడగరాదని స్పష్టం చేశారు. వ్యక్తి పేరు, వయసు, లింగం, భూమి (వ్యవసాయ, వ్యవసాయేతర), ఇంట్లోని పశువులు, వృత్తి, అన్నిరకాలుగా వచ్చే ఆదాయం, కులం, ఉప కులం, మతం, విద్యార్హత, నివాసం ఉండే ఇళ్లు, తాగునీటి సదుపాయం, మరుగుదొడ్లు, గ్యాస్ కనెక్షన్ వంటి వివరాలు మాత్రమే సేకరించాలని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి కలెక్టరేట్ల పరిధిలో కులగణన సమావేశాన్ని కలెక్టర్ల అధ్యక్షతన నిర్వహించారు. ఈనెల 27 నుంచి డిసెంబర్ 10 వరకు ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.

ప్రైవేటు రంగంలో 75శాతం కోటాకు నో

- హర్యానా హైకోర్టు తీర్పు

న్యూఢిల్లీ : ప్రైవేటు రంగంలోని ఉద్యోగాల్లో 75శాతం ఉద్యోగాలను రాష్ట్రంలో నివసిస్తున్న స్థానికులకే కేటాయించాలని కోరుతున్న హర్యానా చట్టాన్ని పంజాబ్ - హర్యానా హైకోర్టు కొట్టివేసింది. ఈ చట్టం రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించింది. వివాదాస్పద హర్యానా రాష్ట్ర స్థానిక ఉపాధి బిల్లును 2020లో ఆమోదించిన తర్వాత అనేక మార్పులకు లోనయింది. ప్రైవేటు రంగంలో నెలకు రూ.30 వేల కన్నా తక్కువ వేతనాలు కలిగిన ఉద్యోగాల్లో 75శాతాన్ని డొమిసైల్ సర్టిఫికెట్ కలిగిన, రాష్ట్రానికి చెందినవారికే రిజర్వ్ చేయాలని ఆ బిల్లు పేర్కొంటోంది. రాష్ట్రంలో 15ఏళ్లు నివసించి వుండాలన్న షరతును ఐదేళ్లకు తగ్గించింది. మరో ఏడాదిలో హర్యానాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా హైకోర్టు వెలువరించిన ఈ తీర్పు మనోహర్ లాల్ ఖట్టర్ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ. స్థానికుల ఓట్లను, ముఖ్యంగా జాట్‌ల ఓట్లను సంఘటితపరుచుకోవాలన్న లక్ష్యంతో ఈ బిల్లును ప్రభుత్వం తీసుకు వచ్చింది.

ఇజ్రాయిల్- హమాస్ యుద్ధంలో పౌర మరణాలను ఖండిస్తున్నాం

- 'వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్'లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : గాజాలో వేలాది మంది చిన్నారులను దారుణాతి దారుణంగా చంపేస్తున్న యూదు దురహంకార నెతన్యాహు ప్రభుత్వానికి మద్దతు ఇస్తూనే మరో వైపు ఈ యుద్ధంలో పిల్లలు చనిపోవడాన్ని ఖండిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. నెతన్యాహు హంతక యుద్ధాన్ని ఆపాలని కానీ, కాల్పుల విరమణ గురించి కానీ ఆయన ఒక్క ముక్క కూడా మాట్లాడలేదు. ఇజ్రాయిల్ నుంచి భారత్ ఆయుధాల కొనుగోళ్లు షరా మామూలుగానే సాగిపోతున్నాయి. వీటి గురించి మాట్లాడకుండా కొత్తగా ముందుకొస్తున్న సవాళ్ళను పరిష్కరించడానికి ఏకాభిప్రాయాన్ని సాధించాలని వర్ధమాన దేశాల నేతలకు ఆయన విజ్ఞప్తి చేశారు. 'వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్' సదస్సును ప్రధాని మోడీ శుక్రవారం నాడిక్కడ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, గాజాలో జరుగుతున్న యుద్ధంలో అమాయకు లైన పౌరులు మరణించడాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తోంద న్నారు. పరిస్థితులను సంయమనంతో ఎదుర్కొనాలని దానితో పాటూ చర్చలు, దౌత్యం కూడా అవసరమని ఆయన చెప్పారు. పాలస్తీనా అథారిటీ అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్‌తో మాట్లాడిన తర్వాత భారత్ కూడా మానవతా సాయం పంపిందని చెప్పారు. పరస్పర 'సంప్రదింపులు, సహకారం, కమ్యూనికేషన్, సృజనాత్మకత, సామర్థ్యాల రూపకల్పన" వంటి సూత్రాలను అనుసరించడం ద్వారా "ఒక భూగోళం, ఒక కుటుంబం, ఒక భవిష్యత్తు" అన్న భారత్ నేతృత్వంలోని జి-20 థీమ్ కోసం అందరమూ కృషి చేయాలని అన్నారు. గ్లోబల్ సౌత్‌లోని పలు దేశాలు ఇజ్రాయిల్ చర్యను తీవ్రంగా ఖండించాయి. చిలీ, కొలంబియా, హోండూరస్ దేశాల అధ్య క్షులు ఇజ్రాయిల్ ప్రతిస్పందిస్తున్న తీరును తీవ్రం గా గర్హించారు. గాజాలో ఘోరమైన దారుణాలు, నేరాలు జరుగుతు న్నాయని విమర్శించారు. పలు ఆఫ్రికా దేశాలు కూడా ఇజ్రాయిల్‌ను విమర్శించాయి. తక్షణమే అంతర్జాతీ య సమాజం స్పందించి, చర్యలు తీసుకోవాలని నొక్కి చెప్పాయి.

శరణార్థ శిబిరంపై దాడి: 18మంది మృతి

గత కొద్ది గంటల వ్యవధిలో ఇజ్రాయిల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో పాలస్తీనా పౌరులు డజన్ల సంఖ్యలో మరణించారని పాలస్తీనా వాఫా వార్తా సంస్థ తెలిపింది. ఖాన్ యూనిస్‌లోని ఇంటిని లక్ష్యంగా చేసుకుని జరిపిన దాడిలో నలుగురు మరణించగా, బని సుహేలియా ప్రాంతంలో ఇంటిపై జరిగిన దాడిలో మరి కొందరు చనిపోయారు. సెంట్రల్ గాజాలోని నుస్రత్ శరణార్థ శిబిరంపై దాడిలో 18మంది పౌరులు మరణించారు. జాబాలియా శరణార్థ శిబిరంపై దాడిలో డజన్ల సంఖ్యలో పౌరులు చనిపోయారు. వేలాదిమంది నిర్వాసితులున్న పాఠశాలపై గత రాత్రి దాడి జరిగింది. గాజాలో కమ్యూనికేషన్ సేవలు స్తంభించడంతో ఉదయానికి గానీ సమాచారం తెలియలేదని గాజాలోని ఇండోనేషియా ఆస్పత్రి సిబ్బంది చెప్పారు. అల్ షిఫా అస్పత్రి పెద్ద జైలుగా మారిందని, లోపల వున్నవారందరికీ మూకుమ్మడి సమాధిగా తయారైందని అల్‌షిఫా ఆస్పత్రి డైరెక్టర్ మహ్మద్ అబూ సాల్మియా వ్యాఖ్యానించారు. ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో వున్న వారందరూ చనిపోయారని చెప్పారు. ఆస్పత్రిని వీడేందుకు అనుమతించాల్సిందిగా వేడుకున్నా ఇజ్రాయిల్ బలగాలు తిరస్కరించాయని చెప్పారు. పౌరుల మరణాలను తగ్గించడంలో విఫలమయ్యామని అంతకుముందు ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారు. ఒకవైపు హత్యాకాండకు పాల్పడుతూ, మరోవైపు మొసలి కన్నీరు కార్చడం గమనార్హం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/199/2023 **ఫారం నెం. VII** **ది.17-11-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, బోల్లపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగము ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

మండలం: వేలేరుపాడు **గ్రామం: బోల్లపల్లి**

వరుస సంఖ్య	రి.స ర్వే. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	3\46	పొడియం బాబు తండ్రి ముత్యాలు	పుంజ	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు వంట పాక , మరుగు దొడ్డి , పశువుల పాక	నిమ్మ-2, మామిడి-1, టేకు-2
2	గ్రామ కంఠం	---	-----	బస్ స్టాండ్	పుంజ	షేక్ పెంటమ్మా	పొడియం బాబు రావు	ఖాళీ స్థలం	షేక్ పెంటమ్మా	ఆర్ సిసి బిల్డింగ్ , గోడలు	------
3	గ్రామ కంఠం	---	-----	గుడి	పుంజ	మెయిన్ రోడ్డు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు	------
4	గ్రామ కంఠం	---	1\19	షేక్ పెంటమ్మా భర్త గణేష్	పుంజ	మెయిన్ రోడ్డు	బస్ స్టాండ్	ఖాళీ స్థలం	దారి	ఏసి షీట్ షెడ్ , సిమెంట్ గోడలు , సిసి ఫ్లోరింగ్ , ఏసి షీట్ వంట షెడ్ , మరుగు దొడ్డి ఏసి షీట్ కిరాణా షాప్ , ఏసి షీట్ బైక్ పంచర్ షాప్	------
5	గ్రామ కంఠం	---		అంగన్ వాడి కేంద్రం	పుంజ	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	దారి	ఆర్ సిసి రూఫ్ బిల్డింగ్ , గోడలు	------
6	గ్రామ కంఠం	---	3\47	ముచ్చిక చిన్న మల్లయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ముచ్చిక మల్లయ్య	దారి	ముచ్చిక నాగేశ్వర రావు	దారి	తాటాకు ఇల్లు , వెదురు గోడలు	మామిడి-1
7	గ్రామ కంఠం	---	3\49	ముచ్చిక మల్లయ్య తండ్రి భీముడు	పుంజ	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	దారి	తాటాకు ఇల్లు , మట్టి గోడలు , మరుగు దొడ్డి	------
8	గ్రామ కంఠం	---	3\50	ముచ్చిక రామ రావు తండ్రి సీతయ్య	పుంజ	ముచ్చిక నాగేశ్వర రావు	దారి	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు , వెదురు గోడలు	చింత-1, కుంకుడు-1
9	గ్రామ కంఠం	---	3\50	ముచ్చిక నాగేశ్వర రావు తండ్రి సీతయ్య	పుంజ	ఖాళీ స్థలం	ముచ్చిక సీతయ్య	ఖాళీ స్థలం	ముచ్చిక మల్లయ్య	తాటాకు ఇల్లు , వెదురు గోడలు , పశువుల పాక	------
10	గ్రామ కంఠం	---	3\53	ముచ్చిక బుల్లెమ్మ తండ్రి గాంగులు	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	ముచ్చిక గాంగ రాజు	ఖాళీ స్థలం	గొర్రె చిన్నయ్య	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు , సిసి ఫ్లోరింగ్ ,వంట పాక , మరుగు దొడ్డి , పశువుల పాక	కొబ్బరి-1, వేప-1
11	గ్రామ కంఠం	---	1\16	ముచ్చిక గాంగ రాజు తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	గొర్రె చిన్నయ్య	ముచ్చిక దుర్గయ్య	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు గోడలు	వేప-1, టేకు-2, నిమ్మ-1
12	గ్రామ కంఠం	---	3\59	పొడియం రమేష్ తండ్రి మల్లయ్య	పుంజ	గ్రావెల్ రోడ్డు	పొడియం చిన్న బాబు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు , సిసి ఫ్లోరింగ్ , వంట గది , పశువుల పాక	టేకు-2, చింత-2, కొబ్బరి-1
13	గ్రామ కంఠం	---	3\60	పొడియం చిన్న బాబు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	ఖాళీ స్థలం	గ్రావెల రోడ్డు	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి	టేకు-1, అరటి-6
14	గ్రామ కంఠం	---	1\1	పొడియం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	కొవ్వాసి మంగ రాజు	ముచ్చిక కిరణ్	దారి	గ్రావెల రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు మరుగు దొడ్డి , పశువుల పాక	జామ-1, జిన్నె-1
15	గ్రామ కంఠం	---	3\62	కొవ్వాసి మంగ రాజు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	పొడియం రాముడు	ఖాళీ స్థలం	గ్రావెల రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు , మేకల పాక	------
16	గ్రామ కంఠం	---	3\57	వెట్టి మారమ్మ భర్త మల్లయ్య	పుంజ	గొర్రె పాప రావు	గ్రావెల్ రోడ్డు	ఖాళీ స్థలం	గ్రావెల రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు	------
17	గ్రామ కంఠం	---	3\56	గొర్రె పాప రావు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	వెట్టి మారమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల రోడ్డు	పెంకిటిల్లి , వెదురు మట్టి గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	జానా-1, అరటి-6, టేకు-1, సీతా ఫలం-1
18	గ్రామ కంఠం	---	3\55	గొర్రె చిన్నయ్య తండ్రి జగయ్య	పుంజ	ముచ్చిక దుర్గమ్మ	దారి	ముచ్చిక బుల్లెమ్మ	గ్రావెల రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక	మామిడి-1
19	గ్రామ కంఠం	---	-----	యం . పి యు . పి స్కూల్	పుంజ	మెయిన్ రోడ్డు	దారి	గ్రావెల్ రోడ్డు	దారి	ఆర్ సిసి స్లాబ్ హౌస్ , సిమెంట్ గోడలు	------
20	గ్రామ కంఠం	---	3\106	కొలూరి ముత్యాలు తండ్రి కన్నయ్య	పుంజ	దారి	కొలూరి కన్నమ్మ , కొలూరి వీరయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	టేకు-3, కుంకుడు-1, జామ-1, జీరిగా-1
21	గ్రామ కంఠం	---	3\104	కొలూరి వీరయ్య తండ్రి కన్నయ్య	పుంజ	కొలూరి ముత్యాలు	కుంజ వెంకటేష్	కొలూరి కన్నమ్మ	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక మరుగు దొడ్డి	మామిడి-1, జామ-1
22	గ్రామ కంఠం	---	3\104	కొలూరి కన్నమ్మ భర్త కన్నయ్య	పుంజ	కొలూరి ముత్యాలు	కుంజ వెంకటేష్	కుంజ చిన్న వెంకటేష్	కొలూరి వీరయ్య	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు	------
23	గ్రామ కంఠం	---	3\103	కుంజ చిన్న వెంకటేష్ తండ్రి రాజులు	పుంజ	ఖాళీ స్థలం	మామిడి ముత్తమ్మ	గ్రావెల రోడ్డు	కొలూరి కన్నమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , సిసి ఫ్లోరింగ్ , వంట పాక్ , కోళ్ళ పాక	జామ-1, మామిడి-1, టేకు-1, అరటి-3
24	గ్రామ కంఠం	---	3\101	కుంజ వెంకటేష్ తండ్రి మరయ్య	పుంజ	మామిడి వెంకటేష్	ముచ్చిక చిన్నమ్మ	గ్రావెల రోడ్డు	కొలూరి మల్లయ్య	తాటాకు ఇల్లు , వంటపాక , ట్రాక్టర్ రేకుల షెడ్ , మరుగు దొడ్డి	------
25	గ్రామ కంఠం	---	3\88	మాడివి సారయ్య తండ్రి ముత్యాలు	పుంజ	గ్రావెల్ రోడ్డు	మాడివి తిరుపతయ్య	గ్రావెల రోడ్డు	కొలూరి తరుణ్	ఏసి షీట్ షెడ్ , మరుగు దొడ్డి , ఏసి షీట్ వంట షెడ్ , మరుగు దొడ్డి	మామిడి-3, జామ-2
26	గ్రామ కంఠం	---	3\87	మాడివి తిరుపతయ్య తండ్రి గురువయ్య	పుంజ	మాడివి సారయ్య	మాడివి రాముడు	గ్రావెల రోడ్డు	కొలూరి మగయ్య	ఏసి షీట్ షెడ్ , సిమెంట్ గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	మామిడి-2, కొబ్బరి-1, జామ-1
27	గ్రామ కంఠం	---	3\85	మాడివి ముత్తమ్మ భర్త రాముడు	పుంజ	మదికి తిరుపతయ్య	గ్రావెల్ రోడ్డు		కొలూరి నాగమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	మామిడి-4, జామ-2, టేకు-1, ఉసిరి-1, కొబ్బరి-1
28	గ్రామ కంఠం	---	3\86	మడకం రాముడు తండ్రి పండయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలు	------
29	గ్రామ కంఠం	---	3\87	మాడివి వెంకటేష్ తండ్రి లక్ష్మడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కుంజ దులమ్మ	గ్రావెల రోడ్డు	కొలూరి శాంత	పెంకిటిల్లు	------
30	గ్రామ కంఠం	---	3\75	కొలూరి మల్లమ్మ భర్త రాముడు	పుంజ	కొలూరి శాంత	కొలూరి మల్లమ్మ	కుంజ దులమ్మ	దారి	ఆర్ సిసి స్లాబ్ హౌస్ , సిమెంట్ గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	అరటి-3, జామ-3, కొబ్బరి-1, మామిడి-2, చింత-1, సీతా ఫలం-14, వేప-1, గనుగా
31	గ్రామ కంఠం	---	3\78	కొలూరి శాంత భర్త రాముడు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మల్లమ్మ	మాడివి వెంకటేశ్వర్లు	కొలూరి మల్లమ్మ	పెంకిటిల్లు , సిమెంట్ గోడలు	------
32	గ్రామ కంఠం	---	3\3	ముచ్చిక చిన్నమ్మ భర్త మల్లయ్య	పుంజ	కుంజ మల్లయ్య	దారి	గ్రావెల రోడ్డు	కొలూరి కృష్ణా రావు	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి	టేకు-2, మామిడి-1
33	గ్రామ కంఠం	---	3\73	కొలూరి పండయ్య తండ్రి బజారు	పుంజ	కొలూరి మల్లయ్య	దారి	కొలూరి కృష్ణా రావు	దారి	పెంకిటిల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	గనుగా-1, సీతా ఫలం-1
34	గ్రామ కంఠం	---	3\74	కొలూరి బజారు తండ్రి పండయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పై కప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు	అరటి-1
35	గ్రామ కంఠం	---	1\42	సోడే మరయ్య తండ్రి రాజులు	పుంజ	దారి	ఖాళీ స్థలం	దారి	కుంజ మల్లయ్య	తాటాకు ఇల్లు , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్ , పశువుల పాక , మరుగు దొడ్డి	టేకు-1,వేప-2, కొబ్బరి-1, తుమ్మ-1
36	గ్రామ కంఠం	---	3\66	సోడెం రాజులు తండ్రి శిరమయ్య	పుంజ	కుంజ మల్లయ్య	ఖాళీ స్థలం	సోడెం మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు , పశువుల పాక	నేరెడు-1, తాడి-1
37	గ్రామ కంఠం	---	3\65	కుంజ మల్లయ్య తండ్రి వీరయ్య	పుంజ	దారి	సోడెం రాజులు	సోడే మరయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	మామిడి-1
38	గ్రామ కంఠం	---	3\70	సోడే దుర్గ రావు తండ్రి పుల్లయ్య	పుంజ	సోడే పుల్లయ్య	దారి	దారి	కుంజ రాముడు	పెంకిటిల్లు , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్, పశువుల పాక	చింత-1
39	గ్రామ కంఠం	---	3\70	సోడే పుల్లయ్య తండ్రి పండు	పుంజ	కొల్లూరి ముత్యాలు	సోడే దుర్గ రావు	దారి	కుంజ రాజు	తాటాకు ఇల్లు	జామ-1, టేకు-1
40	గ్రామ కంఠం	---	3\67	కుంజ రాముడు తండ్రి వీరయ్య	పుంజ	కుంజ పండయ్య	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	పెంకిటిల్లు , వంటపాక, మరుగు దొడ్డి , పశువుల పాక , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్	చింత-1, మామిడి-2, వేప-1, నిమ్మ-1, జామ-1, సీతా ఫలం-1, తాడి-5
41	గ్రామ కంఠం	---	3\67	కుంజ బంగారు బాబు తండ్రి రాముడు	పుంజ	పొడియం గాంగ రాజు	సుదీపాక ఏడుకొండలు	కొలూరి జోగా రావు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	నేరెడు-1, మామిడి-1, జామ-1
42	గ్రామ కంఠం	---	1\49	కుంజ మహేష్ తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ ముత్యాలు	ఖాళీ స్థలం	రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వంట పాక , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్, పశువుల పాక	వేప-1, జామ-1
43	గ్రామ కంఠం	---	1\49	కుంజ రాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కుంజ స్వామి	కుంజ రామయ్య	సోడే పుల్లయ్య	రోడ్డు	తాటాకు ఇల్లు , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్-2 , పశువుల పాక , ఏసి షీట్ షెడ్	టేకు-1, సీతా ఫలం-1, అరటి-4
44	గ్రామ కంఠం	---	3\80	కొలూరి ముత్యాలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	రోడ్డు	సోడే పుల్లయ్య	దారి	కుంజ స్వామి	తాటాకు ఇల్లు , వంట పాక , మేకల పాక , మరుగు దొడ్డి	------
45	గ్రామ కంఠం	---	1\15/1	కొలూరి మంగయ్య తండ్రి లక్ష్మణుడు	పుంజ	కొలూరి తరుణ్	కొలూరి లక్ష్మణుడు	మాడివి తిరుపతయ్య	దారి	తాటాకు రూఫ్ హౌస్ , వెదురు మట్టి గోడలు , మరుగు దొడ్డి	------
46	గ్రామ కంఠం	---	1\15/2	కొలూరి వెంకయ్య తండ్రి వెంకయ్య	పుంజ	స్కూల్	కుంజ చిన్న వెంకటేష్	రోడ్డు	కొలూరి ముత్యాలు	తాటాకు ఇల్లు	------
47	గ్రామ కంఠం	---	1\87	కొలూరి ముత్తమ్మ భర్త రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మంగయ్య	మాడివి సారయ్య	కొలూరి తరుణ్	తాటాకు ఇల్లు , వెదురు గోడలు	------
48	గ్రామ కంఠం	---	5\81	కొలూరి తరుణ్ తండ్రి రాజులు	పుంజ	గ్రావెల్ రోడ్డు	కొలూరి మంగయ్య	కొలూరి ముత్తమ్మ	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , పశువుల పాక , మరుగు దొడ్డి	కొబ్బరి-1, వేప-1
49	గ్రామ కంఠం	---	3\95	కంగాల మరయ్య తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	సోయం బజారమ్మ	కంగాల బుచ్చమ్మ	కుంజ రాజమ్మ	పెంకిటిల్లు , మరుగు దొడ్డి , పశువుల పాక	చింత-1, మామిడి-1
50	గ్రామ కంఠం	---	3\94	సోయం బజారమ్మ భర్త జోగయ్య	పుంజ	కంగాల మరయ్య	జంగా వెంటక సీతా రామయ్య	దారి	కుంజ గంగమ్మ	పెండకిటిల్లు , మరుగు దొడ్డి , పశువుల పాక , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్	జామ-2, మామిడి-2
51	గ్రామ కంఠం	---	3\79	జంగ వెంకట సీతా రామ రావు తండ్రి నాగేశ్వర రావు	పుంజ	సోయం బజారమ్మ	రోడ్డు	దారి	కుంజ వెంకయ్య	పెంకిటిల్లు , వంటపాక	తాడి-3, వేప-2, టేకు-1, పారిజాతం -1, సీతా ఫలం-4, జామ-2, నిమ్మ-1, అరటి-1
52	గ్రామ కంఠం	---	3\96	కంగాల బుచ్చమ్మ తండ్రి వెంకయ్య	పుంజ	రోడ్డు	దారి	సోయం బజారమ్మ	కంగాల మరయ్య	తాటాకు ఇల్లు	------
53	గ్రామ కంఠం	---	5\47	కుంజ రాజులు తండ్రి ముత్యాలు	పుంజ	కుంజ దుర్గమ్మ	రోడ్డు	దారి	కుంజ నాగేశ్వర రావు	ఏసి షీట్ హౌస్	------
54	గ్రామ కంఠం	---	1\38	కుంజ దుర్గమ్మ భర్త సరప్ప	పుంజ	కొలూరి జోగా రావు	కుంజ రాజులు	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వంట పాక , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్, మేకల పాక	తాడి-4, సీతా ఫలం-3, జామ-1, దానిమ్మ-1, నారింజ-1
55	గ్రామ కంఠం	---	3\108	కొలూరి జోగా రావు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	కుంజ దుర్గమ్మ	దారి	సుదీపాక ఏడుకొండలు	ఆర్ సిసి బిల్డింగ్ , వంట పాక , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్ , మరుగు దొడ్డి , పశువుల పాక	జామ-2, నిమ్మ-1, జీలుగా-1
56	గ్రామ కంఠం	---	3\109	పొడియం గాంగ రాజు తండ్రి మల్లయ్య	పుంజ	కొలూరి జోగా రావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు , పశువుల పాక	మామిడి-4, గంధం-1, నిమ్మ-1, కొబ్బరి-1
57	గ్రామ కంఠం	---	3\110	కొవ్వాసి కన్నమ్మ భర్త రామ రావు	పుంజ	తెల్లం రాంబాబు	పొడియం గాంగ రాజు	స్కూల్	ఖాళీ స్థలం	ఏసి షీట్ హౌస్ , పశువుల పాక	తాడి-4
58	గ్రామ కంఠం	---	3\110	వెట్టి ముత్యాలు తండ్రి రాముడు	పుంజ	ముచ్చిక చిన్నమ్మ	ఖాళీ స్థలం	గ్రావెల్ రోడ్డు	గ్రావెల్ రోడ్డు	తాటాకు ఇల్లు	చింత-1
59	గ్రామ కంఠం	---	1\28\1	తెల్లం రాంబాబు తండ్రి పుల్లయ్య	పుంజ	R&B రోడ్డు	కొవ్వాసి కన్నమ్మ	తెల్లం గాంగులు	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	అరటి-1
60	గ్రామ కంఠం	---	3\112	తెల్లం గంగులు తండ్రి పుల్లయ్య	పుంజ	R&B రోడ్డు	ఖాళీ స్థలం	స్కూల్	తెల్లం రాంబాబు	తాటాకు ఇల్లు	------
61	గ్రామ కంఠం	---	3\134	సుదిపాక ఏడుకొండలు తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కొలూరి జోగా రావు	సిసి రోడ్డు	ఏసి షీట్ హౌస్	తాడి-1
62	గ్రామ కంఠం	---	3\134	చర్చి (సుదిపాక విజయ భర్త ఏడికొండలు)	పుంజ	పొలం	R&B రోడ్డు	పొలం	పొలం	ఏసి షీట్ హౌస్	------
63	గ్రామ కంఠం	---	1\36	మిరియాల కన్నమ్మ భర్త ముత్యాలు	పుంజ	ఆర్ సిసి రోడ్డు	ఖాళీ స్థలం	సిసి రోడ్డు	పొలం	తాటాకు ఇల్లు , షాప్	నేరెడు-1, మామిడి-1, జామ-2, మునగ-1
64	గ్రామ కంఠం	---	3\114	సున్నం ముత్యాలు తండ్రి లక్ష్మణుడు	పుంజ	సున్నం లక్ష్మణ్ రావు	దారి	సున్నం బేబీ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి , పశువుల paka	తాడి-6, మామిడి-1
65	గ్రామ కంఠం	---	3\115	తెల్లం ముత్తమ్మ భర్త పుల్లయ్య	పుంజ	ఖాళీ స్థలం	సున్నం కృష్ణా	సిసి రోడ్డు	దారి	తాటాకు ఇల్లు	మామిడి-2, తాడి-3, నేరెడు-1, జామ-1, జీరిగా-1
66	గ్రామ కంఠం	---	1\41	కుంజ నాగేశ్వర రావు తండ్రి సారప్ప	పుంజ	ఖాళీ స్థలం	రోడ్డు	కుంజ రాజులు	సిసి రోడ్డు	పెంకిటిల్లు , మరుగు దొడ్డి , పశువుల పాక	చింత-1, మామిడి-1, తాడి-2, జామ-1, కొబ్బరి-1, సీతా ఫలం-1
67	గ్రామ కంఠం	---	3\97	కుంజ రాజమ్మ భర్త మల్లయ్య	పుంజ	రోడ్డు	కుంజ గంగమ్మ	కంగాల మరయ్య	రోడ్డు	పెంకిటిల్లు ,ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్	మామిడి-2, సీతా ఫలం-2
68	గ్రామ కంఠం	---	1\86	సున్నం కృష్ణ తండ్రి లక్ష్మణుడు	పుంజ	తెల్లం ముత్తమ్మ	దారి	సిసి రోడ్డు	సున్నం రాముడు	పెంకిటిల్లు , పశువుల పాక , మరుగు దొడ్డి , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్	సీతా ఫలం-4, వేప-1, తాడి-2
69	గ్రామ కంఠం	---	1\31	సున్నం రాముడు తండ్రి ముత్యాలు	పుంజ	దారి	సున్నం కన్నయ్య	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	మామిడి-1, తాడి-13
70	గ్రామ కంఠం	---	1\54	సున్నం కన్నయ్య తండ్రి గాంగులు	పుంజ	సున్నం రాముడు	ఖాళీ స్థలం	సున్నం రాముడు	ఖాళీ స్థలం	పెంకిటిల్లు , వంట పాక, మరుగు దొడ్డి	మామిడి-3
71	గ్రామ కంఠం	---	1\54	సున్నం రాముడు తండ్రి కన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	దారి	సున్నం కృష్ణా	సున్నం కన్నయ్య	తాటాకు ఇల్లు	------
72	గ్రామ కంఠం	---	3\127	సున్నం సింగయ్య తండ్రి గాంగ రాజు	పుంజ	సున్నం లక్ష్మయ్య	సున్నం లక్ష్మణ్ రావు	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు	------
73	గ్రామ కంఠం	---	3\127	సున్నం లక్ష్మణ్ రావు తండ్రి సింగయ్య	పుంజ	సున్నం సింగయ్య	సున్నం ముత్యాలు	ముచ్చిక రాజులు	చెరువు	తాటాకు ఇల్లు	జామ-1, మామిడి-1, సీతా ఫలం-1
74	గ్రామ కంఠం	---	3\117	సున్నం బోజ్జీ తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	ముచ్చిక రాజులు	సిసి రోడ్డు	సున్నం లక్ష్మణుడు	తాటాకు ఇల్లు , వంట పాక , మరుగు దొడ్డి , ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ రూమ్	------
75	గ్రామ కంఠం	---	3\84	కుంజ భీముడు తండ్రి మల్లయ్య	పుంజ	కుంజ రాజమ్మ	కుంజ గంగమ్మ	సోయం బజారమ్మ	రోడ్డు	పెంకిటిల్లు	మామిడి-1, జామ-1, నిమ్మ-1, టేకు-1
76	గ్రామ కంఠం	---	3\83	కుంజ గంగమ్మ భర్త భీముడు	పుంజ	కుంజ భీముడు	కుంజ వెంకయ్య	సోయం బజారమ్మ	రోడ్డు	పెంకిటిల్లు , మరుగు దొడ్డి , ఫుడ్ స్టోరేజ్ రూమ్	------
77	గ్రామ కంఠం	---	3\82	కుంజ వెంకయ్య తండ్రి భీముడు	పుంజ	కుంజ గాంగ రాజు	రోడ్డు	వెంకట సీతా రామ రాజు	రోడ్డు	తాటాకు ఇల్లు , వంట పాక , మరుగు దొడ్డి , మేకల పాక , పశువుల పాక	సీతా ఫలం-4
78	గ్రామ కంఠం	---	3\118	ముచ్చిక రాజులు తండ్రి కృష్ణ	పుంజ	సున్నం బోజీ	సున్నం బేబీ	సిసి రోడ్డు	సున్నం లక్ష్మణ్ రావు	పెంకిటిల్లు , మరుగు దొడ్డి	వేప-1, సీతా ఫలం-1
79	గ్రామ కంఠం	---	3\120	సున్నం బేబీ D/o ముత్యాలు	పుంజ	ముచ్చిక బాబీ	దారి	సిసి రోడ్డు	సున్నం ముత్యాలు	ఏసి షీట్ హౌస్ , మరుగు దొడ్డి	మామిడి-1, గనుగా-1, సీతా ఫలం-4, అరటి-3
80	గ్రామ కంఠం	---	1\51	కుంజ స్వామి తండ్రి కన్నయ్య	పుంజ	రోడ్డు	కుంజ రాజు	కొలూరి ముత్యాలు	రోడ్డు	ఆర్ సిసి బిల్డింగ్ , వంట పాక , మరుగు దొడ్డి , పశువుల పాక	టేకు-2
81	గ్రామ కంఠం	---	1\65	కుంజ పండయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	కుంజ చిన్న రాముడు	దారి	ఖాళి స్థలం	పెంకిటిల్లు , వంట పాక , పశువుల పాక , కోళ్ళ పాక	చింత-2, వేప-1, జామ-1

(మిగతా 7లో)

2016 నుంచి కీలక పత్రాల సేకరణకు డిఆర్ఐ యత్నం

బొగ్గు అక్రమాలపై పునర్విచారణకు మోకాలడ్డుతున్న మోడీ సర్కారు

న్యూఢిల్లీ : బొగ్గు దిగుమతుల కుంభకోణంలో అదానీ సంస్థలు వేల కోట్ల రూపాయల ప్రజాధనం లూటీకి సంబంధించి విచారణకు మోడీ సర్కారు మోకాలడ్డుతోంది. సింగపూర్ అధికారుల నుంచి అదాని లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలను సేకరించేందుకు డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ 2016 నుంచి ప్రయత్నిస్తోంది. ఇండోనేషియా సరఫరాదారుల నుంచి దిగుమతి చేసుకున్న బొగ్గు సరుకులను మొదట దాని సింగపూర్ యూనిట్ అయిన అదానీ గ్లోబల్ పిటిఇకి తరలించినట్లు కాగితాలపై చూపించి.. అక్కడి నుంచి అధిక ధరలకు దిగుమతి చేసుకున్నట్లు డిఆర్ఐ పరిశోధనలో వెల్లడైంది. బొగ్గు దిగుమతులకు సంబంధించిన పత్రాలను గౌతం అదాని అనుబంధ కంపెనీలు ఇవ్వడానికి పదేపదే నిరాకరిస్తున్నాయని డిఆర్ఐ ఫిర్యాదు చేసింది. ఈ విషయమై డిఆర్ఐ అధికారులను రాయిటర్స్ సంప్రదించగా వారు స్పందించడానికి నిరాకరించారు.

అదాని గ్రూప్ ఇండోనేషియా నుంచి దిగుమతి చేసుకునే బొగ్గును.. అక్కడి ఎగుమతి విలువ కంటే భారీగా పెంచి చూపించడం వల్ల దేశంలో విద్యుత్ చార్జీలు సహా ఇతర ఇంధన భారాలు పెరిగిపోయాయి. వేల కోట్ల రూపాయల భారం ఈ దేశ ప్రజలపై పడింది. ఇది చాలా పెద్ద కుంభకోణమని హిండెన్‌బర్గ్, ఆతరువాత ఫైనాన్షియల్ టైమ్స్ వరుసగా వెల్లడించినా మోడీ ప్రభుత్వం మన్నుతిన్నపాములా మిన్నకుండింది. సింగపూర్ అధికారుల నుండి భారతదేశం కోరుతున్న సాక్ష్యం, అందులో అదానీకి చెందిన 20 బ్యాంకుల లావాదేవీల పత్రాలు ఉన్నాయి. డిఆర్ఐ తాజా అభ్యర్థనను సుప్రీంకోర్టు అనుమతించినట్లయితే.. ఆ వివరాలను విడుదల చేయడానికి సింగపూర్ కోర్ట్ ఆఫ్ అప్పీల్ నుండి ఆర్డర్ పొందవలసి ఉంటుంది. అదాని గ్రూపు ఆర్థిక అక్రమాలపై ఈ ఏడాది జనవరిలో అమెరికన్ సంస్థ హిండెన్‌బర్గ్ విడుదల చేసిన నివేదిక విస్తృత చర్చకు దారి తీసిన విషయం తెలిసిందే. ఈ అరోపణలపై కూడా సుప్రీంకోర్టు విచారిస్తోంది. అదాని అక్రమాలపై మోడీ స్పందించకోవడం, పలు సంస్థలను కట్టబెట్టడంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.



దక్షిణ ఫిలిప్పీన్స్‌లో భారీ భూకంపం

రిక్టరు స్కేలుపై 6.7గా నమోదు

మనీలా : దక్షిణ ఫిలిప్పీన్స్‌ను భారీ భూకంపం వణికించింది. భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 6.7గా నమోదైంది. భూకంప ప్రభావంతో పలుచోట్ల రోడ్లు కుంగిపోయాయి. కొన్ని భవనాలు కుప్పకూలిపోగా.. మరికొన్ని చోట్ల గోడలు బీటలు వారాయి. అప్రమత్తమైన అక్కడి ప్రభుత్వం సహాయక చర్యలు ముమ్మరం చేసింది. కానీ, ఇప్పటి వరకు ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ చేయలేదు. అయితే, పరిస్థితులను బట్టి జారీ చేసే అవకాశం ఉంది. జనరల్ శాంటోస్ సిటీ సమీపంలోని ఒక కలప పరిశ్రమ వెలుపల కాంక్రీటు గోడ కింద ఒక వ్యక్తి, ఆయన భార్య నలిగి మరణించినట్లు అక్కడి పోలీసులు తెలిపారు. ఫిలిప్పీన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వాల్కనాలజీ అండ్ సిస్మోలజీ వెల్లడించిన వివరాల ప్రకారం.. సముద్ర గర్భంలో పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. భూకంప కేంద్రం ఫిలిప్పీన్స్ తీరంలోని బురియాస్ నుంచి 26 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే చెబుతోంది. ఫిలిప్పీన్స్‌లో తరచూ అగ్నిపర్వత విస్ఫోటనాలు, భూకంపాలు సంభవిస్తుంటాయి. ఈ దేశం రింగ్ ఆఫ్ ఫైర్ ప్రాంతంలో ఉండటమే దీనికి కారణం. రింగ్ ఆఫ్ ఫైర్‌ను సర్కమ్ పసిఫిక్ బెల్ట్ అని కూడా పిలుస్తారు. పసిఫిక్, కోకస్, ఇండియన్- ఆస్ట్రేలియన్, నాజ్కా, ఉత్తర అమెరికా ప్లేట్లతోపాటు టెక్టోనిక్ ప్లేట్ల సరిహద్దులో దాదాపు 40 వేల కిలోమీటర్ల పరిధిలో రింగ్ ఆఫ్ ఫైర్ విస్తరించి ఉంటుంది. ఈ ప్రాంతంలో క్రియాశీల అగ్నిపర్వతాలు ఉన్నందున తరచూ అవి విస్ఫోటనానికి గురై భూకంపాలు సంభవిస్తుంటాయి.

'డీప్‌ఫేక్' అతిపెద్ద ముప్పు

ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : డీప్ ఫేక్ అనేది ప్రస్తుతం భారత వ్యవస్థ ఎదుర్కొంటున్న అతిపెద్ద ముప్పుల్లో ఒకటిని, ఇది సమాజంలో గందరగోళానికి కారణమవుతోందని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఈ సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో దీపావళి మిలన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. డీప్‌ఫేకల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ని దుర్వినియోగం చేసే విషయంలో పౌరులు, మీడియా సిబ్బంది ఇద్దరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "తాను పాడినట్లు ఓ వీడియో వైరల్ అయిందని, తెలిసిన వాళ్లు కొందరు దాన్ని నాకు ఫార్వర్డ్ చేశారని, ఈ డీప్‌ఫేక్ వీడియోలపై మీడియా, జర్నలిస్టులు, ప్రజలకు తప్పనిసరిగా అవగాహన కల్పించాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక సవాళ్లను ఎలా ఎదుర్కోవాలనే దానిపై అవగాహన కల్పించాలి." అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహిళలతో మోడీని పోలి ఉన్న వ్యక్తి గర్బా చేస్తున్నట్లు సృష్టించిన ఓ డీప్ ఫేక్ వీడియో ఇటీవల బాగా వైరల్ అయిన నేపథ్యంలో ప్రధాని దీనిపై స్పందించారు. తాను చిన్నప్పటి నుంచి గర్బా ఆడలేదని చెప్పారు. ఇలాంటి వీడియోలు ఇంటర్నెట్‌లో వైరల్ అయితే వెంటనే ఫ్లాగ్ చేసి, వార్నింగ్ ఇవ్వాలని చాట్‌జీపీటి బృందాన్ని కోరినట్లు ప్రధాని తెలిపారు.

బైడెన్ చేసిన నష్టం సరిదిద్దేయత్నంలో జిన్‌పింగ్...

పీపుల్స్ వరల్డు వ్యాఖ్య

బీజింగ్ : చైనాతో సంబంధాలు సుస్థిరమవుతాయని ఆశిస్తున్నట్లు బుధవారం శాన్‌ఫ్రాన్సిస్కో సమావేశంలో బైడెన్ వ్యాఖ్యానించారు. అయితే అసలు ఆ సంబంధాలు అస్థిరంగా మారుతున్నది పదే పదే చైనా ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలపై అమెరికా జరుపుతున్న దాడులు, దుష్ప్రచారం వల్లేనన్నది స్పష్టం. చైనాను నిర్దేశించడానికి బైడెన్ ప్రభుత్వం యత్నిస్తోంది. చైనాపై, చైనాతో సంబంధాలు పెట్టుకున్న దేశాలపై ఆంక్షల పరంపర కొనసాగిస్తున్నది. గాజాలో యథేచ్ఛగా జరుగుతున్న మారణహోమానికి ఒకపక్క నిధులు, ఆయుధాలు, ఇంధనం రూపంలో సాయమందిస్తున్న బైడెన్ చైనాలో మానవ హక్కుల పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేయడం అత్యంత హాస్యాస్పదంగా ఉంది. ఏడాది పాటు ఇరువురు నేతలు పరస్పరం మాట్లాడుకోలేదు. ఆ కాలంలో కూడా అమెరికా మౌనంగా ఊరుకోలేదు. అవకాశం వచ్చినప్పుడల్లా చైనాపై ఏదో ఒక రకంగా దాడికి దిగుతునే వుంది. చైనా సముద్ర జలాలకు సమీపంలో, గగనతలంలో అమెరికా సాయుధ విమానాలను నడిపిన ఘటనలు వున్నాయి. దక్షిణ చైనా సముద్రంలో చైనా విమానాలను దాదాపు ఢీ కొట్టినంత పనిచేశాయి. కానీ అదే సమయంలో ఏమాత్రమూ ప్రమాదం లేదని ఒక బెలూన్ అమెరికా గగనతలంలో ఎగురుతోందంటూ బైడెన్ ప్రభుత్వం నానా యాగీ చేసింది. తైవాన్ భూభాగం చైనాకు చెందినదే అన్న వాస్తవాన్ని అమెరికా కూడా గుర్తించినా తైవాన్‌ను స్వాధీనం చేసుకోవడమే చైనా లక్ష్యమంటూ అదే పనిగా దుష్ప్రచారం సాగిస్తున్నది. అమెరికా ఎదుర్కొనే అతిపెద్ద భద్రతా ముప్పు చైనానే అని ప్రపంచానికి చూపించడానికి బైడెన్ ప్రభుత్వం చేయాల్సినదంతా చేస్తోంది. కానీ వాస్తవానికి అమెరికా ఎదుర్కొనే ప్రధానమైన ముప్పు ఫాసిజం, మితవాదులు దేశీయంగా సాగించే బీభత్సం. అమెరికా మాదిరిగా చైనా ఎక్కడా ఏ మిలటరీ ఘర్షణల్లోనూ జోక్యం చేసుకోవడం లేదు. ప్రపంచవ్యాప్తంగా 800 మిలటరీ స్థావరాలు వున్నది అమెరికాకే. చైనాకు లేవు. వీటిల్లో చాలావరకు స్థావరాలు చైనాను చుట్టుముట్టే వున్నాయి. ప్రపంచాధిపత్యాన్ని ఏ విధంగా తిరిగి నిలబెట్టుకోవాలా అని అమెరికా మథనపడుతోంది. అందులో భాగంగానే తాము అన్ని రంగాల్లో, అన్ని విషయాల్లో గొప్పగానే వున్నామని, చైనాకే అన్ని సమస్యలు వున్నాయని చెబుతోంది. ఇందు కోసం ఇటీవల చైనా వృద్ధిరేటు అంచనాలను అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ తగ్గించడాన్ని ప్రస్తావిస్తోంది. అలా తగ్గించినప్పటికీ అంచనా వేసిన వృద్ధిరేటు అమెరికా కన్నా చైనాదే ఎక్కువగా వుండడం ఇక్కగ గమనార్హం. బైడెన్ ప్రభుత్వం చైనా పట్ల అనుసరిస్తున్న వ్యవహార శైలితో ప్రపంచంలోని రెండు అగ్ర రాజ్యాల మధ్య సహకార స్ఫూర్తి దెబ్బతింటోంది. ఇది ప్రపంచానికే ప్రమాదకరంగా పరిణమిస్తుంది.

ICICI Home Finance | **కార్పోరేట్ కార్యాలయం:** ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా

శాఖ కార్యాలయం: 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010.

ప్రైవేటు సంధి ద్వారా స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) రూల్ 8(8) కు నిబంధనతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు. ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి) క్రింద పేర్కొన్న తనఖా ఆస్తి అమ్మకం కొరకు అనేక వేలాలు నిర్వహించారు, అయితే, ఆ వేలములు అన్నీ విఫలమైనాయి. ఇప్పుడు, ఆసక్తిగల కొనుగోలుదారు ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సిని సంప్రదించి రూ.15,00,000/- మొత్తానికి పేర్కొన్న ఆస్తిని కొనుగోలు చేసే ఆఫర్‌తో ఉన్నారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసులు. లోను ఖాతా నం.	ఏవైనా తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు,	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది మరియు సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	పెరుమాళ్లపల్లి సురేష్ (రుణగ్రహీత), పెరుమాళ్ల పల్లి సోని (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.: **LHVJW00001378764**	ఫ్లాట్ నం.402, బ్లాక్-ఎ, నాలుగవ అంతస్తు, ట్రెండ్‌సెట్ టవర్ నందిగామ పిన్ 51175 834/3 నందిగామ ఆంధ్రప్రదేశ్-521185	Rs. 29,17,474/- 08, 2023	Rs. 15,00,000/- / Rs. 1,50,000/-	నవంబర్ 23, 2023 11:00 AM 03:00 PM	డిసెంబర్ 05, 2023 02:00 PM 03:00 PM

మా వేలం ఏజెన్సీ గ్లోబ్‌టెక్ వెబ్‌సైట్ (**URL Link-https://BestAuctionDeal.com**) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 04 డిసెంబర్, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి భవనం, మహాత్మాగాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010 లేదా 04 డిసెంబర్, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి నందిగామ వద్ద చెల్లించాలి.

పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువగా తమ బిడ్‌లను సమర్పించవలసిందిగా సాధారణ ప్రజలను అభ్యర్థించారు. ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి ద్వారా పైన పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారు అందించే మొత్తం కంటే ఎక్కువ బిడ్‌లు అందకపోతే, సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(8) ఆర్/డబ్ల్యూ రూల్ 9(1) ప్రకారం తనఖా పెట్టబడిన ఆస్తిని పేర్కొన్న ఆసక్తిగల కొనుగోలుదారుకు విక్రయించాలి.

తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 022-69974300 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను లేదా మా సేల్స్ అండ్ మార్కెటింగ్ పాట్నర్ నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.

అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, **https://www.icicihfc.com/** దయచేసి చూడండి..

తేది: 18 నవంబర్, 2023
ప్రదేశం: నందిగామ

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్



కృత్రిమ మేధస్సుతో ఉపాధికి ముప్పు!

వాషింగ్టన్ : కృత్రిమ మేధస్సు (ఎఐ) ఉపాధికి ముప్పుగా పరిణమిస్తోందా ? అంటే ఈ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ముందు అసలు కృత్రిమ మేధస్సు అంటే ఏమిటో నిర్వచించడం తెలివైన పని. అలా చూసినపుడు సామాజిక మాధ్యమాలు, చిత్రాలు, టివి స్టూడియోలు, స్ట్రీమింగ్ వీడియోలు ఇవన్నీ తెరపైకి వస్తాయి. అయ్యే ఖర్చును తగ్గించుకోవడం కోసం ఈ సంస్థల అధిపతులందరూ కృత్రిమ మేధస్సును అమలు చేయాలని తహతహలాడుతున్నారు. ఒక రోజు పని కోసం పనిలోకి పెట్టుకోకుండా, వేతనం చెల్లించనక్కర లేకుండా పోతుందన్నది వారి ఆశ. వర్కర్ ఫోటో, గొంతు, మేనరిజమ్స్, మొత్తంగా శరీరాన్ని కంప్యూటకరీకరించడం ద్వారా పనిచేసే వ్యక్తిని కృత్రిమంగా పున:సృష్టించేయవచ్చు. వర్కర్‌కు ఒక్క రూపాయి కూడా చెల్లించనక్కరలేకుండానే పని జరిగిపోతుంది. అదనపు పనికి అదనపు జీతం చెల్లించనక్కరలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే వర్కర్ల స్థానంలో 'జాంబీలను తీసుకువస్తారు. ఇదిలాగే వదిలేస్తే, కృత్రిమ మేధస్సు ఆర్థిక అసమానతలను పెంచుతుంది. ఉపాధి భద్రతకు విఘాతం కల్పిస్తుందని ఎఎఫ్ఎల్-సిఐఎ సెక్రటరీ, ట్రెజరర్ ఫ్రెడ్ రెడ్‌మాండ్ హెచ్చరించారు. కొన్ని పరిశ్రమల్లో ఎఐ, హెచ్ఆర్ విభాగం చేసే పనులన్నీ చేసేయగలదు. అంటే కంప్యూటరే మనల్ని ఉద్యోగం నుండి తొలగించేయగలదు. పనిని, పనిచేసే వర్కర్లను మెరుగుపరిచే సాంకేతికత వున్నట్లే, అసలు పనిచేసేవారే అవసరం లేని సాంకేతికత కూడా రావడంతో ఉపాధికి ఇది ముప్పుగానే పరిణమిస్తోంది.

ఆరో రోజూ సొరంగంలోనే
కొనసాగుతున్న సహాయక చర్యలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో నిర్మాణంలో ఉన్న సొరంగం కూలిపోయిన ప్రమాదం నుంచి కార్మికులను శుక్రవారం కూడా బయటకు తీసుకుని రాలేపోయారు. దీంతో సుమారు 40 మంది కార్మికులు వరసగా ఆరో రోజూ కూడా సొరంగంలోనే చిక్కుకుని ఉన్నారు. శుక్రవారం కేవలం 20 మీటర్లు మాత్రమే తవ్వగలిగారు. ఇంకా 60 మీటర్లు దూరం తవ్వవలసి ఉందని నిపుణులు చెప్పారు. గురువారం నుంచి అమెరికా నుంచి వచ్చిన 'ఆగర్' అనే యంత్రాన్ని వినియోగించడం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ యంత్రంతో గంటకు 5 నుంచి 10 మీటర్ల చొప్పున డ్రిల్లింగ్ చేసే సామర్థ్యం ఉన్నా.. శిథిలాలు అడ్డుగా ఉండడంతో ఈ మేరకు పనులు సాగడం లేదు. ఉత్తరకాశీ జిల్లాలోని బ్రహ్మఖల్-యమునోత్రి జాతీయ రహదారిపై సిల్క్యారా, దండల్‌గావ్ మధ్య నిర్మాణంలో ఉన్న సొరంగంలో కొంత భాగం ఆదివారం తెల్లవారు జామున కుప్పకూలి కార్మికులు అందులోనే చిక్కుకున్న సంగతి తెలిసిందే.

నిధుల కొరతతో ఒబిసి ఫెలోషిప్ బకాయిలు
ఆందోళనలో ఎంఫిల్, పిహెచ్‌డి స్కాలర్లు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

నిధుల కొరతతో ఎంఫిల్, పిహెచ్‌డి చేసే ఒబిసి పరిశోధకులకు ఇచ్చే ఫెలోషిప్‌ల బకాయిలు పేరుకుపోయాయి. దీంతో పరిశోధకులు ఆందోళన చెందుతున్నారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ 2014లో ఒబిసికి ఎంఫిల్, పిహెచ్‌డి స్కాలర్‌లకు సహాయం చేయడానికి స్కాలర్‌షిప్ పథకాన్ని ప్రారంభించింది. స్టైఫండ్‌లో జాప్యంపై సాగుతోంది. మంత్రిత్వశాఖకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యాయని స్కాలర్లు ఆరోపిస్తున్నారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌కు అర్హత సాధించిన 1,000 మంది కొత్త స్కాలర్‌లను ఇతర వెనుకబడిన తరగతులకు జాతీయ ఫెలోషిప్ (ఎన్ఎఫ్ఒబిసి) ఇస్తుంది. వీరిలో 75 శాతం మంది సామజిక శాస్త్రాల నేపథ్యం ఉన్నవారై ఉంటారు. మిగిలిన వారు సైన్స్ స్కాలర్లుగా ఉంటారు. ఈ పథకంలో ఇంటిగ్రేటెడ్ ఎంఫిల్, పిహెచ్‌డి అభ్యసించే విద్యార్థులకు ఐదేళ్ల ఫెలోషిప్, ఇతర ప్రోగ్రామ్‌ల కోసం రెండేళ్ల ఫెలోషిప్ ఉంటుంది. స్టైఫండ్‌లు నెలవారీ యుజిసి ప్రమాణాలకు సమానంగా ఉంటుంది. ఈ సంవత్సరం ఈ మొత్తాన్ని నెలకు రూ.37,000కు పెంచారు. అయితే బకాయిలు పేరుకుపోతున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. గురువారం సామాజిక న్యాయశాఖ మంత్రి వీరేందర్ కుమార్ ఖటిక్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను అధికారులకు తెలిపిన తరువాత చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పరిశోధకుల బృందం తెలిపింది.

నోడల్ ఏజెన్సీ మార్పు తరువాత బకాయిలు

మొదట్లో ఎన్ఎఫ్ఒబిసికి నోడల్ ఏజెన్సీగా యుజిసి ఉండేది. అయితే జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక, అభివృద్ధి కార్పొరేషన్ (ఎన్‌బిసిఎఫ్‌డిసి) లేదా మంత్రిత్వశాఖ కింద పనిచేసే ఎన్‌బిసిఎఫ్‌డిసి గతేడాది అక్టోబరులో 'సవరించిన విధానం' కింద బాధ్యతలు చేపట్టింది. ఈ మార్పు తరువాత బకాయిలు అధ్వానంగా పెరిగాయని పరిశోధకులు అంటున్నారు.

ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన రీసెర్చ్ స్కాలర్ గౌతమ్ పధాన్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి తనకు స్కాలర్‌షిప్ మొత్తం అందలేదని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌ల ఆలస్యంతో ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నామని ఒడిశాలోని ఎస్ఒయు విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన స్కాలర్ అంచిత బిహారీ తెలిపారు. 'ఈ స్థితిలో చదువుపై ఏం దృష్టి పెట్టగలం' అని ప్రశ్నించారు. ఎన్ఎఫ్ఒబిసి పథకం లబ్ధిదారులు మంత్రిత్వశాఖకు పదేపదే ఫిర్యాదు చేశారని జవహర్‌లాల్ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి స్కాలర్‌గా ఉన్న నయన్ ధావల్ నిర్వహించిన సర్వే తెలిపింది. 100కు పైగా విశ్వవిద్యాలయాల్లోని 223 మంది స్కాలర్‌లలో దాదాపు 70 శాతం మంది జాప్యాన్ని ఎదుర్కొన్నారని పేర్కొంది.

'ఇది యుజిసి కింద ఉన్నప్పుడు ఒకట్రెండు నెలల ఆలస్యం జరిగింది. కానీ అది పెండింగ్‌లో ఉన్న అన్ని బకాయిలతో క్లియర్ చేసింది. ఎన్‌బిసిఎఫ్‌డిసికి మార్చిన తరువాత పరిస్థితులు మరింత దిగజారాయి. ఐదు లేదా ఆరు నెలల తరువాత, మేము ఒక నెల మాత్రమే స్కాలర్‌షిప్ మొత్తాన్ని పొందుతాము' అని రాజస్థాన్‌లోని రాజ్ రిషి భర్తిహరి మత్స్య విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్‌లో రీసెర్చ్ స్కాలర్ వెంకటేష్ యాదవ్ అన్నారు. ఆయన దాదాపు మూడేళ్లుగా ఈ ఫెలోషిప్ లబ్ధిదారుగా ఉన్నాడు.

నిధుల కొరత

ఫెలోషిప్ విడుదలలో ఆలస్యానికి 'నిధుల కొరత' కారణమని ఎన్‌బిసిఎఫ్‌డిసిలోని ఒక అధికారి తెలిపారు. 'ఈ పథకానికి ఏడాదికి కేటాయించిన మొత్తం నిధులలో 25 శాతానికి మించి ఒక విడతలో విడుదల చేయకూడదని ఆర్థిక మంత్రిత్వశాఖ నియమం ఉంది.' అని చెప్పారు. 'విద్యార్థుల నుండి క్లెయిమ్‌లను స్వీకరించిన తరువాత, మేము మంత్రిత్వశాఖకు డిమాండ్‌ను పంపుతాము. ఆ తరువాత మంత్రిత్వశాఖ మాకు మూడు నెలలకు నిధులను పంపుతుంది' అని తెలిపారు.

ఈ ఫెలోషిప్ కింద 2022-23లో రూ.51 కోట్లు, 2021-22లో రూ.55 కోట్లు, 2020-21 రూ.33 కోట్లు, 2019-20లో రూ.52 కోట్లు ఖర్చు చేసినట్లు ఆగస్టులో కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వశాఖ పార్లమెంటుకు తెలిపింది. ఈ ఏడాది 2023-24 మూడో త్రైమాసికం వరకు రూ.40.11 కోట్లు ఖర్చు చేసింది. ప్రస్తుతం 1,700 మంది ఈ ఫెలోషిప్ లబ్ధిదారులు ప్రతినెలా దాదాపు రూ.8 కోట్ల స్టైఫండ్‌లతో ఉన్నారని, ఈ మొత్తం అవసరం కంటే తక్కువగా ఉందని అధికారి పేర్కొన్నారు.

IKF Home Finance

ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఫ్లాట్ నెం.30/ఏ, సర్వేనెం.83/1, మై హోమ్ ట్విట్జా, 11వఅంతస్తు, డైమాండ్ హిల్స్, లుంబిని అవెన్యూ 400/20/132కెవి జిఐఎస్ సబ్‌స్టేషన్‌ప్రక్కన, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటి, రాయిదుర్గ్,హైదరాబాద్-081. **www.ikfhomefinance.com**

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
అనుబంధం-IV-ఎ [రూల్ 9(1)తో చదవగల 8(6)కు నిబంధన చూడండి]

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1)తో చదవగల 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు. సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకోబడి, దిగువ పేర్కొన్న పట్టికలో రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క మిగిలిన బకాయిలు తిరిగి రాబట్టుకొనుటకు ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం"** మరియు **"ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా"** అమ్మబడును. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనతా రకం, రిజర్వ్ ధర మరియు ధరావత్తు, వేలం తేదీ మరియు సమయం వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి.

రుణగ్రహీత /హామీదారులు పేరు మరియు చిరునామా: 1) శ్రీ కాళిదాసు చౌదరి, తండ్రి శ్రీ. నామ్‌దేవ్ చౌదరి, 2) మెసర్స్ కాళీ కిరాణ మరియు జనరల్ స్టోర్స్, దీని ప్రతినిధి శ్రీ కాళిదాసు చౌదరి, షాప్.1, వెంకట రుద్ర కాంప్లెక్స్, ఏటుకూరు దగ్గర, ఏటుకూరు బైపాస్ రోడ్ దగ్గర, గుంటూరు-522017. **3) శ్రీమతి మల్లీశ్వరి చౌదరి, భర్త కాళిదాసు చౌదరి, క్ర.సం.1 & 3 చిరునామా:** డోర్ నెం.13-220/బి, శ్రీ రామ టెంపుల్ సమీపంలో వింజనంపాడు, కొమెపాడు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ 522017.

రుణ ఖాతా నెం: LNGUN04922-230004704 — **డిమాండ్ నోటీసు తేదీ: 13-06-2023**

బాకీపడిన మొత్తం: 12.06.2023 నాటికి **రూ.10,61,829/- (రూపాయలు పదిలక్షల అరవైఒకవేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది మాత్రమే)** + రియలైజేషన్ తేది నాటికి తదుపరి వడ్డీ మరియు దానిపై ఇతర వ్యయాలు.

ఆస్తి యొక్క వివరణ:

గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ-జిల్లా, వట్టిచెరుకురు మండలం, కామెపాడు గ్రామం, డోర్ నెం.635 &636/ఏ2 వద్దగల ఆస్తి మొత్తం భాగం, ప్రత్తిపాడు సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు తేది.08.07.2022 సమక్షంలో రిజిష్టర్డు నెం.2479/2022 ఆధారంగా షెడ్యూలు ఆస్తిలో పేర్కొనట్లుగా మరింత స్పష్టంగా పేర్కొనబడిన అన్ని ఫిక్సర్లు మరియు ఫిట్టింగులతో 24చ.అ.ల ప్లింత్ ఏరియాలో బాత్రూమ్ మరియు ఎసిసి రూఫ్డ్ లాట్రిన్ మరియు 316-4 చ.అ.ల యొక్క ప్లింత్ ఏరియాలో ఆర్‌సిసి బిల్డింగ్‌తో సైటు యొక్క 57 1/2 చ.గ.ల విస్తీర్ణం మొత్తం మరియు సరిహద్దులు: **తూర్పు:** 3 గజాల వెడల్పు జాయింట్ బజార్ 11-3అ.లు, **దక్షిణం:**నల్లమోతు శ్రీనివాసరావు సైట్ 46అ.లు, **పడమర:**సిర్కార్ డొంక 11-3అ.లు, **ఉత్తరం:** శ్రీ నల్లమోతు శ్రీనివాస రావు మరియు ఇతరుల సైట్ 46అ.లు.

రిజర్వు ధర: రూ.5,27,120/-; ధరావత్తు: రూ.52,712/-; బిడ్ పెంపుదల: రూ.10,000/-

వేలం తేది& సమయం: 06-12-2023, సమయం: మ.12.00గం.ల నుండి మ.01.00 గంట వరకు.
అమ్మకం ముగిసేవరకు ఒకవేళ బిడ్ కొనసాగితే ప్రతిబిడ్‌కు ఐదు నిమిషాల అపరిమిత పొడగింపుతో

(2) రుణగ్రహీత పేరు: శ్రీ రాజేష్ గుంటుపల్లి తండ్రి శ్రీ జి.వెంకటేశ్వర్లు, సహ-రుణగ్రహీత: శ్రీమతి నాగ శిరీష గుంటుపల్లి, భర్త జి.రాజేష్, ఇరువురి నివాసం: డోర్ నెం: 6-37, బండారుపల్లి, పొన్నెకల్లు, గుంటూరు-522018.

రుణ ఖాతా నెం.లు గృహ రుణం- LNGUN00618-190000570 — **డిమాండ్ నోటీసు తేదీ: 14-09-2021**
హోమ్ లోన్ -టాప్-అప్ -LNGUN00718-190000720

బాకీపడిన మొత్తం: 08.09.2021 నాటికి **రూ.59,71,264/- (రూపాయలు యాభైతొమ్మిది లక్షల డెబ్బైఒకవేల రెండువందల అరవైనాలుగు మాత్రమే)** వడ్డీ + వ్యయాలు మొ॥న వాటితో

ఆస్తి యొక్క వివరణ:

బండారుపల్లి గ్రామం, బండారుపల్లి గ్రామపంచాయతీ ఏరియా, తాడికొండ మండలం, గుంటూరు జిల్లా, నల్లపాడు ఎస్ఆర్ఓ వద్దగల డోర్ నెం.453తో 186 చ.గ.లు లేదా 155.51చ.మీ.ల విస్తీర్ణపు జి+2 విస్తీర్ణంతో ఆర్‌సిసి బిల్డింగ్ మరియు స్థలం మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** దారి సైటు, **దక్షిణం:** గుంటుపల్లి కోటేశ్వర రావు ఆస్తి, **పడమర:** ముప్పల శ్రీనివాస రావు ఆస్తి, **ఉత్తరం:** గుంటుపల్లి బాబురావు ఆస్తి.

రిజర్వు ధర: రూ.45,28,800/-; ధరావత్తు: రూ.4,52,880/-; బిడ్ పెంపుదల: రూ.10,000/-

వేలం తేది& సమయం: 06-12-2023, సమయం: మ.01.00గం.ల నుండి మ.02.00గం.ల వరకు.
అమ్మకం ముగిసేవరకు ఒకవేళ బిడ్ కొనసాగితే ప్రతిబిడ్‌కు ఐదు నిమిషాల అపరిమిత పొడగింపుతో

ఏదేని స్పష్టీకరణలకు దయచేసి సంప్రదించండి:	శ్రీ. బల్ల కరుణాకర్ రెడ్డి, మొబైల్ నెం.**7995545355**, శ్రీ.వై.విజయ భాస్కర్‌రెడ్డి, ఫోన్ నెం.**9703051555**.

కెవైసి పత్రాలతోపాటుగా ధరావత్తుతో బిడ్ దరఖాస్తులను దాఖలుకు చివరి తేదీ: **05.12.2023 సా.04.00గం.ల** వరకు
ముందస్తు అనుమతితో ఏదేని పనిరోజున ఆస్తులను తేదీ: **25.11.2023న సా.5.00గం.ల** వరకు లేదా ముందుగా తనిఖీ చేసుకోవచ్చు

91	గ్రామ కంఠం	---	3-116	పండ వెంకటేష్ తండ్రి కన్నయ్య	పుంజ	పండా లక్ష్మి దేవి	దారి	కణితి బొజ్జి	కణితి కళావతి	ఏసి పీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , మరుగు దొడ్డి , పశువుల పాక	మామిడి -1, జామ చెట్టు -1
92	గ్రామ కంఠం	---	5-3	కణితి బొజ్జి తండ్రి వీరయ్య	పుంజ	దారి	బందం పండు	పద్దం రంగమ్మ	సి.సి. రోడ్డు	ఏసి పీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , ఏసి పీట్ వంట షెడ్ , నీటి తొట్టి కూడిన సిమెంట్ ఫ్లోరింగ్ , మరుగు దొడ్డి	వేప-1, కరివేపాకు -1, సీతా ఫలం -1
93	గ్రామ కంఠం	---	3-122	కుంజ భీముడు తండ్రి చిన్నయ్య	పుంజ	మెయిన్ రోడ్డు	దారి	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు పశువుల పాక	జామ-1, చింత-1, మామిడి -2
94	గ్రామ కంఠం	---	3-119	పండ మల్లమ్మ తండ్రి రాముడు	పుంజ	దారి	సోడే ధర్మయ్య	దారి	దారి	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	మామిడి -2, గనుగా -1, జామ-1, కొబ్బరి -1, అరటి -10
95	గ్రామ కంఠం	---	3-113	వూకే జోగయ్య తండ్రి కన్నయ్య	పుంజ	దేవాలయం	బంధం కన్నయ్య	ఖాళీ స్థలం	బంధం రాము	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	వేప చెట్టు , మామిడి , నేరెడు , చింత చెట్టు
96	గ్రామ కంఠం	---	3-123	బంధం చంద్రయ్య తండ్రి బజారు	పుంజ	పండా చిట్టమ్మ	కణితి రమేష్	సోడే ధర్మయ్య	పద్దమ్ రంగమ్మ	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	---
97	గ్రామ కంఠం	---	3-123	బంధం రాము తండ్రి చంద్రయ్య	పుంజ	దారి	బందం కన్నయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	సీతా ఫలం -1, గనుగా -1
98	గ్రామ కంఠం	---	3-124	బంధం కన్నయ్య తండ్రి చంద్రయ్య	పుంజ	బందం రాము	ఖాళీ స్తలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , వంట పాక , ఫుడ్ స్టోరేజ్ రూమ్	అరటి -1
99	గ్రామ కంఠం	---	3-118	సోడే ధర్మయ్య తండ్రి పాపయ్య	పుంజ	పండా విస్సు	ఖాళీ స్తలం	దారి	బందం చంద్రయ్య	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు వంట పాక , ఫుడ్ స్టోరేజ్ రూమ్ , తాటాకు పశువుల పాక	కొబ్బరి , జామ-1, మామిడి -2, నిమ్మ -1, అరటి -10
100	గ్రామ కంఠం	---	3-125	కరటం వెంకటేష్ తండ్రి బుచ్చయ్య	పుంజ	పండా సుబ్బమ్మ	కాకా జోగమ్మ	గట్టు	దారి	ఏసి పీట్ హౌస్	అరటి -1, బొప్పాయి -1, కొబ్బరి -1, మామిడి -2
101	గ్రామ కంఠం	---	3-126	కెరం భీమయ్య తండ్రి కన్నయ్య	పుంజ	కోర్స వెంకటేష్	పండా సత్యవతి	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	నిమ్మ -1, తాడి -3
102	గ్రామ కంఠం	---	3-126	కెరం రామకృష్ణ తండ్రి భీమయ్య	పుంజ	పూసెం పిచ్చమ్మా	పండా శ్రీరాములు	ఖాళీ స్థలం	కారం సిరియ్య	తాటాకు ఇల్లు	---
103	గ్రామ కంఠం	---	3-127	పండ సత్యవతి భర్త కన్నయ్య	పుంజ	కారం భీమయ్య	ఖాళీ స్తలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , మరుగు దొడ్డి	మామిడి -2, కొబ్బరి -1, తాడి -2, నిమ్మ-1
104	గ్రామ కంఠం	---	4-29	చిచ్చడి కన్నయ్య తండ్రి ముత్యాలు	పుంజ	ఖాళీ స్తలం	బండ మరియ్య	గట్టు	దారి	తాటాకు ఇల్లు	---
105	గ్రామ కంఠం	---	3-28	కరటం భద్రమ్మ భర్త లింగయ్య	పుంజ	ఖాళీ స్తలం	సోడే బుల్లెమ్మ	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు వంట పాక , మరుగు దొడ్డి	మామిడి -3, నిమ్మ -1, పనస-1, కొబ్బరి-1, అరటి -5, తాడి -6, జామ-1
106	గ్రామ కంఠం	---	3-27	కరటం ప్రకాష్ తండ్రి లింగయ్య	పుంజ	కణితి రమేష్	ధర్మాల నాగు	పొలం	దారి	తాటాకు ఇల్లు , వంట పాక , పశువుల పాక	జామ-1
107	గ్రామ కంఠం	---	3-25	సోడే బుల్లెమ్మ భర్త మల్లయ్య	పుంజ	కారటం భిమమ్మ	ఖాళీ స్తలం	దారి	ధర్మాల బాలకృష్ణ	ఏసి పీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్	సీతా ఫలం-4, మామిడి -3, అరటి -3, కొబ్బరి -1, వేప -1
108	గ్రామ కంఠం	---	3-26	ధర్మల వెంకమ్మ భర్త కన్నయ్య	పుంజ	సోడే బుల్లమ్మ	ఖాళీ స్తలం	దారి	ధర్మాల బాలకృష్ణ	తాటాకు ఇల్లు	మామిడి -2, వేప -1
109	గ్రామ కంఠం	---	3-29	ధర్మల లక్ష్మయ్య తండ్రి కన్నయ్య	పుంజ	ధర్మాల పండు	పొలం	పొలం	రోడ్డు	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి , పశువుల పాక , కోళ్ళ పాక	జీడి మామిడి -2, వేప-2, గనుగా -1, తాడి -30, జామ-3, సీతా ఫలం -1
110	గ్రామ కంఠం	---	3-30	ధర్మల పండు తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్తలం	ధర్మాల లక్ష్మయ్య	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు	జానా-2, గనుగా -1, పనస-1
111	గ్రామ కంఠం	---	4-62	ధర్మల బాలకృష్ణ తండ్రి లక్ష్మయ్య	పుంజ	ఖాళీ స్తలం	ధరముల రమేష్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	పెంకిటిల్లు , ఏసి పీట్ షెడ్ , మరుగు దొడ్డి , తాటాకు పైకప్పు పశువుల పాక	మామిడి -1, తాడి -2, నేరెడు -1
112	గ్రామ కంఠం	---	3-22	ధర్మల రమేష్ తండ్రి గంగులు	పుంజ	ధరముల బాలకృష్ణ	ధరముల పుల్లమ్మ	దారి	ఖాళీ స్థలం	తాటాకు పైకప్పు ఇల్లు , సిసి ఫ్లోరింగ్ , మరుగు దొడ్డి	జామ , సపోటా , బాదం-1, మామిడి-1, నేరెడు , తాడి -2
113	గ్రామ కంఠం	---	3-21	ధర్మల బుల్లెమ్మ భర్త గంగులు	పుంజ	ధర్మల రమేష్	దారి	దారి	పూసే ముత్యాలు	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు	సీతా ఫలం , మామిడి-1
114	గ్రామ కంఠం	---	4-9	వూకే ముత్యాలు తండ్రి బొజ్జి	పుంజ	ఖాళీ స్తలం	దారి	ధర్మల బుల్లమ్మ	ఖాళీ స్థలం	ఏసి పీట్ షెడ్ , తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి , తాటాకు మేకల పాక , తాటాకు పశువుల పాక	జామ , పనస, అరటి-4
115	గ్రామ కంఠం	---	3-20	కరటం లక్ష్మి భర్త లక్ష్మయ్య	పుంజ	రోడ్డు	తండా బాల కృష్ణ	దారి	రోడ్డు	ఏసి పీట్ హౌస్ , వంట పాక , మరుగు దొడ్డి	జామ-2, తాడి -1
116	గ్రామ కంఠం	---	3\18	తొండ సీతయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	తండం బాల కృష్ణ	దారి	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు , మేకల పాక , మరుగు దొడ్డి	---
117	గ్రామ కంఠం	---	3\19	తొండ బాలకృష్ణ తండ్రి సీతయ్య	పుంజ	కారటం లక్ష్మి	తండా సీతయ్య	ఖాళీ స్థలం	రోడ్డు	తాటాకు ఇల్లు , వంట పాక	మామిడి-2, నిమ్మ , బత్తాయి -1
118	గ్రామ కంఠం	---	3-8	పూసేం శంకురమ్మ తండ్రి వెంకయ్య	పుంజ	దారి	ధరముల వెంకటేష్	దర్మాల వెంకటేష్	ధర్మల రాజులు	తాటాకు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు వంట పాక , మరుగు దొడ్డి	సీతా ఫలం -2, అంజీర్ -1
119	గ్రామ కంఠం	---	3-17	ధర్మల నాగులు తండ్రి జోగయ్య	పుంజ	కారటం ప్రకాష్	మదివి దుర్గారావు	పొలం	దారి	ఏసి పీట్ హౌస్ , వంట పాక , పశువుల పాక మరుగు దొడ్డి	బొప్పాయి -2, మామిడి -1
120	గ్రామ కంఠం	---	3-16	మడివి దుర్గారావు తండ్రి రాజులు	పుంజ	ధరముల నాగు	పొలం	పొలం	దారి	ఏసి పీట్ ఇల్లు , వంట పాక , మరుగు దొడ్డి	సపోటా -2, మామిడి -1, నిమ్మ-1, బొప్పాయి -2, జామ-1
121	గ్రామ కంఠం	---	4-26	సవలం ముత్యాలు తండ్రి సిరియప్ప	పుంజ	ఖాళీ స్తలం	తండా లక్ష్మయ్య	దారి	పూసేం జోగారావు	ఏసి పీట్ ఇల్లు , మరుగు దొడ్డి , వంట పాక	మామిడి -1
122	గ్రామ కంఠం	---	4-97/1	సవలం లింగయ్య తండ్రి చిన్నబి	పుంజ	ధరముల రాజులు	ఊకే రాజులు	సవలం చిన్నక్క	ఖాళీ స్థలం	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , వంట పాక , మరుగు దొడ్డి	జామ-1, సీతా ఫలం , మామిడి-3, అరటి -6
123	గ్రామ కంఠం	---	3-15	తొండ లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	సవళం ముత్యాలు	సవళం కోటేశ్వరరావు	పొలం	ధర్మాల వెంకటేష్	తాటాకు ఇల్లు , మేక పాక , మరుగు దొడ్డి	సీతా ఫలం -1, మామిడి -1, అరటి-3, తాడి-9
124	గ్రామ కంఠం	---	3-9	ధర్మల వెంకటేశ్వరరావు తండ్రి లక్ష్మయ్య	పుంజ	పూసెం సంకురమ్మ	సవళం చిన్నక్క	తొండం లక్ష్మయ్య	ధర్మాల రాజులు	ఏసి పీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు , మరుగు దొడ్డి , తాటాకు మేకల పాక , తాటాకు పైకప్పు వంట పాక , సిసి ఫ్లోరింగ్ తో కూడిన నీటి తొట్టి	మామిడి -2, జామ-2
125	గ్రామ కంఠం	---	4-18	సవలం చిన్నక్క భర్త బుచ్చయ్య	పుంజ	ధరముల వెంకేష్	పూసెం రామారావు	సవలం సీత	సవలం లింగయ్య	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , సిసి ఫ్లోరింగ్ , తాటాకు పైకప్పు పశువులపాక	సీతా ఫలం -4
126	గ్రామ కంఠం	---	4-19	సవలం సీత D/o బుచ్చయ్య	పుంజ	పండా లక్ష్మయ్య	సవళం కోటేశ్వరరావు	ఖాళీ స్థలం	సవలం చిన్నక్క	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , మరుగు దొడ్డి	చింత చెట్టు -1, రేగు చెట్టు -1
127	గ్రామ కంఠం	---	4-20	సవలం కోటేశ్వరరావు తండ్రి బుచ్చయ్య	పుంజ	సవళం సీత	కాలి స్తలం	ఖాళీ స్థలం	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు మట్టి గోడలు , తాటాకు పైకప్పు వంట పాక	సపోటా -2, కొబ్బరి -2, అరటి -3, గనుగా-1
128	గ్రామ కంఠం	---	3-11	పూసేం రామారావు తండ్రి వెంకయ్య	పుంజ	స్వల చిన్నక్క	కాలి స్తలం	దారి	ఉకే రాజులు	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు పైకప్పు పశువుల పాక , మరుగు దొడ్డి	మామిడి -1
129	గ్రామ కంఠం	---	3-1	వూకే రాజులు తండ్రి బోడి	పుంజ	సవళం లింగయ్య	కాలి స్తలం	సవలం బుచ్చమ్మ	ఖాళీ స్థలం	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , తాటాకు పైకప్పు పశువుల పాక , తాటాకు పైకప్పు మేకల పాక , మరుగు దొడ్డి	జామ-1, మామిడి-1, చింత-1
130	గ్రామ కంఠం	---	3-4	వూకే చిన్నక్క భర్త బొజ్జి	పుంజ	దరువుల భద్రమ్మ	కాలి స్తలం	సవలం లింగయ్య	దారి	తాటాకు ఇల్లు , మరుగు దొడ్డి	---
131	గ్రామ కంఠం	---	3-5	ధర్మల జోగయ్య తండ్రి వెంకయ్య	పుంజ	దారి	సవళం శ్రీరాములు	దరువుల రాజులు	దారి	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , మరుగు దొడ్డి	జామ-1
132	గ్రామ కంఠం	---	3-3	ధర్మల రాజులు తండ్రి జోగయ్య	పుంజ	దారి	సవళం లింగయ్య	పునెం సంకురమ్మ	దర్వులు భద్రమ్మ	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు , మరుగు దొడ్డి	జామ-1, సీతా ఫలం -6, నిమ్మ-1
133	గ్రామ కంఠం	---	3-6	పండ మల్లయ్య తండ్రి ముక్కయ్య	పుంజ	దారి	ధరముల భద్రమ్మ	ధర్మల రాజులు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
134	గ్రామ కంఠం	---	3-7	పండ పంతులు తండ్రి మల్లయ్య	పుంజ	పూనం కిట్టయ్య	దారి	దారి	ఖాళీ స్థలం	తాటాకు పైకప్పు ఇల్లు , వెదురు గోడలు	అరటి-3, బొప్పాయి -1
135	గ్రామ కంఠం	---	3-7	పండ బాలరాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కాకా జోగమ్మ	సోడే రాంబాబు	గట్టు	దారి	తాటాకు ఇల్లు	---
136	గ్రామ కంఠం	---	3-13	పూసేం కిట్టయ్య తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళి స్తలం	పండా పంతులు	దారి	ఖాళీ స్థలం	ఏసి పీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , తాటాకు ఇల్లు	కొబ్బరి -1
137	గ్రామ కంఠం	---	3-88	కణితి వెంకయ్య తండ్రి నాగులు	పుంజ	కణితి నాగులు	కుంజ ముత్యాలు	దారి	రోడ్డు	ఏసి పీట్ షెడ్ , బాత్ రూమ్	బొబ్బాయి -1, మామిడి-2, నిమ్మ-1
138	గ్రామ కంఠం	---	3-108	పండా సురేష్ తండ్రి మల్లయ్య	పుంజ	కణితి దీపికా	పూసేమ్ పిచ్చమ్మ	దారి	దారి	తాటాకు ఇల్లు , వెదురు మెట్ వాల్స్ , బాత్ రూమ్	వేప . చింత , సీతా ఫలం , ఎర్ర చందనం

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళవందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

తెల్లబంగారం కొనుగోలు ఓ నాటకం

- ప్రకటనలకే పరిమితమైన పత్తి మద్దతు ధర
- అమ్మకాలైన తర్వాత మొక్కుబడిగా సిసిఐ కేంద్రం
- జిన్నింగ్ మిల్లుకే తరలించాలని ఆదేశాలు

ప్రజాశక్తి - సాలూరు

తెల్ల బంగారం కొనుగోలుపై ప్రభుత్వం తీరు చూసి రైతులు తెల్లబోతున్నారు. పత్తి కొనుగోలు ప్రభుత్వం నాటకమని రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఊరు కాలిపోయిన తర్వాత నుయ్యి తవ్విన చందంగా రైతులు పత్తి పంటను ప్రయివేటు వ్యాపారులకు అమ్మేసిన ప్రభుత్వం ఇప్పుడు మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. సెప్టెంబరులో రైతులు పత్తి ఏరివేత మొదలు పెట్టారు. అదే నెలలో అమ్మకాలు ప్రారంభిస్తారు. కానీ ప్రభుత్వం నవంబర్ మధ్యలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించింది. గడచిన రెండు నెలల్లో దిగుబడైన పత్తిని రైతులు ప్రయివేటు వ్యాపారులకు విక్రయించారు. క్వింటాల్ పత్తిని వ్యాపారులు రూ.6వేలు నుంచి రూ.6500 వరకు కొనుగోలు చేస్తున్నారు. రకరకాల నాణ్యతా ప్రమాణాలు సాకుగా చూపించి ప్రయివేటు వ్యాపారులు ఇప్పటికే 70 శాతం ప్రత్తిని కొనుగోలు చేశారు.

ప్రకటనలకే పరిమితమైన మద్దతు ధర

పత్తి కొనుగోలు విషయంలో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ప్రకటనలకే పరిమితమైంది. క్వింటాల్ పత్తి రూ.7020కు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. కానీ ఈ ధరకు ఎక్కడా కొనుగోలు చేసిన దాఖలాల్లేవు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర గురించి రైతులకు తెలిసే లోపలే వ్యాపారులు కొనుగోలు చేపట్టారు. పాచిపెంట మండలంలో 2600 ఎకరాల్లో, సాలూరు మండలంలో 1200 ఎకరాల్లో, మక్కువ మండలంలో 600ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. మన్యంలో ఎక్కువ విస్తీర్ణంలో ఈ ప్రాంతంలోనే పత్తి సాగవుతోంది.

మొక్కుబడిగా కొనుగోలు కేంద్రం

పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొద్ది రోజుల క్రితం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏటా ఇక్కడ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. కొనుగోలు మాత్రం అంతంత మాత్రంగానే ఉంటోంది. ప్రతి ఏటా ఆలస్యంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడంతో రైతులు ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో మద్దతు ధర అందని ద్రాక్షలా తయారైంది. గతంలో ఎఎంసిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే పత్తిని కొనే పరిస్థితి ఉండేది. అయితే ఈ ఏడాది రామభద్రపురం మండలంలోని బూశాయివలస వద్ద ఉన్న జిన్నింగ్ మిల్లుకే తరలించాలని చెపుతున్నారు. రైతులకు రవాణా ఖర్చులు చెల్లిస్తామని మార్కెటింగ్ శాఖ అధికారులు తెలిపారు. మన్యం జిల్లాలో భామిని, సాలూరు, విజయనగరం జిల్లా రాజాంలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే అక్కడ కొనుగోళ్లు మాత్రం జరగవు. రెండు జిల్లాల నుండి రైతులు రామభద్రపరం మండలంలోని జిన్నింగ్ మిల్లుకే తరలించాల్సి వుంటుంది. ఇంతవరకు ఎక్కడ కొనుగోలు కేంద్రం వుంటే అక్కడేకొనే పరిస్థితి వుండేది. ప్రయివేటు జిన్నింగ్ మిల్లుకు తరలించాలని కోరడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

జెఎన్‌టియు సాంస్కృతిక సంబరం

ప్రారంభించిన జెఎన్‌టియు విసి, ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శనలు

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం జెఎన్‌టియులో సాంస్కృతిక సంబరం శుక్రవారం నాడు అట్టహాసంగా ప్రారంభం అయ్యింది. ఆర్ట్స్, కల్చరల్ ఫెస్ట్-2023(ఉత్సవ్) పేరుతో నిర్వహిస్తున్న ఈకార్యక్రమాన్ని విసి రంగజనార్ధన ప్రారంభించారు. ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం జరగనుంది. విద్యార్థులు డ్యాన్సులు, పాటలు, మిమిక్రీ, ప్యాషన్‌షో, సాంస్కతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను ఆహుతలను కట్టిపడేశాయి. జెఎన్‌టియు పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల, జెఎన్‌టియు కలికిరి ఇంజనీరింగ్ కళాశాల, ఎంబీఎ విభాగం, ఓటీపీఆర్ఐ కళాశాలల నుంచి 550 మంది విద్యార్థులు ఈ ప్రదర్శనలో పాల్గొననున్నారు.

సరికొత్త ఆలోచనలకు నాందిపలకాలి
జెఎన్‌టియు విసి రంగజనార్ధన

విద్యార్థులు కొత్త కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలకు నాంది పలకాలని విసి రంగజనార్ధన్ పిలుపునిచ్చారు. విద్యార్థులు వారికి ఇష్టమైన రంగాన్ని ఎంచుకుని జీవితంలో స్థిరపడాలని సూచించారు.ఐ రిజిస్ట్రార్ సి.శశిధర్ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం కలిగి ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు పాల్గొని వారిలో ఉన్న నైపుణ్యతను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్‌వి.సత్యనారాయణ, కన్వీనర్ డాక్టర్ జి.మమత, కో కన్వీనర్లు డాక్టర్ ఎం.అంకారావు, డాక్టర్ అరుణ, వైస్ ప్రిన్సిపాల్ ఇ.అరుణ కాంతి, యూనివర్సిటీ డైరెక్టర్లు ఇ.కేశవ రెడ్డి, పి.సుజాత, ఆర్.కిరణ్మయి, పద్మ సువర్ణ, విబి.చిత్ర పాల్గొన్నారు.

21న పులికాట్ పనులకు సిఎం శంకుస్థాపన

జగన్ పర్యటనపై పెద్దిరెడ్డి సమీక్ష

ప్రజాశక్తి - తడ

ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం పురస్కరించుకుని ఈనెల 21న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సూళ్లూరుపేటలో పర్యటించనున్నారు. పులికాట్ సరస్సు ముఖద్వారాలు పూడికతీసే పనులకు సిఎం శంకుస్థాపన చేయనున్నారు. అలాగే కాళంగి నదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. సిఎం పర్యటన నేపథ్యంలో రాష్ట్ర అటవీ, విద్యుత్ శాఖా మంత్రి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎంఎల్‌ఎలు కిలివేటి సంజీవయ్య, ఆదిమూలం, ఎంపి గురుమూర్తి పాల్గొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. హెలిప్యాడ్ కొరకు అపాచీ సమీపంలోని స్థలాన్ని పరివీలించారు. స్థానిక టివిఆర్‌ఆర్ కల్యాణ మండపంలో అధికారులతో సమీక్ష జరిగింది.

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

బస్‌స్టేషన్ ఏరియా బ్రాంచి, న్యూ బస్టాండ్ దగ్గర, మార్కెట్ యార్డ్ ప్రక్కన, సత్తెనపల్లి-522403, ఫోన్: 08641-234888

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు **ది.28.11.2023, మంగళవారం, సా॥ 4-00 గం॥లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకోబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.28.11.2023, మధ్యాహ్నం 2-00 గం॥లకు లోపు తమ గుర్తింపు కార్డును చూపి రూ.5000/-** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

క్ర. సం.	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	స్థూల బరువు గ్రాముల్లో
1	192930100206434	**చాట్రగడ్డ సుబ్బారావు, తండ్రి: నాగేశ్వరరావు,** 5-10-14/2, నాగార్జున నగర్, ఆక్వా ఫ్రెష్ వాటర్ ప్లాంట్ దగ్గర, సత్తెనపల్లి-522403	**18.5** గ్రాములు
2	664806540009782	**కోనూరు లక్ష్మీ ప్రత్యూష,** డి.నెం.5-6-18, నాగార్జున నగర్ కాలనీ, టంగుటూరి ప్రకాశం పంతులు రోడ్డు, సత్తెనపల్లి-522403	**51.4** గ్రాములు

తేది: 17.11.2023, ప్రదేశం: సత్తెనపల్లి సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS ✦ DEPOSITS Translating Dreams into Reality

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119

Email: vijaywada@canfinhomes.com. CIN:L85110KA1987PLC008699

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం. 54 యొక్క 2002) లోని సెక్షన్ 13 (2) క్రింద

డిమాండ్ నోటీసు

వీరికి, **1) శ్రీ దినకర్ మల్లాప్రగడ,** ఫ్లాట్ నెం. ఎస్-1, రెండవ అంతస్తు, ఓం సాయి రెసిడెన్సీ, నేతాజీనగర్, గొల్లపూడి, విజయవాడ. **2) శ్రీమతి మల్లాప్రగడ శివ దుర్గా భవానీ,** ఫ్లాట్ నెం. ఎస్-1, రెండవ అంతస్తు, ఓం సాయి రెసిడెన్సీ, నేతాజీనగర్, గొల్లపూడి, విజయవాడ.

మీరు అనగా నెం. 1 మరియు 2 గారితో కలిసి మా శాఖనుండి హౌసింగ్ రుణాలను దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి శ్రీమతి మల్లాప్రగడ శివ దుర్గా భవానీ వారు **రూ. 23,34,521/-** (అక్షరాలా ఇరవై మూడు లక్షల ముప్ఫై నాలుగు వేల ఐదు వందల ఇరవై ఒక్క రూపాయి మాత్రమే) బకాయి అయినవారు ది. 01/11/2023 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించ వలసియున్నది.

తనఖా ఆస్తి యొక్క వివరములు:

కృష్ణా జిల్లా, విజయవాడ, ఇబ్రహీంపట్నం మండలం, గొల్లపూడి గ్రామం, ఆర్.ఎస్.నెం. 561 వద్ద మొత్తం విస్తీర్ణం 159 చ॥గ॥లలో అవిభక్త వాటా 15 చ॥గ॥లలో ప్లింత్ ఏరియా 500 చ॥అ॥లు, కామన్ ఏరియా 150 చ॥గ॥లు మరియు టూ వీలర్ పార్కింగ్ ఏరియా 30 చ॥అ॥లతో ఓం సాయి రెసిడెన్సీ నందు రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎస్-1కి చెందిన నివాస ఫ్లాట్. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్ మరియు మెట్లు, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము, **స్థలమునకు హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 29, **పడమర :** 33 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 20, **దక్షిణం :** ఇతరులకు చెందిన ఆస్తి.

పైన తెలిపిన సదరు యాక్టు ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ద్వారా ఈ నోటీసులు అతికింపచేసినారు. మీలో నెం. 1& 2 లను SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించ డమైనది. అయినప్పటికీ సదరు ఆమోదించబడిన నిబంధనలను ఉల్లంఘించినందున మీ ఖాతాను ఎన్‌హెచ్‌బి సూచనలను అనుసరించి **తేది : 29-10-2023 న నిరర్ధక ఆస్తులుగా** వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును ది. 01-11-2023 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకొనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత / హామీదారులు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.

తేది : 17-11-2023, ప్రదేశం : విజయవాడ **సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత ప్రభుత్వ రంగ సంస్థ

తాడిగడప బ్రాంచి (11931) : పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఎ.పి. - 521137

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)

(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీమతి పాకాలపాటి హవీల, భర్త : షేక్ జాని బాషా, డి.నెం. 1-4-285/3, 1వ అంతస్తు, మసీదు దగ్గర, ఆర్‌టిసి వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం, విధ్యాధరపురం, విజయవాడ - 520012. **2) శ్రీమతి పాకాలపాటి హవీల,** భర్త : షేక్ జానీ బాషా, ఫ్లాట్ నెం. 306, రెండవ అంతస్తు, అంజన గ్రీన్ పార్క్, దగ్గరి డి.నెం. 3-53, గుంటుపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఇబ్రహీంపట్నం మండలం, కృష్ణా జిల్లా - 521124.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, (యాక్టు 54 యొక్క 2002) ఇకపై SARFAESI చట్టం 8 (6) హెచ్చరిక నోటీసు ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాడిగడప బ్రాంచి వారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-07-2023** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 21-10-2023**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. **రిజర్వు ధర 28,05,000/- (అక్షరాలా ఇరవై ఎనిమిది లక్షల ఐదు వేల రూపాయలు మాత్రమే).**

విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా (బి) పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా (డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 11-07-2023** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

ప్రాథమిక / అదనపు హామీ : షెడ్యూల్ -ఎ : కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ జ్యూరిడిక్షన్, గుంటుపల్లి గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం. 238/1 వద్ద అవిభక్త వాటా 46.07 చ॥గ॥లు లేదా 38.52 చ॥మీ॥ల విస్తీర్ణంతో కలిపి 4767.4 చ॥గ॥లు లేదా 3986.166 చ॥మీ॥ల విస్తీర్ణంలోని మొత్తం స్థలం. **హద్దులు : తూర్పు :** రోడ్డు కొంత పార్టు, పచ్చపట్ల చంద్రశేఖర్ గారి ఆస్తి, **దక్షిణం :** మరుపూడి విశ్వనాధరావు మరియు ఇతరుల ఆస్తి, **పడమర :** మరుపూడి సుదర్శన ఆంజనేయులు & కుమారుల ఆస్తి, **ఉత్తరం :** మరుపూడి అన్నపూర్ణాదేవి మరియు ఇతరుల ఆస్తి.

షెడ్యూల్-బి : పైన తెల్పిన ఆస్తి నందు నిర్మించిన అంజన గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్స్ నందు రెండవ అంతస్తులో ఫ్లింత్ ఏరియా 855 చ॥అ॥లు, కామన్ ఏరియా 144 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 100 చ॥అ॥లతో ఫ్లాట్ నెం. 306కి చెందిన నివాస ఫ్లాట్. **హద్దులు : తూర్పు :** కామన్ కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

తేది : 13-11-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : తాడిగడప యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రైతుపై యోగి సర్కారు కన్నెర్ర

- పంట వ్యర్థాలు కాల్చారనీ రైతులు జైలుకు
- 20 మందిపై కేసులు నమోదు.. రూ. 1 లక్ష జరిమానా వసూలు
- కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమల యజమానులపై కేసులేవి?
- బిజెపి సర్కారు తీరుపై రైతన్నల ఆగ్రహం

లక్నో: యూపీలోని యోగి సర్కారు అక్కడి రైతన్నలపై కఠినంగా వ్యవహరిస్తున్నది. గాలి కాలుష్యానికి కారణమవుతున్నారనే కారణంగా పంట వ్యర్థాలు కాల్చారన్న ఆరోపణలపై పది మంది రైతులను జైలుకు పంపింది. మరో 20 మందిపై కేసులు నమోదు చేసింది. వారి నుంచి రూ. 1 లక్ష వరకు జరిమానా వసూలు చేసింది. మహారాజ్‌గంజ్ అధికారులు రైతులపై తీసుకున్న చర్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రైతులన్నలు యోగి సర్కారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాయు కాలుష్యమనే విషయమే ప్రభుత్వానికి ప్రధాన అంశమైతే.. ఆ కాలుష్యానికి కారణాల్లో ముందు వరుసలో ఉండే పరిశ్రమలపై ప్రభుత్వం చర్యలేవని రైతన్నలు అంటున్నారు. అన్నదాతలపై వేగంగా స్పందించే యోగి సర్కారు.. పరిశ్రమల యజమానుల విషయంలో ఎందుకు పట్టనట్టు వ్యవహరిస్తున్నదని వారు ప్రశ్నిస్తున్నారు.

కాగా, రైతన్నలు పంట వ్యర్థాలను కాల్చకుండా నిరోధించటంలో విఫలమైన ముగ్గురు లేఖపాల్‌లను అధికారులు సస్పెండ్ చేశారు. "పదేపదే అభ్యర్థనలు, అవగాహన కల్పించినప్పటికీ.. రైతులు మహారాజ్‌గంజ్‌లో పంట వ్యర్థాలను తగులబెడుతున్నారు. దీంతో రైతులపై చర్యలు తీసుకున్నాం. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు కనీసం 10 మంది రైతులను అరెస్టు చేశాం. 20 మందికి పైగా కేసు నమోదు చేశాం. శాటిలైట్ చిత్రాలను పర్యవేక్షించడానికీ, రైతులను పర్యవేక్షించడానికి మేము ఒక కమిటీని ఏర్పాటు చేసాము. ఎవరైనా దోషులుగా తేలితే చట్టప్రకారం శిక్షార్హులవుతారు" అని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం) రమేష్ కుమార్ తెలిపారు. మరోవైపు, మహరాజ్‌గంజ్ జిల్లాలో 50 మంది రైతులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారికి రూ. 5 లక్షల జరిమానా విధించినట్టు సమాచారం.

రైతన్నలకు బాసటగా సిపిఐ (ఎంఎల్)

మహరాజ్‌గంజ్‌లోని రైతు అరెస్టులకు వ్యతిరేకంగా సిపిఐ (ఎంఎల్) రైతులను సమీకరించింది. వారికి బాసటగా నిలిచింది. సిపిఐ (ఎంఎల్) సభ్యుడు హరీష్ మాట్లాడుతూ " పంట వ్యర్థాల దహనం విషయంలో అనవసరంగా రైతుల పరువు తీస్తున్నారు. ఈ వ్యర్థాల దహనం 8 శాతం కాలుష్యానికి మాత్రమే కారణమని అందరికీ తెలుసు. మిగిలిన 92 శాతం పరిశ్రమల వల్ల కలుషితమవుతున్నది. రైతులు, పేదలు సులభమైన లక్ష్యం కాబట్టి ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకుంటోంది. ఏ పరిశ్రమపై కానీ, వ్యాపారవేత్తలపై కానీ ఎటువంటి చర్య తీసుకోదు" అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. " పంట వ్యర్థాల దహనం విషయంలో రైతులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో, ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం వరిని కొనుగోలు చేయని వారిపై కూడా వరి సేకరణపై కూడా చర్యలు తీసుకోవాలి. వరికి క్వింటాల్‌కు రూ.2,160 ధర నిర్ణయించగా, క్వింటాల్‌కు రూ.550 నష్టంతో రైతులు రూ.1,600కు విక్రయించాల్సి వస్తున్నది. కానీ దీనిని ఎవరు పట్టించుకుంటారు?" అని ఆయన యోగి సర్కారును ప్రశ్నించారు.

కెసి కెనాల్‌లో ఇద్దరు బాలురు గల్లంతు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కర్నూలు నగరం బుధవారపేటకు చెందిన ఇద్దరు బాలురు కెసి కాలువలో పడి గల్లంతయిన ఘటన శుక్రవారం చోటుచేసుకుందని కర్నూలు మూడో పట్టణ సిఐ డి.మురళీధర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బుధవారపేటకు చెందిన ఇందిరాగాంధీ మెమోరియల్ మున్సిపల్ పాఠశాలలో 9వ తరగతి మాల సాయిచరణ్, 8వ తరగతి పవన్ శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో కర్నూలు నగరంలోని వినాయక ఘాటు సమీపంలో ప్రవహిస్తున్న కెసి కెనాల్‌లోకి ఈతకొట్టేందుకు వెళ్లి గల్లంతయ్యారు. వారికోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టారు.

మహేంద్ర మృతిని రాజకీయం చేయడం తగదు

- హోం మంత్రి తానేటి వనిత

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

కొవ్వూరు రూరల్ మండలం దొమ్మేరులో జరిగిన పరిణామాలపై తనకు ఎలాంటి సంబంధం లేకున్నా కొంతమంది బొంతా మహేంద్ర మరణాన్ని స్వార్ధ రాజకీయాలకు ఉపయోగించుకోవడం అత్యంత బాధాకరమని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. శుక్రవారం ఆమె క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దొమ్మేరు పరిణామాలను సిఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. మహేంద్ర మరణంపై ముఖ్యమంత్రి సిఐడి విచారణకు ఆదేశించారని తెలిపారు. మహేంద్ర మరణంపై తనను నిందించడం చాలా మనస్థాపానికి గురయ్యానని తెలిపారు. మహేంద్ర మరణంలో తాను ఏ విధంగా కారకులు అవుతానని ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోనలేక జనసేన పార్టీ వారు ఇలా కుట్ర చేస్తున్నారన్నారు. నవంబర్ 13న జడ్‌పిటిసి బొంతా వెంకటలక్ష్మి కూడా తనతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారని, ఆమె భర్త నుంచి ఫోన్ వస్తే ఫ్లెక్సీల వివాదంలో అబ్బాయిని పోలీసులు తీసుకెళ్తున్నారని చెప్పారని వివరించారు. వెంటనే తన పిఎతో ఫోన్ చేయించి ఇంటికి పంపించామన్నారు. తర్వాత ఏం జరిగిందో జడ్‌పిటిసి తనకు తెలియజేయలేదన్నారు. మహేంద్ర పాయిజన్ తీసుకున్నారని నాయకుల ద్వారా తెలిసిందన్నారు. బొల్లినేని ఆసుపత్రి డాక్టర్‌కి తాను స్వయంగా ఫోన్ చేసి మెరుగైన వైద్యం అందించాలని మాట్లాడాన్నారు. విజయవాడకు తరలించిన విషయం తెలియదన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే లేనిపోని కల్పితాలతో మాట్లాడటం సరికాదన్నారు. సిఐడి విచారణతో త్వరలోనే నిజాలు అందరికీ తెలుస్తాయన్నారు.

సైన్స్ ఫేర్ ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

రీజినల్ సైన్స్ సెంటర్, తిరుపతి బాలోత్సవం సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైన్స్‌ఫేర్‌ను టిటిడి డిప్యూటీ ఈఈ దేవేందర్ బాబు శుక్రవారం ప్రారంభించారు. స్థానిక సైన్స్ రీజినల్ సెంటర్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సజనాత్మకను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అన్నారు. పిల్లల్లో సైన్స్ పరంగా మరింత నైపుణ్యతను తీసుకొచ్చేందుకు కషి చేయాలని సూచించారు. తిరుపతి బాలోత్సవం కార్యదర్శి మల్లారపు నాగర్జున మాట్లాడుతూ తిరుపతి బాలోత్సవాన్ని రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశామన్నారు. అప్పట్నుంచి అనేక ప్రభుత్వ ప్రైవేట్ తిరుపతి మున్సిపల్ స్కూళ్లలో విద్యార్థులకు అతి దగ్గర బంధువయామని గుర్తు చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు చదువుల్లో తీవ్ర ఒత్తిడి ఉందన్నారు. మానస వికాసం తగ్గుతుందని తెలిపారు. వాటి నుంచి పిల్లల్ని బయటపడేసేందుకు ఆటపాట మాట తదితర కార్యక్రమాల ద్వారా మానసిక ఉల్లాసాన్ని కలిగించాలన్నదే బాలోత్సవం లక్ష్యం అన్నారు. ఇందుకు కషి చేస్తున్న తమకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ సైన్ సెంటర్ నిర్వాహకులకు కతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్లో నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో పెద్ద ఎత్తున బాలోత్సవం నిర్వహిస్తున్నామని, ఇందులో విద్యార్థులు బాలలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బాలోత్సవం అధ్యక్షులు టెంకాయల దామోదరం మాట్లాడుతూ పాఠ్యాంశాల్లో ఉన్న విజ్ఞానాన్ని జీవితానికి అన్వయించుకుని, ప్రతి ఒక్కరూ విజ్ఞానవంతులుగా ఎదిగేందుకు కషి చేయాలన్నారు. శాస్త్రీయతపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, గురువుల పై ఉందని, మూఢనమ్మకాలను పారదోలాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన పలు అంశాలను ప్రదర్శన ఉంచారు. అనంతరం పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ 17, 18 తేదీల్లో రెండు రోజులు పాటు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నెహ్రూ, పలు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నష్టం లెక్కింపులోనూ కోతలే..!

- హెక్టారుకే పరిమితం
- వేరుశనగ, పత్తికి రూ.17 వేలే సాయం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కరువు సహాయం నష్టం అంచనాల్లోనే ప్రభుత్వం కోతలు పెడుతోంది. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబర్:5ను విడుదల చేసింది. దీని ప్రకారం నష్టం అంచనాలు రూపొందించడంలోనే కోతలు పడనున్నాయి. ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన రైతులకు నష్టం అంచనాల్లో కోతలు పడితే పరిహారం ఏ మేరకు వస్తుందన్నది సర్వత్రా ఆందోళన నెలకొంది.

ప్రభుత్వ మార్గదర్శకాలు ఇలా...

ప్రభుత్వమిచ్చిన మార్గదర్శల ప్రకారం చూస్తే రెండు హెక్టార్ల వరకే పరిహారం ఇచ్చేలాగా నిబంధనలు పెట్టారు. అంతకు మించి పంట సాగు చేసిన దానికి పరహారం అందే అవకాశం లేదు. అది కూడా 33 శాతంపైగా పంట నష్టం సంభవించినట్టు భావిస్తేనే పరిహారానికి అధికారులు సిఫారసు చేయాల్సి ఉంటుంది. ఇకపోతే వేరుశనగ, పత్తి పంటలకు హెక్టారుకు రూ.17 వేలు మాత్రమే పరిహారం ఇవ్వాలని నిర్ణయించింది. సాధారణంగా అయితే వేరుశనగ పంట ఒక్క దానికి హెక్టారుకు రూ.60 వేల వరకు ఖర్చు అవుతుంది. కాని ప్రభుత్వం నష్ట పరిహారాన్ని మాత్రం హెక్టారుకు రూ.17 వేలతోనే ఇవ్వాలని నిర్ణయించింది. పత్తి అదే రకంగా హెక్టారుకు రూ.17 వేలతో

లెక్కించనున్నారు. ఇక జొన్న, సజ్జ ఆముదం పంటలకు హెక్టారుకు రూ.8500 మాత్రమే నష్టం అంచనా రూపొందించనున్నారు. కంది, అపరాలు, సోయాబిన్, పొద్దుతిరుగుడు పంటలకు హెక్టారుకు రూ.10 వేలు, మొన్న జొన్న పంటకు రూ.12,500 చొప్పున నష్టాన్ని లెక్కించనున్నారు.

నేటి నుంచి లెక్కింపు ప్రారంభం

పంట నష్టం లెక్కింపు నేటి నుంచి ప్రారంభం కానుంది. కరువు మండలాలు ప్రకటించిన 28 మండలాల్లోనూ ఈ లెక్కింపు ప్రారంభం కానుది. ఈ-పంట నమోదలాగానే నష్టం అంచనాను లెక్కింపు వేస్తారు. ఈ ప్రక్రియ ఈనెల 20వ తేదీ వరకు జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ ఓ ప్రకటనలో తెలిపారు. 21వ తేది నుంచి 25వ తేదీ వరకు సామాజిక తనిఖీ నిమిత్తం ఏదైనా ఫిర్యాదులుంటే స్వీకరిస్తారు. అనంతరం ఈనెల 27వ తేదీన తుది జాబితాను తయారు చేసి జిల్లా వ్యవసాయాధికారికి పంపుతారు. అనంతరం కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తారు.

ఇప్పటికే పంట నూర్పిడి పూర్తి

ఖరీఫ్ పూర్తయి రబీ కాలం మొదలయ్యాక ప్రభుత్వం పంటనష్టం అంచనా లెక్కింపును ప్రారంభిస్తోంది. ఇందులో ఏ మేరకు నష్టం అంచనాలు పక్కాగా వస్తాయన్న సందేహాలూ సర్వత్రా వ్యక్తమవుతున్నాయి ఎందుకంటే జిల్లాలో ప్రధాన పంట అయిన వేరుశనగ నూర్పిడి దాదాపు పూర్తయింది. వేరుశనగ పంట వేసిన పొలాలు ఖాళీగానున్నాయి.

ఈ నేపథ్యంలో ఈ-పంట బుకింగ్ ఏ రకంగా జరుగుతుందన్నది ప్రశ్నార్థకంగానే మారనుంది. కంది, పత్తి తదితర పంటలు వరకు ఉండవచ్చురాని చాలా వరకు పంటలు పూర్తవుతాయి. అనంతపురం జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 9.15 లక్షల ఎకరాలు సాగైంది.2.28 లక్షల ఎకరాల్లో వేరుశనగ సాగైంది. ఈ పంట అక్టోబర్ ఆఖరుకే నూర్పిడి పూర్తయింది. ఇప్పుడు ఈ పంటల నష్టం లెక్కింపు ఏ రకంగా జరుగుతుందన్నది ప్రశ్నార్థకంగా ఉంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/165/2023 | **ఫారం నెం. VII** | **ది.16-11-2023**

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, టేకుపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగము ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్లు తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా ఇల్లు మరియు కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: టేకుపల్లి | **మండలం: వేలేరుపాడు**

వరుస సంఖ్య	రి.సర్వే. నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడము	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	9-30	కొండాక సూర్య ప్రకాష్ రావు తండ్రి వీర భద్రం	పుంజ	ఖాళీ స్థలం	పిట్ల సీతమ్మ	సిసి రోడ్డు	ముర్ల అక్కమ్మ	ఏసి పీట్ షెడ్ విత్ వాల్స్, సిసి ఫ్లోరింగ్, మేకల పాక	బొప్పాయి -1
2	గ్రామ కంఠం	---	9-27	పిట్ల మంగి రెడ్డి తండ్రి కొండ రెడ్డి	పుంజ	దారి	పిట్ల చుక్క రెడ్డి	ఖాళీ స్థలం	పెద్ద లక్ష్మయ్య	ఇరాన్ పీట్ షెడ్, మేకల పాక	---
3	గ్రామ కంఠం	---	9-38	పిట్ల చుక్కారెడ్డి తండ్రి కొండ రెడ్డి	పుంజ	పిట్ల మంగి రెడ్డి	పిట్ల మున్నమ్మ	పిట్ల వెంకట రెడ్డి	పిట్ల చిన్న గాని రెడ్డి	ఏసి పీట్ షెడ్, పశువుల పాక	జామ-1, నారింజ -1, జిలుగు -1, తాడి -5
4	గ్రామ కంఠం	---	9-50	పిట్ల వెంకట రెడ్డి తండ్రి కన్నం రెడ్డి	పుంజ	పిట్ల చుక్కారెడ్డి	పిట్ల మున్నమ్మ	ఖాళీ స్థలం	పిట్ల చుక్క రెడ్డి	తాటాకు ఇల్లు ,మేకల పాక	కొబ్బరి -1, తాడి -3
5	గ్రామ కంఠం	---	3-93	పిట్ల మునమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	పిట్ల వెంకట రెడ్డి	పిట్ల శ్రీరామ్ రెడ్డి	గుట్ట	సోకుల కొండ రెడ్డి	తాటాకు ఇల్లు, మేకల పాక	నిమ్మ-1, తాడి -1, బొప్పాయి -1
6	గ్రామ కంఠం	---	3-29	పిట్ల రామిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	పిట్ల మునమ్మ	సోకుల మంగి రెడ్డి	గుట్ట	వెన్నెల కన్నం రెడ్డి	తాటాకు ఇల్లు, మేకల పాక	బొప్పాయి
7	గ్రామ కంఠం	---	9-56	వెన్నెల కన్నారెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	సోకుల కొండ రెడ్డి	వెన్నెల పెంటమ్మా	పిట్ల రామ్ రెడ్డి	సోకుల లచ్చి రెడ్డి	తాటాకు ఇల్లు	---
8	గ్రామ కంఠం	---	9-49	సోకోల మంగిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	పిట్ల రామిరెడ్డి	రోడ్డు	గుట్ట	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంట పాక, మేకల పాక	జామ-1
9	గ్రామ కంఠం	---	9-47	చెదల శ్రీరామ్ రెడ్డి తండ్రి పెంట రెడ్డి	పుంజ	సోకుల లచ్చి రెడ్డి	ఖాళీ స్థలం	సోకుల మంగి రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, మేకల పాక	తాడి -1
10	గ్రామ కంఠం	---	9-52	సోకుల లచ్చి రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	పిట్ల సోమ రెడ్డి	చెదల శ్రీరామ్ రెడ్డి	సోకుల కొండ రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, మేకల పాక	---
11	గ్రామ కంఠం	---	9-54	సోకుల కొండా రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	పిట్ల చుక్క రెడ్డి	వెన్నెల కన్నం రెడ్డి	పిట్ల మున్నమ్మ	సోకుల లచ్చి రెడ్డి	తాటాకు ఇల్లు	---
12	గ్రామ కంఠం	---	9-37	పిట్ల చిన గంగి రెడ్డి తండ్రి కన్నం రెడ్డి	పుంజ	పిట్ల పెద్ద లక్ష్మయ్య	సోకుల లచ్చి రెడ్డి	పిట్ల చుక్క రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, వంట పాక, మేకల పాక	---
13	గ్రామ కంఠం	---	9-24	గురుగుంట్ల శ్యామల భర్త పోతి రెడ్డి	పుంజ	అంగన్ వాడి కేంద్రం	పిట్ల పెద్ద లక్ష్మయ్య	పిట్ల మంగి రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	నిమ్మ -1
14	గ్రామ కంఠం	---	9-23	గురుగుంట్ల శ్రీరామ కృష్ణ రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	గురుగుంట్ల బుచ్చి రెడ్డి	దారి	కాలువ	దారి	తాటాకు ఇల్లు	అరటి -6
15	గ్రామ కంఠం	---	9-21	గురుగుంట్ల బుచ్చి రెడ్డి తండ్రి పండా రెడ్డి	పుంజ	గోదావరి	గురుగుంట్ల శ్రీరామ రెడ్డి	కాలువ	దారి	తాటాకు ఇల్లు	కుంకుడు -1
16	గ్రామ కంఠం	---	9-33	పెట్ల రాజారెడ్డి తండ్రి దేవి రెడ్డి	పుంజ	గోదావరి	ఖాళీ స్థలం	దారి	గురుగుంట్ల బజారమ్మ	తాటాకు ఇల్లు	చింత -1
17	గ్రామ కంఠం	---	9-32	చెదల వెంకమ్మ భర్త శ్రీరామ్ రెడ్డి	పుంజ	పేట్ల రాజా రెడ్డి	పేట్ల శ్రీనివాస రెడ్డి	దారి	గురుగుంట్ల బజారమ్మ	తాటాకు ఇల్లు	---
18	గ్రామ కంఠం	---	9-18	పెట్ల శ్రీనివాసరెడ్డి తండ్రి రాజా రెడ్డి	పుంజ	ముర్ల లచ్చమమ్మ	ముర్ల లచ్చి రెడ్డి	పేట్ల బుచ్చమ్మ	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, సిసి ఫ్లోరింగ్	---
19	గ్రామ కంఠం	---	9-36	తెలిపేటి శరభ రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి	పుంజ	సిసి రోడ్డు	కెచ్చాల కన్నమ్మ	సిసి రోడ్డు	ముర్ల బాల కృష్ణ రెడ్డి	తాటాకు ఇల్లు, మేకల పాక	జీలుగు చెట్టు -3
20	గ్రామ కంఠం	---	9-22	గురుగుంట్ల గంగిరెడ్డి తండ్రి పండే రెడ్డి	పుంజ	దారి	దారి	సిసి రోడ్డు	ముర్ల ఇంద్ర రెడ్డి	తాటాకు ఇల్లు పై కప్పు, తడికల గోడలు, మేకల పాక	---
21	గ్రామ కంఠం	---	9-44	మూర్ల శ్రీ రామ్ రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి	పుంజ	కెచ్చాల వెంకయమ్మ	దారి	సిసి రోడ్డు	అందాల బాల రెడ్డి	తాటాకు ఇల్లు, తాటాకు వంట పాక, వెదురు తడికల గోడలు, మేకల పాక	---
22	గ్రామ కంఠం	---	9-51	గురుగుంట్ల నడిపి చిన్న రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	దారి	కెచ్చాల సుబ్బా లక్ష్మి	సిసి రోడ్డు	పేట్ల పోతు రెడ్డి	తాటాకు ఇల్లు మేకల పాక	కుంకుడు -1, నిమ్మ-1
23	గ్రామ కంఠం	---	9-51	కేచల సుబ్బలక్ష్మి భర్త మాధవ రెడ్డి	పుంజ	గురుగుంట్ల చిన్నం రెడ్డి	ఖాళీ స్థలం	సిసి రోడ్డు	పేట్ల పోతు రెడ్డి	ఏసి పీట్ షెడ్, వంట పాక, వెదురు గోడలు, సిసి ఫ్లోరింగ్	---
24	గ్రామ కంఠం	---	9-12	అందాల బుల్లి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి	పుంజ	గురుగుంట్ల ముత్యాలమ్మ	దారి	ముర్ల శ్రీ రాములు రెడ్డి	దారి	తాటాకు ఇల్లు, వంట పాక పశువుల పాక	జిలుగు -2
25	గ్రామ కంఠం	---	9-15	కోపల సరోజినీ భర్త కృష్ణ రెడ్డి	పుంజ	పిట్ల వెంకటేష్	ముర్ల శ్రీ రాములు రెడ్డి	కెచ్చాల వెంకయమ్మ	గురుగుంట్ల ముత్యాలమ్మ	తాటాకు ఇల్లు	---
26	గ్రామ కంఠం	---	9-16	గురుగుంట్ల ముత్యాలమ్మ భర్త మంగి రెడ్డి	పుంజ	పిట్ల వెంకటేష్	అందాల బాల రెడ్డి	కోపల సరోజిని	దారి	తాటాకు ఇల్లు	---
27	గ్రామ కంఠం	---	9-57	పిట్ల వెంకటేశ్వర రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	దారి	గురుగుంట్ల ముత్యాలమ్మ	ముర్ల శ్రీకాంత్ రెడ్డి	దారి	ఏసి పీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు	సేరెడు -2
28	గ్రామ కంఠం	---	9-20	మూర్ల ఇంద్ర రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి	పుంజ	దారి	దారి	గురుగుంట్ల గంగి రెడ్డి	వాటర్ ట్యాంక్	ఏసి పీట్ షెడ్, సిసి ఫ్లోరింగ్, సిమెంట్ గోడలు, మేకల పాక	---
29	గ్రామ కంఠం	---	9-28	గురుగుట్ల చెల్లమ్మ భర్త లచ్చి రెడ్డి	పుంజ	ముర్ల బాల కృష్ణ రెడ్డి	దారి	కెచ్చాల కన్నమ్మ	గురుగుంట్ల సూరపు రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడ	---
30	గ్రామ కంఠం	---	9-48	గురుగుంట్ల సూరపు రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	ముర్ల బాల కృష్ణ రెడ్డి	దారి	గురుగుంట్ల చెల్లెమ్మ	దారి	తాటాకు ఇల్లు, తడికల గోడ	---
31	గ్రామ కంఠం	---	9-17	తెలిపెటి వెంకమ్మ భర్త తాతా రావు రెడ్డి	పుంజ	దారి	గురుగుంట్ల సూరపు రెడ్డి	తెలిపేటి శరభ రెడ్డి	దారి	తాటాకు ఇల్లు, తడికల గోడ	---
32	గ్రామ కంఠం	---	9-14	మూర్ల రామ్మూర్తి రెడ్డి తండ్రి లింగ రెడ్డి	పుంజ	గురుగుంట్ల బజారమ్మ	దారి	పేట్ల శ్రీనివాస రెడ్డి	దారి	ఏసి పీట్, వంట పాక, పశువుల పాక	చింత-1, మామిడి-2
33	గ్రామ కంఠం	---	9-5	గురుగుంట్ల బజరమ్మ భర్త చిన్నం రెడ్డి	పుంజ	గోదావరి	ముర్ల రామ్ మూర్తి రెడ్డి	పేట్ల రాజా రెడ్డి	కాలువ	తాటాకు ఇల్లు	---
34	గ్రామ కంఠం	---	9-25	పెట్ల బుచ్చమ్మ భర్త చట్ట రెడ్డి	పుంజ	పిట్ల వెంకట్ రెడ్డి	పేట్ల చిన్నం రెడ్డి	దారి	పేట్ల శ్రీనివాస రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు, పశువుల పాక	---
35	గ్రామ కంఠం	---	9-26	పెట్ల చిన్నారెడ్డి తండ్రి చట్ట రెడ్డి	పుంజ	పేట్ల బుచ్చమ్మ	దారి	దారి	ముర్ల లచ్చి రెడ్డి	తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల ఇల్లు, మేకల పాక	కొబ్బరి -1
36	గ్రామ కంఠం	---	9\10	పెట్ల పోతి రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి	పుంజ	దారి	ఖలీ స్థలం	కెచ్చాల సుబ్బా లక్ష్మి	దారి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
37	గ్రామ కంఠం	---	9-10	పిట్ల వెంకట రెడ్డి తండ్రి పర్మి రెడ్డి	పుంజ	రచ్చ బండ	పేట్ల బుచ్చమ్మ	దారి	ముర్ల లచ్చమమ్మ	తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల గోడలు, పశువుల పాక	---
38	గ్రామ కంఠం	---	9-11	మూర్ల లచ్చి రెడ్డి తండ్రి ముక్క రెడ్డి	పుంజ	పేట్ల శ్రీనివాస రెడ్డి	ఖాళీ స్థలం	పేట్ల చిన్నం రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, తడికల గోడలు, పశువుల పాక	---
39	గ్రామ కంఠం	---	9-1	పెట్ల శ్రీనివాస రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	చెదల వెంకమ్మ	సిసి రోడ్డు	దారి	ముర్ల రామ్ మూర్తి రెడ్డి	ఇరాన్ పీట్, మేకల పాక, షాప్	---
40	గ్రామ కంఠం	---	9-3	గురుగుంట్ల యర్రమ రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి	పుంజ	ముర్ల మంగి రెడ్డి	దారి	దారి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, వంట పాక, తడికల గోడ, పశువుల పాక	---
41	గ్రామ కంఠం	---	9-46	మూర్ల మంగిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి	పుంజ	దారి	గురుగుంట్ల యర్రం రెడ్డి	దారి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
42	గ్రామ కంఠం	---	9-13	పిట్ల సీతమ్మ భర్త పిండే రెడ్డి	పుంజ	దారి	పిట్ల కన్నం రెడ్డి	సిసి రోడ్డు	పేట్ల కనక రెడ్డి	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు ,వంట పాక, పశువుల పాక	నిమ్మ-1
43	గ్రామ కంఠం	---	5-49	పిట్ల కన్నం రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	పిట్ల సీతమ్మ	దారి	సిసి రోడ్డు	పిట్ల రమేష్ రెడ్డి	తాటాకు ఇల్లు, వంట పాక, పశువుల పాక	---
44	గ్రామ కంఠం	---	9-8	పీట్ల పెద్ద వీరమ్మ భర్త గంగి రెడ్డి	పుంజ	దారి	పేట్ల విజయ కుమారి	సిసి రోడ్డు	పిట్ల సీతా రామి రెడ్డి	తాటాకు ఇల్లు, తడికల గోడలు	జిలుగు -2
45	గ్రామ కంఠం	---	9-40	అందాల వెంకట రెడ్డి తండ్రి పెంట రెడ్డి	పుంజ	పేట్ల విజయ కుమారి	అందాల చిట్టి బాబు	సిసి రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, తడికల గోడలు	---
46	గ్రామ కంఠం	---	9-34	పిట్ల సీతారామి రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	దారి	ఖాళీ స్థలం	పిట్ల వీరమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వంట పాక, తడికల గోడలు	కొబ్బరి చెట్టు-1, మామిడి-1, జామ-1
47	గ్రామ కంఠం	---	9-7	పిట్ల రమేష్ రెడ్డి తండ్రి గంగి రెడ్డి	పుంజ	పేట్ల కనక రెడ్డి	దారి	పిట్ల కన్న రెడ్డి	దారి	తాటాకు ఇల్లు, మేకల పాక	---
48	గ్రామ కంఠం	---	9-42	పేట్ల కనక రెడ్డి తండ్రి రామి రెడ్డి	పుంజ	దారి	పిట్ల రమేష్ రెడ్డి	పిట్ల సీతమ్మ	దారి	తాటాకు ఇల్లు, తడికల గోడలు, వంట పాక, పశువుల పాక	---
49	గ్రామ కంఠం	---	6-45	మూర్ల అక్కమ్మ భర్త రాంబాబు రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	దారి	కొండక సూర్య ప్రకాష్ రావు	దారి	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు ,వంట పాక	---
50	గ్రామ కంఠం	---	9-31	తేలపాటి సూర్య చంద్ర రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి	పుంజ	దారి	ఖాళీ స్థలం	దారి	దారి	తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల గోడలు	కొబ్బరి-1
51	గ్రామ కంఠం	---	9-41	ముర్ల చిన్న వెంకట రెడ్డి తండ్రి పోతూ రెడ్డి	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, పశువుల పాక, పశువుల పాక, తడికల గోడలు	కుంకుడు చెట్టు -1, నిమ్మ-1
52	గ్రామ కంఠం	---	9-9	ముర్ల లక్ష్మమ్మ భర్త వెంకట రెడ్డి	పుంజ	దారి	పేట్ల శ్రీనివాస రెడ్డి	పిట్ల వెంకన్న రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, వంట పాక	---
53	గ్రామ కంఠం	---	9-35	కెచ్చల కన్నమ్మ భర్త తమ్మి రెడ్డి	పుంజ	తెలపాటి శరభా రెడ్డి	గురుగుంట్ల గంగి రెడ్డి	సిసి రోడ్డు	గురుగుంట్ల చెల్లెమ్మ	తాటాకు ఇల్లు	రావి చెట్టు -1
54	గ్రామ కంఠం	---	9-19	కెచ్చెల వెంకాయమ్మ భర్త విశ్వనాథ రెడ్డి	పుంజ	ముర్ల శ్రీకాంత్ రెడ్డి	ముర్ల శ్రీరాములు రెడ్డి	సిసి రోడ్డు	కోపాల సరోజిని	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, పశువుల పాక	---
55	గ్రామ కంఠం	---	---	అంగల్ వాడి కేంద్రం	పుంజ	ఖాళీ స్థలం	గురుగుంట్ల శ్యామల	ఖాళీ స్థలం	సిసి రోడ్డు	ఆర్ సి సి	---
56	గ్రామ కంఠం	---	9-2	పేట్ల విజయ కుమారి భర్త ఓగి రెడ్డి	పుంజ	పిట్ల వీరమ్మ	అందాల వెంకట రెడ్డి	సిసి రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు, తాటాకు వంట గది	---
57	గ్రామ కంఠం	---	5-2	పిట్ల పెద్ద లక్ష్మమ్మ భర్త కొండే రెడ్డి	పుంజ	గురుగుంట్ల శ్యామల	పిట్ల చిన్న గంగి రెడ్డి	పిట్ల మంగి రెడ్డి	సిసి రోడ్డు	తాటాకు ఇల్లు	అరటి -1
58	గ్రామ కంఠం	---		వెన్నెల పెంటమ్మా భర్త దేవి రెడ్డి	పుంజ	వెన్నెల కన్నా రెడ్డి	సోకుల మంగి రెడ్డి	పిట్ల రామ్ రెడ్డి	చెదల శ్రీ రామ్ రెడ్డి	తాటాకు ఇల్లు	---
59	గ్రామ కంఠం	---	5-18	ముర్ల ముత్యాల రెడ్డి తండ్రి సరపు రెడ్డి	పుంజ	దారి	కెచ్చాల వెంకమ్మ	సిసి రోడ్డు	పిట్ల వెంకటేష్ రెడ్డి	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు	----
60	గ్రామ కంఠం	---	5-44	అందాల చిట్టి బాబు తండ్రి వెంకట రెడ్డి	పుంజ	అందాల వెంకట రెడ్డి	ఖాళీ స్థలం	సిసి రోడ్డు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు మెట్ గోడలు	----

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళవందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

పంచాయతీ కార్మికుల భిక్షాటన

ప్రజాశక్తి-తాడిపత్రి రూరల్

పంచాయతీ పారిశుధ్య కార్మికుల పరిస్థితి దయనీయంగా మారింది. నాలుగు నెలలుగా ప్రభుత్వం వేతనాలు ఇవ్వకపోవడంతో కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారడంతో చేసేది లేక భిక్షమెత్తారు. అయినా అటు ప్రభుత్వానికిగానీ, ఇటు అధికారులకుగానీ వేతనాలు చెల్లిద్దామన్న ఆలోచన రాకపోవడం బాధాకరమని కార్మికులు వాపోతున్నారు. మండలంలోని గన్నెవారిపల్లి పంచాయతీలో పని చేస్తున్న 40 మంది పంచాయతీ పారిశుధ్య కార్మికులు వేతనాలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం పంచాయతీ పరిధిలోని కడప రోడ్డులో దుకాణాల వద్ద భిక్షమెత్తి తమ గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ కొన్ని నెలలుగా అప్పులు చేసి కుటుంబాలు పోషించుకున్నామన్నారు. ప్రస్తుతం అప్పులు ఇచ్చే వారు కూడా ఉన్నారన్నారు. చేసేది లేక భిక్షమెత్తుకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి వెంటనే వేతనాలు చెల్లించాలని, లేనిపక్షంలో ఆత్మహత్యలు చేసుకోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్‌మోహన్‌రెడ్డి, హనుమంతురెడ్డి, రామంజి, పంచాయితీ కార్మికులు రాజు, రామకృష్ణ, సంధ్యాబాయి, కుళ్లాయప్ప, అచ్చమ్మభాయి పాల్గొన్నారు.

అర్ధాకలితో అలమటిస్తున్నా పట్టించుకోరా..

- వెళ్లాలనుకుంటే రాజీనామా చేయ్.. బెదిరించకు..
- ఎస్‌ఒపై సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి-శింగనమల

విద్యార్థినులు అర్ధాకలితో అలమటిస్తున్నా పట్టించుకోరా అంటూ సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ఎస్‌ఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం మండల కేంద్రంలోని కెజిబివిని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులు సరిగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. అనంతరం భోజనాన్ని తనిఖీ చేసి నాణ్యతగా లేకపోవడంతో ఈ భోజనాన్ని విద్యార్థినులు ఎలా తింటారని ఎస్‌ఒను ప్రశ్నించారు. అయితే రెగ్యులర్ వర్కర్లు రాలేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత ఆర్‌ఒ వాటర్‌ప్లాంట్‌ను పరిశీలించగా పని చేయకపోవడంతో ఎందుకు పనిచేయలేదని ప్రశ్నించారు. అదేవిధంగా స్టోర్ రూమ్‌ను పరిశీలించగా కూరగాయలు నాణ్యతగా లేకపోవడంతో ఎస్‌ఓను మందలించారు. దీంతో ఎస్‌ఒ స్పందిస్తూ ఇక్కడ సిబ్బంది సమస్య ఉందని, తానే ఉద్యోగానికి రాజీనామా చేయాలని అనుకుంటున్నానని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో.. 'నువ్వు రాజీనామా చేయాలనుకుంటే చెయ్.. ఎందుకు నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నావ్..' అంటూ మండిపడ్డారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలను ఇచ్చారు. మళ్లీ నెల తర్వాత వస్తానని, అప్పటిలోపు లోపాలు సరిదిద్దుకోవాలని ఎస్‌ఒను ఆదేశించారు. అరకొరగా అన్నం పెట్టడంతోపాటు ఎవరైనా నిలదీస్తే టిసి ఇచ్చి పంపుతానని బెదిరింపులకు గురి చేయడం మంచిది కాదన్నారు. అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంలో సమయం అవుతున్నా విద్యార్థులు తరగతి గదుల బయట తిరుగుతుండడాన్ని గమనించి విద్యార్థులను పిలిచి ఎందుకు బయట ఉన్నారని ప్రశ్నించడంతో టీచర్ సెలవు పెట్టిందని సమాదానం ఇచ్చారు. దీంతో హాజరు పట్టికను పరిశీలించి ఎక్కువ మంది సెలవులో ఉండడాన్ని గమనించి అందరికీ ఒకేసారి లీవులు ఎలా ఇస్తారని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఆయన వెంట ఎఎంఒ చంద్రశేఖర్‌రెడ్డి, సీఎమ్‌ఓ వేణుగోపాల్, ఎంఈఓ నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సత్యసాయి జయంతి వేడుకలు

- ఏర్పాట్లు పూర్తి
- ముస్తాబయిన పుట్టపర్తి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

సత్యసాయిబాబా 98వ జయంతి వేడుకలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. అందుకు సంబంధించి సత్యసాయి ట్రస్టు తగిన ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేసింది. శనివారం ఉదయం 9 గంటలకు పట్టణంలోని వేణుగోపాల స్వామి గుడి నుంచి ప్రశాంతి నిలయం ఫస్ట్ గేట్ వరకు రథోత్సవం జరుగుతుంది. రథోత్సవంలో ట్రస్టు సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. సాయంత్రం మన్య అరోరా బందం వారిచే ప్రశాంతి నిలయంలో సంగీత కచేరి ఉంటుంది. 19న అతిథులుగా రాజమాత ప్రమోదదేవి వడియార్ యూనియన్, మంత్రి శోభ కరెంధ్లీలజి పాల్గొంటారు. 20, 21న ప్రముఖ సంగీత కళాకారులచే సంగీత కచేరి ఉంటుంది. 22న 42వ సత్య సాయి యూనివర్సిటీ స్నాతకోత్సవం ఉంటుంది. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము పాల్గొననున్నారు. 23న స్వర్ణ రథోత్సవంలో సత్యసాయి చిత్రపటాన్ని ఉంచి ఊరేగించనున్నారు. సాయంత్రం జోల మహోత్సవం 23వ తేదీన రాత్రికి సత్యసాయి జయంతి వేడుకలు ముగుస్తాయి.

గోల్డ్‌లోన్‌లో గోల్‌మాల్..!

- హిందూపురంలో 'కీర్తన గోల్డ్‌లోన్' మాయ
- రెన్యూవల్ చేసినా బంగారు ఆభరణాలు వేలం
- అన్యాయాన్ని నిరసిస్తూ బాధితుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలోని ధనలక్ష్మి రోడ్డులో ఉన్న కీర్తన గోల్డ్ లోన్‌లో అవసరం కోసం తాకట్టు పెట్టిన బంగారంలో గోల్‌మాల్ జరిగిందని బాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్యాయాన్ని నిరసిస్తూ పట్టణంలో కంసలపేటలో నివాసం ఉంటున్న చిన్న ఆచారి కీర్తన గోల్డ్ లోన్‌కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు యత్నించారు. బాధితుడు తెలిపిన మేరకు ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... చిన్న ఆచారి ఆర్థిక అవసరాల నిమిత్తం తన భార్య బంగారు ఆభరణాలను కీర్తన గోల్డ్ లోన్‌లో తాకట్టుపెట్టి రుణాన్ని తీసుకున్నాడు. ఇందుకు సంబంధించి ప్రతి నెలా సంస్థకు చెల్లించాల్సిన వడ్డీని క్రమంతప్పకుండా చెల్లించాడు. ఈ సంవత్సరం ఏప్రిల్ 8వ తేదీన తన బంధువులకు సంబంధించిన సుమారు రూ.రెండు లక్షలు విలువజేసే బంగారు నగలను కీర్తన గోల్డ్‌లోన్‌లో తాకట్టు పెట్టి రూ.1.16 లక్షలు రుణం తీసుకున్నాడు. దీనికి సంబంధించి ఇదే సంవత్సరం జులై 27వ తేదీన వడ్డీ చెల్లించి, రుణాన్ని రెన్యువల్ చేశాడు. అయినప్పటికీ కీర్తన గోల్డ్ లోన్ కార్యాలయ సిబ్బంది సెప్టెంబర్ 9వ తేదీన అసలు, వడ్డీ మొత్తం రూ.1.42లక్షలు చెల్లించాలని, లేని పక్షంలో బహిరంగ వేలం వేస్తామని నోటీసు పంపారు. నోటీసు తీసుకున్న బాదితుడు కాస్తా గడువు ఇవ్వాలని కార్యాలయ సిబ్బందితో అడిగాడు. ఆ సమయంలో నామమాత్రంగానే నోటీసు ఇచ్చామని, మీ ఆభరణాలు ఎక్కడికీ పోవని చెప్పారు. అసలు, వడ్డీ చెల్లించి తీసుకెళ్లాలని అక్కడ విధులు నిర్వహించే సిబ్బంది చెప్పారు. ఈ నేపథ్యంలో గత నాలుగు రోజులుగా తాకట్టు పెట్టిన నగలను విడిపించుకునేందుకు చిన్నఆచారి కీర్తనగోల్డ్ లోన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడు. నాలుగు రోజులుగా ఎవరూ స్పందించకపోవడంతో గట్టిగా నిలదీశాడు. దీంతో అసలు విషయం బయటకు వచ్చింది. ఇతనితో పాటు హిందూపురం ప్రాంతంలో మరో 144 మందికి చెందిన బంగారు ఆభారణాలను సెప్టంబర్ 30వ తేదీన విజయవాడలో బహిరంగ వేలం వేసినట్లు స్థానిక కార్యాలయంలో విధులు నిర్వహించే మేనేజర్ సౌజన్య తెలియజేసింది. దీంతో చిన్న ఆచారి ఒక్కసారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. తనకు న్యాయం చేయాలంటూ కిరోసిన్‌మీద పోసుకుని కార్యాలయం వద్దనే ఆత్మహత్యకు యత్నించాడు. నిర్ణీత సమయంలోనే వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేసినా, ఎలా వేలం వేస్తారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఆభరణాలు తనకు ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించాడు. వెంటనే సిబ్బంది స్పందించి న్యాయం చేస్తామని, అతన్ని కార్యాలయంలోకి పిలుచుకున్నారు. ఈ విషయం కాస్తా పోలీసులకు తెలవడంతో వారు అక్కడికి చేరుకున్నారు. ఆందోళన చేస్తున్న చిన్న ఆచారికి న్యాయం చేస్తామని, స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో చిన్న ఆచారి స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. గత వారం నుంచి మరికొంత మంది బంగారు ఆభరణాలను విడిపించుకునేందుకు కీర్తన గోల్డ్‌లోన్ చుట్టూ తిరుగుతున్నారు. వీరిలో ఎవరి ఆభరణాలు ఉన్నాయి.. ఎవరివి వేలం వేశారన్న దానిపై ఎవరూ స్పష్టత ఇవ్వడం లేదు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టి వాస్తవాలు బయటకు తేవాలని బాధితులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయము, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

Ref: C1/164/2023 **ఫారం నెం.VII** ది.16-11-2023

(2013వ సంవత్సరం 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పున:స్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 19(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్-25, సబ్ రూల్(1) ననుసరించి)

రూఢీ ప్రకటన

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, తూర్పుమెట్ట గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.15 పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే ఇల్లు మరియు చెట్లు, కట్టడములు, తదితరములను సేకరించవలెనని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013వ సంవత్సరము, 30వ చట్టంలోని 15వ విభాగము ననుసరించి సంబంధిత వ్యక్తుల నుంచి వచ్చిన అభ్యంతరములపై విచారణ జరిపిన పిమ్మట స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు సంతృప్తి చెంది ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఇళ్ళ తదితరములను ప్రజా ప్రయోజనాల నిమిత్తం భూసేకరణ గావించుటకు నిర్ణయించినారు. మరియు భూసేకరణ కోరిన సంస్థ వారు అవసరమగు బడ్జెట్ నిధులను ఆర్థిక సంవత్సరం 2017-18 నకు సమకూర్చినారు. ఈ క్రింది రూఢీ ప్రకటన 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి చేయబడినది.

రూఢీ ప్రకటన

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు 2013వ సంవత్సరం 30వ చట్టంలోని 19(1) విభాగం ననుసరించి ఈ దిగువ నుదహరించిన షెడ్యూలు దాఖలా కట్టడములు, చెట్లు తదితరములను ప్రజా ప్రయోజనమునకై అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కొరకు అవసరమైనవని ఇందుమూలంగా ప్రకటన చేసియున్నారు.

షెడ్యూలు

గ్రామం: తూర్పుమెట్ట | మండలం: వేలేరుపాడు

వరుస సంఖ్య	రి.సర్వే.నెం.	విస్తీర్ణం (Sq.ft)	డోర్ నెం.	రైతు పేరు, తండ్రి/భర్త పేరు	భూమి తరగతి	ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	అందుగల కట్టడములు	అందుగల చెట్ల వివరములు
1	గ్రామ కంఠం	---	2-5	చిచ్చుడి సీతమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	కుంజ బొజ్జీ	గుట్ట	చిచ్చుడి దుర్గయ్య	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	సీతాఫలం -2
2	గ్రామ కంఠం	---	4-69	చిచ్చుడి దుర్గయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	కుంజ బొజ్జీ	గుట్ట	ఖాళీ స్థలం	చిచ్చుడి సీతమ్మ	వంట పాక	---
3	గ్రామ కంఠం	---	4-67	కుంజ గంగులు తండ్రి బొండు	పుంజ	గుట్ట	గుట్ట	కుంజ బొజ్జీ	గుట్ట	తాటాకు ఇల్లు	సీతాఫలం -2, కుంకుడు -1
4	గ్రామ కంఠం	---	4-66	కుంజ బొజ్జి తండ్రి బొండు	పుంజ	కౌలురి వెంకమ్మ	చిచ్చడి సీతమ్మ	దారి	కుంజ గాంగులు	ఏసి షీట్ విత్ బ్యాంబో వాల్స్, పశువుల పాక, ధాన్యపు నిల్వ గది, వంట పాక	చింత -1
5	గ్రామ కంఠం	---	4-65	కౌలురి వెంకమ్మ తండ్రి కన్నయ్య	పుంజ	కౌలురి శేఖర్	కౌలూరి రాజు	దారి	కౌలూరి సురేష్	తాచ్ విత్ బ్యాంబో వాల్స్	చింత -1
6		---	4-65	కౌలురి సురేష్ తండ్రి కన్నయ్య	పుంజ	గుట్ట	కుంజ బొజ్జీ	కౌలూరి వెంకమ్మ	కుంజ గాంగులు	ఏసి షీట్, సి సి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్	సీతాఫలం -15, వేప -1
7	గ్రామ కంఠం	---	4-70	కౌలురి రాజు తండ్రి కన్నయ్య	పుంజ	కౌలురి వెంకమ్మ	కుంజ బొజ్జీ	దారి	కౌలూరి సురేష్	తాచ్ విత్ బ్యాంబో వాల్స్, సి.సి ఫ్లోర్	కుంకుడు -1
8	గ్రామ కంఠం	---	2-8	కుంజ వెంకయ్య తండ్రి బొండు	పుంజ	కౌలురి రామ రావు	గుట్ట	కౌలూరి తిరుపతి రావు	కుంజ వీర స్వామి	తాటాకు ఇల్లు వెదురుతో గోడలు, మేకల పాక	బాదం-1, నెమలి -1
9	గ్రామ కంఠం	---	2-8	కుంజ వీరాస్వామి తండ్రి వెంకయ్య	పుంజ	కౌలురి రామ రావు	ఖాళీ స్థలం	కుంజ వెంకయ్య	కౌలూరి మంగ	తాటాకు ఇల్లు సిమెంట్ గోడలతో	సీతాఫలం -1
10	గ్రామ కంఠం	---	4-72	చిచ్చుడి లక్ష్మణ రావు తండ్రి దుర్గయ్య	పుంజ	కౌలురి వెంకటేష్	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	దారి	తాచ్ విత్ బ్యాంబో వాల్స్ మరియు మట్టిగోడలు, వంట పాక	చింత -1, మునగ -1, జామ -1
11	గ్రామ కంఠం	---	4-73	కౌలూరి వెంకటేష్ తండ్రి రామయ్య	పుంజ	కౌలురి చిట్టి బాబు	కౌలూరి లక్ష్మణ్ రావు	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
12	గ్రామ కంఠం	---	4-73	కౌలూరి చిట్టిబాబు తండ్రి వెంకటేష్	పుంజ	సరియం జన్నయ్య	కౌలురి వెంకటేష్	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
13	గ్రామ కంఠం	---	4-48	కౌలూరి శేఖర్ తండ్రి వెంకటేష్	పుంజ	కరటం వెంకయ్య	ఖాళీ స్థలం	దారి	గుట్ట	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	తాటి -1, బాదం -1
14	గ్రామ కంఠం	---	4-75	సరియం జన్నయ్య తండ్రి మల్లయ్య	పుంజ	సరియం మల్లేష్	కౌలురి చిట్టి బాబు	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	నిమ్మ -1
15	గ్రామ కంఠం	---	4-76	సరియం మల్లేష్ తండ్రి జన్నయ్య	పుంజ	కౌలురి గాంగులు	సరియం జన్నయ్య	ఖాళీ స్థలం	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	చింత -1
16	గ్రామ కంఠం	---	4-59	కరాటం వెంకయ్య తండ్రి గంగులు	పుంజ	కరటం సురేష్	కౌలూరి శేఖర్	దారి	కౌలూరి తిరుపతి రావు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ గోడలు, వంట పాక, పశువుల పాక	తాటి -1
17	గ్రామ కంఠం	---	4-60	కరాటం సురేష్ తండ్రి వెంకయ్య	పుంజ	చిచ్చుడి సూరయ్య	కరటం వెంకయ్య	దారి	కౌలూరి ముత్తమ్మ	తాటాకు ఇల్లు మట్టి గోడలతో	---
18	గ్రామ కంఠం	---	4-61	కౌలూరి తిరుపతి రావు తండ్రి కన్నయ్య	పుంజ	కౌలూరి ముత్తమ్మ	కరటం వెంకయ్య	కరటం వెంకయ్య	కుంజ వెంకయ్య	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
19	గ్రామ కంఠం	---	2-23/1	కుంజ మల్లయ్య తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కౌలూరి రాజేష్	రోడ్డు	తాటాకు ఇల్లు, పశువుల పాక	---
20	గ్రామ కంఠం	---	2-40/2	కౌలూరి రామారావు తండ్రి కన్నయ్య	పుంజ	చిచ్చుడి సూర్య రావు	కుంజ వెంకయ్య	కుంజ బాబు రావు	ఖాళీ స్థలం	ఎ.సి. షీట్ బ్యాంబోవాల్స్, సి సి ఫ్లోరింగ్, ఫుడ్ స్టోరేజ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక	చింత -1
21	గ్రామ కంఠం	---	4-58	కౌలూరి ముత్తమ్మ తండ్రి కన్నయ్య	పుంజ	కౌలూరి రామ రావు	కున తిరుపతి రావు	కరటం సురేష్	కుంజ వెంకయ్య	తాటాకు ఇల్లు	సీతాఫలం -1
22	గ్రామ కంఠం	---	4-79	కౌలూరి గంగులు తండ్రి గరటయ్య	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి ఎర్రయ్య	ఖాళీ స్థలం	కౌలూరి ముత్యాలు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, పశువుల పాక	గానుగ -1, చింత -1
23	గ్రామ కంఠం	---	4-79	కౌలూరి ముత్యాలు తండ్రి గంగులు	పుంజ	చిచ్చుడి బాబు రావు	కౌలూరి మల్లేష్	కౌలూరి గాంగులు	దారి	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్	---
24	గ్రామ కంఠం	---	4-78	చిచ్చుడి వెంకమ్మ భర్త జెన్నయ్య	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి ముత్యాలు	చిచ్చుడి బాబు రావు	దారి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
25	గ్రామ కంఠం	---	4-77	చిచ్చుడి బాబురావు తండ్రి బ్రహ్మయ్య	పుంజ	కౌలురి శ్రీను	కౌలూరి ముత్యాలు	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు	చింత -1
26	గ్రామ కంఠం	---	2-17/1	చిచ్చుడి చందు తండ్రి సూర్యారావు	పుంజ	ఖాళీ స్థలం	చిచ్చుడి సూర్య రావు	దారి	కౌలూరి రామ రావు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	---
27	గ్రామ కంఠం	---	2-17/1	చిచ్చుడి సూర్యారావు తండ్రి వీర భద్రుడు	పుంజ	ఖాళీ స్థలం	కరటం సురేష్	దారి	చిచ్చుడి చందు	తాటాకుల ఇల్లు మట్టి గోడలతో	తాటి -1, సీతాఫలం -1, ఆరే -1, నెమలి -1
28	గ్రామ కంఠం	---	4-55	కుంజ బాబురావు తండ్రి బొండు	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి బాబు రావు	దారి	కుంజ వెంకమ్మ	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్	చింత -1, జామ -1, బొప్పాయి
29	గ్రామ కంఠం	---	4-54	కుంజ వెంకమ్మ భర్త బొండు	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి రామ రావు	కుంజ బాబు రావు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
30	గ్రామ కంఠం	---	4-44	కౌలూరి హేమంత్ తండ్రి కన్నయ్య	పుంజ	కౌలూరి కన్నయ్య	కౌలూరి బాబు రావు	కౌలూరి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్	నెమలి -1, సపోట -1
31	గ్రామ కంఠం	---	4-57	కౌలూరి కృష్ణ తండ్రి కన్నయ్య	పుంజ	కౌలూరి శ్రీను	దారి	ఖాళీ స్థలం	దారి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	వేప -1, సీతాఫలం -1, బాదం -1, నిమ్మ -1
32	గ్రామ కంఠం	---	2-27	కౌలూరి శ్రీను తండ్రి కన్నయ్య	పుంజ	చిచ్చుడి నాగేశ్వర రావు	చిచ్చుడి బాబు రావు	ఖాళీ స్థలం	కౌలూరి కృష్ణ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక	చింత -1, సీతాఫలం -1, జామా -1, నెమలి -2, బొప్పాయి -1
33	గ్రామ కంఠం	---	4-50	కౌలూరి కన్నయ్య తండ్రి బొజ్జి	పుంజ	కౌలూరి నాగ మణి	కౌలురూ కృష్ణ	చిచ్చుడి చిన్న వెంకయ్య	కౌలూరి వెంకటేష్	తాటాకు ఇల్లు, మేకల పాక	---
34	గ్రామ కంఠం	---	4-50	కౌలూరి వెంకేష్ తండ్రి కన్నయ్య	పుంజ	కౌలురూ నాగ మణి	కౌలూరి హేమంత్	కౌలూరి కన్నయ్య	వాటర్ ట్యాంక్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
35	గ్రామ కంఠం	---	4-34	కౌలూరి నాగమణి భర్త రవి బాబు	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి కన్నయ్య	సరియం దుర్గమ్మ	కౌలూరి రామమ్మ	తాటాకు ఇల్లు, ఏసి షీట్ విత్ మడ్ వాల్స్, సి సి ఫ్లోరింగ్	సీతాఫలం -1, జమా -1
36	గ్రామ కంఠం	---	4-25	సరియం సింగయ్య తండ్రి ముత్యాలు	పుంజ	దారి	దారి	చిచ్చుడి ప్రసాద్	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఫుడ్ స్టోరేజ్	---
37	గ్రామ కంఠం	---	4-33	సరియం దుర్గమ్మ భర్త వెంకటేష్	పుంజ	దారి	కౌలూరి కన్నయ్య	చిచ్చుడి చిన్న వెంకయ్య	కౌలూరి నాగ మణి	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	తాటి -1, జామా -1, నిమ్మ -1
38	గ్రామ కంఠం	---	4-26	చిచ్చుడి ప్రసాద్ తండ్రి చిన్న వెంకయ్య	పుంజ	దారి	దారి	కంగాల ముత్యాలు	సరియం సింగయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	నిమ్మ -1
39	గ్రామ కంఠం	---	4-32	చిచ్చుడి వెంకయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	దారి	కౌలూరి శ్రీను	కంగాల శివ	సరియం దుర్గమ్మ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, వంటపాక	బొప్పాయి -1
40	గ్రామ కంఠం	---	4-116	కంగల శివ తండ్రి ముత్యాలు	పుంజ	దారి	కౌలూరి శ్రీను	చిచ్చుడి నాగేశ్వర రావు	చిచ్చుడి వెంకయ్య	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	టేకు -1, జామా -1, సీతాఫలం -1
41	గ్రామ కంఠం	---	4-28	చిచ్చుడి రాజు తండ్రి చిన్నయ్య	పుంజ	దారి	దారి	ఖాళీ స్థలం	కంగాల ముత్యాలు	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, ఏసి షీట్	చింత -1, మేడి -1
42	గ్రామ కంఠం	---	4-31	చిచ్చుడి నాగేశ్వర రావు తండ్రి చిన్నయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	చిచ్చుడి శ్రీకాంత్	కంగాల శివ	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	సీతాఫలం -1, జామా -1
43	గ్రామ కంఠం	---	4-30	చిచ్చుడి శ్రీకాంత్ తండ్రి నాగేశ్వర రావు	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	చిచ్చుడి నాగేశ్వర రావు	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
44	గ్రామ కంఠం	---	4-12	చిచ్చుడి నారాయణ తండ్రి లక్ష్మయ్య	పుంజ	చర్చి	దారి	ఖాళీ స్థలం	సోడే కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	మొదిగ-1, వేప -1, చింత -1, నిమ్మ -1, జామా -1
45	గ్రామ కంఠం	---	4-13	సోడే కన్నయ్య తండ్రి బొజ్జి	పుంజ	దారి	దారి	చిచ్చుడి నారాయణ	కౌలూరి బొజ్జీ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	సీతాఫలం -1, తాడి -1
46	గ్రామ కంఠం	---	4-11	సోడే బొజ్జి తండ్రి కన్నయ్య	పుంజ	దారి	దారి	చర్చి	కౌలూరి లక్ష్మణ్ రావు	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్	సీతాఫలం -3
47	గ్రామ కంఠం	---	4-10	కుంజ నాగమ్మభర్త వెంకయ్య	పుంజ	సోడే ముత్యాలు	దారి	ఖాళీ స్థలం	సోడే వెంకట్రావు	తాటాకు ఇల్లు, వెదురు గోడలు, సి సి ఫ్లోరింగ్, వంటపాక, మేకలపాక	---
48	గ్రామ కంఠం	---	4-2	సోడే ముత్యాలు	పుంజ	గోదావరి	దారి	ఖాళీ స్థలం	సోడే వెంకట్రావు	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టిగోడలు, ధాన్యపు నిల్వల గిడ్డంగి, వంట పాక, మేకల పాక	వేప -1, గానుగ -1, టేకు -1
49	గ్రామ కంఠం	---	4-9	సోడే వెంకట్రావు తండ్రి కృష్ణ మూర్తి	పుంజ	సోడే ముత్యాలు	దారి	కుంజ నాగమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకలపాక, పశువుల పాక	టేకు -1, తాటి -1
50	గ్రామ కంఠం	---	4-4	చిచ్చుడి దేశయ్య తండ్రి వీరయ్య	పుంజ	గోదావరి	సోడే జోగా రావు	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు	---
51	గ్రామ కంఠం	---	4-18	కౌలూరి పెద బుజ్జి తండ్రి లక్ష్మయ్య	పుంజ	కౌలూరి సీతా రాముడు	ఖాళీ స్థలం	కౌలూరి సత్తి రాజు	కుంజ మరయ్య	ఆర్ సి సి మరియు ఏసి షీట్, సిమెంట్ వాల్స్, సి సి ఫ్లోరింగ్	కొబ్బరి -2
52	గ్రామ కంఠం	---	4-17	కౌలూరి సీత రాములు తండ్రి లక్ష్మయ్య	పుంజ	కౌలూరి లక్ష్మణ్ రావు	కౌలూరి బొజ్జీ	కౌలూరి రమేష్	కుంజ మరయ్య	ఆర్ సి సి మరియు ఏసి షీట్, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ వాల్స్, పశువుల పాక, బాత్ రూమ్, ఏసి షీట్	నిమ్మ -1
53	గ్రామ కంఠం	---	4-17	కౌలూరి పాపారావు తండ్రి సీతారాములు	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి లక్ష్మణ్ రావు	కౌలూరి రమేష్	కుంజ మరయ్య	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు	---
54	గ్రామ కంఠం	---	4-19	కౌలూరి సత్తిరాజు తండ్రి పెద్ద బొజ్జి	పుంజ	కౌలూరి రాముడు	సరియం సింగయ్య	సోడే కన్నయ్య	కౌలూరి పెద్ద బొజ్జీ	తాటాకు ఇల్లు, ఇరాన్ షీట్, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు, వంట పాక, బాత్ రూం	నేరేడు -1
55	గ్రామ కంఠం	---	4-15	కౌలూరి రమేష్ తండ్రి సీతారాములు	పుంజ	సోడే వెంకట్రావు	కౌలూరి సత్తి రాజు	సోడే కన్నయ్య	కౌలూరి సీతా రాములు	ఏసి షీట్, సిమెంట్ వాల్స్, సి సి ఫ్లోరింగ్, వంట పాక	మామిడి -1, సీతాఫలం-1
56	గ్రామ కంఠం	---	4-14	కౌలూరి లక్ష్మణ రావు తండ్రి సీతారాములు	పుంజ	ఖాళీ స్థలం	కౌలూరి సీతా రాములు	సోడే బొజ్జీ	కుంజ మరయ్య	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్	వేప -1
57	గ్రామ కంఠం	---	4-8	సోడే కన్నమ్మభర్త కృష్ణ మూర్తి	పుంజ	చిచ్చుడి రాజు	దారి	గుడి	చిచ్చుడి కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక, ధాన్యపు నిల్వల గిడ్డంగి	సీతాఫలం -5, వేప -1
58	గ్రామ కంఠం	---	4-5	చిచ్చుడి రాజు తండ్రి లక్ష్మయ్య	పుంజ	గోదావరి	దారి	సోడే జోగా రావు	చిచ్చుడి కన్నయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, వంట పాక	నిమ్మ -1, బొమ్మడి -1, వేప -1, తాటి -2
59	గ్రామ కంఠం	---	2-38	చిచ్చుడి సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య	పుంజ	గోదావరి	చిచ్చుడి కన్నయ్య	చిచ్చుడి రాజు	చిచ్చుడి కన్నమ్మ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	సీతాఫలం -4, మేడి -1
60	గ్రామ కంఠం	---	2-27	చిచ్చుడి కన్నమ్మ భర్త లక్ష్మయ్య	పుంజ	గోదావరి	చిచ్చుడి కన్నయ్య	చిచ్చుడి సత్యనారాయణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక	ఉడిగ -2, నెమలి -1
61	గ్రామ కంఠం	---	7-89/1	చిచ్చుడి జోగయ్య తండ్రి లక్ష్మయ్య	పుంజ	చిచ్చుడి జోగయ్య	చిచ్చుడి వీరయ్య	చిచ్చుడి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, వెదురు గోడలు	---
62	గ్రామ కంఠం	---	2-36	చిచ్చుడి వీరయ్య తండ్రి పండయ్య	పుంజ	చిచ్చుడి జోగయ్య	చిచ్చుడి కామ రాజు	చిచ్చుడి కృష్ణ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	వెలగ -1, దానిమ్మ -1
63	గ్రామ కంఠం	---	2-28	చిచ్చుడి కన్నయ్య భార్య కన్నమ్మ	పుంజ	చిచ్చుడి సత్యనారాయణ	చిచ్చుడి కృష్ణ	సోడే కన్నయ్య	చిచ్చుడి జోగయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, మేకల పాక	మామిడి -1, బాదం -1
64	గ్రామ కంఠం	---	2-28	చిచ్చుడి కృష్ణ తండ్రి కన్నయ్య	పుంజ	చిచ్చుడి కన్నమ్మ	కౌలూరి సీతమ్మ	సోడే కన్నమ్మ	చిచ్చుడి జోగయ్య	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
65	గ్రామ కంఠం	---	4-20	కుంజ మారయ్య తండ్రి జోగయ్య	పుంజ	దారి	దారి	కౌలూరి లక్ష్మణ్ రావు	దారి	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక	మామిడి -1, వేప -1
66	గ్రామ కంఠం	---	4-21	కౌలూరి సీతమ్మ భర్త చిన్న బొజ్జి	పుంజ	చిచ్చుడి కృష్ణ	చిచ్చుడి సీతా రాములు	దారి	చిచ్చుడి కామ రాజు	తాటాకు ఇల్లు, మట్టిగోడలు, పశువుల పాక	సీతాఫలం -2, జామా-1
67	గ్రామ కంఠం	---	2-35/1	చిచ్చుడి కామరాజు తండ్రి వీరయ్య	పుంజ	చిచ్చుడి వీరయ్య	కొర్రీ రాజులు	కౌలూరి సీతమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	చింత -1
68	గ్రామ కంఠం	---	2-34	కొర్రి రాజులు తండ్రి కన్నయ్య	పుంజ	చిచ్చుడి కామ రాజు	కొర్రీ మహా లక్ష్మీ	చిచ్చుడి సీతా రాములు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక	చింత -1, సీతాఫలం -1, మేడి -1
69	గ్రామ కంఠం	---	2-34	కొర్రి మహా లక్ష్మీ భర్త కన్నయ్య	పుంజ	కొర్రీ రాజులు	కౌలూరి రాజులు	చిచ్చుడి సీతా రాములు	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
70	గ్రామ కంఠం	---	4-24	చిచ్చుడి సీతారాములు తండ్రి వెంకయ్య	పుంజ	కౌలూరి సీతమ్మ	రవ్వ సుబ్బయ్య	ఖాళీ స్థలం	కొర్రీ మహా లక్ష్మీ	తాటాకు ఇల్లు, మట్టి గోడలు , పశువుల పాక, వంట పాక	నిమ్మ -1
71	గ్రామ కంఠం	---	4-35	చిచ్చుడి సింగారమ్మ భర్త వెంకయ్య	పుంజ	చిచ్చుడి సీతా రాముడు	కౌలూరి రామమ్మ	ఖాళీ స్థలం	రవ్వ సుబ్బయ్య	తాటాకు ఇల్లు	---
72	గ్రామ కంఠం	---	2-31	కౌలూరి రామమ్మ కూతురు బ్రహ్మయ్య	పుంజ	చిచ్చుడి సింగరమ్మ	దారి	ఖాళీ స్థలం	రవ్వ ముత్తేష్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
73	గ్రామ కంఠం	---	2-30	రవ్వ సుబ్బయ్య తండ్రి ముక్కయ్య	పుంజ	చిచ్చుడి సీతా రాముడు	రవ్వ ముత్తేష్	చిచ్చుడి సింగరమ్మ	రవ్వ సురేంద్ర	తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక	చింత -1, సీతాఫలం -1
74	గ్రామ కంఠం	---	4-36	రవ్వ సురేంద్ర తండ్రి సుబ్బయ్య	పుంజ	చిచ్చుడి సీతా రాముడు	రవ్వ ముత్తేష్	రవ్వ సుబ్బయ్య	కౌలూరి రాజేష్	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	---
75	గ్రామ కంఠం	---	4-39	కౌలూరి రాజేష్ తండ్రి రామయ్య	పుంజ	కొర్రీ మహా లక్ష్మీ	రవ్వ సత్తి రాజు	రవ్వ సురేంద్ర	రోడ్డు	తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక, మేకల పాక, వంట పాక	గానుగ -1, నెమలి -1, చింత -1, మేడి -1, సీతాఫలం -3, నిమ్మ -1
76	గ్రామ కంఠం	---	2-32	రవ్వ సత్తి రాజు తండ్రి సుబ్బయ్య	పుంజ	దారి	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, మట్టి గోడలు	నిమ్మ -3, సీతాఫలం -4
77	గ్రామ కంఠం	---	4-37	రవ్వ ముత్తేష్ తండ్రి సుబ్బయ్య	పుంజ	రవ్వ సుబ్బయ్య	దారి	కౌలూరి రామమ్మ	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, ధాన్యపు నిల్వల గిడ్డంగి, పశువుల పాక, మేకల పాక	---
78	గ్రామ కంఠం	---	4-43	కుంజ ముత్యాలు తండ్రి వెంకయ్య	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మేకల పాక	సీతాఫలం -2
79	గ్రామ కంఠం	---	4-3	సోడే జోగరావు తండ్రి కృష్ణ మూర్తి	పుంజ	చిచ్చుడి రాజు	సోడే ముత్యాలు	గోదావరి	ఖాళీ స్థలం	తాటాకుల ఇల్లు, వంటపాక, మేకల పాక	సీతాఫలం -5
80	గ్రామ కంఠం	---	4-116	కంగాల ముత్యాలు తండ్రి వెంకయ్య	పుంజ	చిచ్చుడి ప్రసాద్	చిచ్చుడి రాజు	దారి	దారి	తాటాకుల ఇల్లు, మట్టి గోడలు	---
81	గ్రామ కంఠం	---	4-81	కవులూరి ఏలేశ్వరరావు తండ్రి గంగులు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కౌలూరి గంగులు	సరియం మల్లేష్	తాటాకుల ఇల్లు, మట్టి గోడలు	---
82	గ్రామ కంఠం	---	----	చర్చి	పుంజ	ఖాళీ స్థలం	సోడే కన్నయ్య	ఖాళీ స్థలం	సోడే బొజ్జి	ఏసి షెడ్	---
83	గ్రామ కంఠం	---	4-58	కౌలూరి మంగ భర్త వెంకటేశ్వర్లు	పుంజ	ఖాళీ స్థలం	ఖాళీ స్థలం	కుంజా వీరాస్వామి	ఖాళీ స్థలం	ఏసి షీట్, సి సి ఫ్లోర్, సిమెంట్ గోడలు	సీతాఫలం -3

బొగ్గు గనులు, ఇనుపరాయి, పలకరాయి లేదా ఇతర ఖనిజ సంపద సదరు భూమిలో గాని లేదా ఒక ప్రత్యేక భాగములో గాని ఉంటే అటువంటి భూములలో ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైన భూభాగములను మాత్రమే త్రవ్వుట గాని, తొలగించుట గాని చేయవలెను.

సం/- **ఎస్.సరళవందనం,** స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

మీ కోసం

ఒక టేబుల్ స్పూన్ మెంతులను లేదా మెంతిపొడిని నీటిలో కలుపుకొని రోజూ తాగుతూ వుంటే శరీరంలోని అధిక వేడి నుంచి ఉపశమనం లభిస్తుంది.

జీవన సౌరభం

ప్రతి అవకాశంలోనూ కొన్ని అడ్డంకులు, ప్రతి అడ్డంకి వెనుకా కొన్ని అవకాశాలు ఉంటాయి.

సగం కాలిన ఇటుక

పేదరాశి పెద్దమ్మ చుట్టూ చేరి పిల్లలంతా కబుర్లు చెప్పసాగారు. ఇంతలో ఓ పిల్లవాడు వచ్చి 'పెద్దమ్మా పెద్దమ్మా, మా నాన్న నన్ను 'నువ్వెందుకు పనికిరావు' అన్నాడు అని ఏడుస్తూ చెప్పాడు. 'మీరంతా చక్కని పిల్లలు. మీ శక్తి మీకు తెలియదు. ఈ కథ వినండి. మీకే అర్థమౌతుంది' అంటూ చెప్పసాగింది.

పోతనాపల్లి గ్రామంలో చుక్కమ్మ, వీరయ్య దంపతులు నివసిస్తూ ఉండేవారు. వారు ఇటుక బట్టీలు పెట్టి జీవనం సాగించేవారు. వారికి అబ్బి, సుబ్బి అనే ఇద్దరు పిల్లలు. అబ్బి చాలా తెలివైనవాడు, చురుకైనవాడు. సుబ్బి నెమ్మదస్తుడు. చదువు విషయంలోనూ, పని విషయంలోనూ శ్రద్ధ కనబర్చేవాడు కాదు. పిల్లాడి వైఖరిని చూసి తల్లిదండ్రులు బాధపడేవారు. తండ్రి ఒక రోజు సుబ్బిని పిలిచి 'నువ్వు సగం కాలిన ఇటుక లాంటోడివి దేనికీ పనికి రావు' అని తిట్టాడు.

'అమ్మా, నాన్న నన్ను సగం కాలిన ఇటుక అని తిట్టాడు' అని తల్లి దగ్గరికి వెళ్ళి ఏడుస్తూ చెప్పాడు సుబ్బి. చుక్కమ్మ కొడుకుని దగ్గరగా తీసుకుని 'చూడు నాయనా! ఈ ప్రపంచంలో పనికిరానిదంటూ ఏదీ లేదు. ప్రతి దానికీ ఒక ప్రయోజనం ఉంది. బట్టీ చుట్టూ ఉన్న ఇటుకలు పూర్తిగా కాలవు, అలాగని అవి లేకపోతే లోపల ఉన్న ఇటుకలు ఎర్రగా కాలవు. వాటి ప్రయోజనం వాటికుంది. నువ్వు చాలా తెలివైన వాడివి. నాన్నకి తెలియక అలా అన్నాడు. వెళ్ళి ఆడుకో" అని బుజ్జగించింది.

ఒకరోజు ఒక ఆసామి వీరయ్య దగ్గరకు వచ్చి సగం కాలిన ఇటుకలు ఉన్నాయా? అని అడిగాడు. 'ఉన్నాయి బాబూ. అవి ఎందుకూ పనికిరావని ఒక మూలన గుట్టగా పడేసాము' అన్నాడు. 'మీ ఇంటికి దగ్గరలో రోడ్డుకి ఇరువైపులా మొక్కల చుట్టూ ఇటుకలతో చేసిన రక్షణ గోడ ఎంతో బాగుంది. నేను కూడా అలాగే మొక్కల చుట్టూ పెట్టించాలి అనుకుంటున్నాను. ఈ ఇటుకలైతే తక్కువ ధరకి వస్తాయని అడిగాను. ఎంతో కొంత తీసుకుని ఇటుకలు ఇవ్వు' అన్నాడు ఆసామి. అందుకు 'సరే' నని డబ్బులు తీసుకుని ఇటుకలు ఇచ్చాడు వీరయ్య.

'ఎందుకూ పనికిరావు' అనుకున్న ఇటుకలు అమ్ముడవ్వడంతో ఉబ్బి తబ్బిబ్బు అయిన వీరయ్య ఆనందంతో ఆ సంగతి చుక్కమ్మకు చెప్పాడు. అప్పుడు ఆమె భర్తని తీసుకుని వీధి వైపు నడిచింది. అక్కడ రోడ్డుకి ఇరువైపులా మొక్కల చుట్టూ రంగురంగుల అందమైన ఆకారాలతో రక్షణ గోడలు కనిపించాయి. కాస్త దూరంలో రంగులు వేస్తూ సుబ్బి కనిపించాడు. అప్పుడు అర్థమయ్యింది వీరయ్యకు, సగం కాలిన ఇటుకలు కూడా పనికి వస్తాయని'

"ఇదర్రా పిల్లలూ.. కథ" అంటూ ముగించింది పెద్దమ్మ.

- కాశీ విశ్వనాథం పట్రాయుడు,
94945 24445

నేను గీసిన బొమ్మ

శ్రీనివాస్,
ఆరవ తరగతి,
జడ్పీ హెచ్ ఎస్, హవేలి ఘణపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఊరు పచ్చగా ఉండాలని ...

బాల్యం ఎన్నో తీపిగుర్తులను మనముందుంచుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టి పెరిగిన పిల్లలకైతే అవి కోకొల్లలు. పక్షుల కిలకిలరావాలు, ఊరంతా పచ్చదనం, వాగులు, వంకలు, కొండ, కోనలు ఇలా ఒకటేమిటి ప్రకృతి ఒడిలో ఊయలలూగుతారు. పెరిగి, పెద్దయి ఉపాధి కోసం ఊరు విడిచినా పండగకో, పబ్బానికో సొంతూరుకు వెళ్తుంటే ఆనాటి తీపిగుర్తులను నెమరువేసుకోని వారుండరు. అయితే కాలంతో పాటు తన ఊరూ మారి, పచ్చదనం కనుమరుగైతే కాస్తంత దిగులు ఆవరిస్తుంది. ఆనాటి మధుర స్మృతులు చెదిరిపోతున్నాయని ఒకింత విచారం వ్యక్తం చేస్తాం. ఆ తరువాత అంతా షరా మామూలే! అయితే తమిళనాడు వెల్లూరుకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్, అసిస్టెంట్ డైరెక్టరు జి.శ్రీకాంత్ (34) మాత్రం అలా ఊరుకోలేదు. అదృశ్యమైపోతున్న తన ఊరి పచ్చదనాన్ని తిరిగి సంపాదించేందుకు అధికారుల చుట్టూ తిరిగాడు. భూమాఫియాతో పోరాడాడు. ఈ ప్రయాణంలో ఎన్నో అడ్డంకులు, అవరోధాలు.. అయినా వెనుకడుగు వేయలేదు.

శ్రీకాంత్ పుట్టి పెరిగిందంతా వెల్లూరు గుడియత్తమ్ గ్రామం. రోజూ స్కూలుకు వెళ్లి రావాలంటే పలార్ నది ఒడ్డున ఆనుకుని ఉన్న అడవిని దాటాలి. వనంలోని పక్షుల కిలకిల రావాలు వింటూ, చెట్ల సొగసును చూస్తూ ఆ మార్గంలో వెళ్లడాన్ని శ్రీకాంత్ చాలా ఇష్టపడేవాడు. ఆ తరువాత కంప్యూటర్ సైన్స్ చదివిన అతను, ఉపాధి కోసం చెన్నయ్ నగరం చేరుకున్నాడు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేసినా అతని అభిరుచి మేరకు అసిస్టెంట్ డైరెక్టరుగా స్థిరపడ్డాడు. ఎప్పుడు తీరిక దొరికినా ఈ కాంక్రీట్ జంగిల్ నుండి విశ్రాంతి పొందేందుకు గ్రామానికి వెళ్లిపోయేవాడు.

ఊరు మా(డి)రిపోయింది!

సంవత్సరాలు గడిచాయి. ఏడాదికి ఏడాదికి

అడవి మారిపోతోంది. పచ్చని చెట్ల స్థానంలో ఎండిన మోడులు దర్శనమిస్తున్నాయి. నిదానంగా ఊరంతా నగరానికి దగ్గరవుతున్నట్లు అనిపించింది. అప్పుడు అందరిలా తను కూడా మిన్నకుండిపోయాడు. అయితే 2017లో అతని కుటుంబంలో జరిగిన ఓ విషాద ఘటన అతన్ని అందరిముందూ ఓ శక్తిమంత యువకునిగా నిలబెట్టింది.

అన్నయ్య మరణంతో ... : 2017లో శ్రీకాంత్ అన్నయ్య ఓ రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. దీంతో కుటుంబాన్ని చూసుకునేందుకు నగరం విడిచి పల్లెకు వచ్చేశాడు. నాన్నతో పాటు పొలం పనులు చేశాడు. నేలను తాకిన ఆ పాదాలు అతనికి తన గమ్యమేంటో చూపాయి. తన ఊర్లో చిన్నతనంలో చూసిన పచ్చదనం తిరిగి రావాలంటే ఏం చేయాలో కార్యోన్ముఖుడిని చేశాయి.

తొలి అడుగులు

మొదట గ్రామం నుండే తన ప్రయాణం మొదలుపెట్టాడు. గ్రామం చుట్టూ అనేక మొక్కలు నాటాడు. పండ్లు, పూల మొక్కలతో గ్రామంలో పచ్చదనం తెచ్చాడు. '2018లో మా గ్రామానికి ఆనుకుని ఉన్న ఉల్లి గ్రామంలో వెయ్యి చెట్లను నాటాలని అనుకున్నాను. వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకున్నాను. ఆరు నెలల్లో అవి బాగా పెరిగాయి. చాలా సంతోషమేసింది. ఈసారి పాలర్ నది ఒడ్డున చిన్నప్పుడు నేను చూసిన అడవిని తిరిగి నెలకొల్పాలనుకున్నాను. అప్పుడది భూమాఫియా చేతుల్లో ఉంది. చెట్లన్నింటినీ నరికేశారు. ఇసుక రవాణాకు వీలుగా నేలంతా చదును చేసేశారు. అటువంటి చోట అడవిని పునరుద్ధరించాలని నిశ్చయించుకున్నాను. అనుమతి కోసం జిల్లా కలెక్టరు చుట్టూ తిరిగాను. అయినా ఫలితం రాలేదు. అడవి నుండి బయటికి వచ్చిన ఎన్నో పక్షులు, జంతువులు రోడ్డుపై గాయాలతో పడి ఉండడం గమనించాను. ఈ పరిస్థితులను కూడా అధికారులకు వివరించాను. అయినా వారు పట్టించుకోలేదు. ఈలోపు ఉల్లి గ్రామంలో నేను నాటిన చెట్లు బాగా పెరిగాయి. అక్కడి వాతావరణంలో గణనీయమైన మార్పు వచ్చింది. ఈ విషయాన్ని కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్లాను. ఈసారి వారు నాకు సహకరించారు. నది ఒడ్డున సామాజిక అడవి నెలకొల్పేందుకు నాకు అనుమతి ఇచ్చారు. రెండెకరాల భూమి మంజూరు చేశారు. నేలను చదును చేసేందుకు ఉపాధిహామీ కూలీలను పంపారు. మొదట నా సొంత ఖర్చులతో 500 మొక్కలను నాటాను' అంటూ తన తొలి అడుగులను వివరించారు శ్రీకాంత్.

దుమ్మెత్తి పోశారు

ఇదంతా చేస్తున్న శ్రీకాంత్‌పై భూమాఫియా కక్ష గట్టింది. శారీరకంగా, మానసికంగా అతన్ని వేధించింది. కేసులు పెట్టి భయపెట్టింది. రాత్రికి రాత్రే మొత్తం మొక్కలను పీకేయించింది. డబ్బులు ఆశ చూపించింది. ఆ ప్రాంతం విడిచిపెట్టాలని శ్రీకాంత్‌పై ఒత్తిడి తెచ్చింది. ఎంతకీ మాట వినడం లేదని అక్కసు పెరిగి, అందరూ చూస్తుండగానే అతనిపై ఇసుక ఎత్తి పోసింది. కానీ, శ్రీకాంత్ వెనకడుగు వేయలేదు. తన పని తాను చేసుకుపోయాడు. మొత్తం పరిస్థితులను గమనించిన జిల్లా కలెక్టరు శ్రీకాంత్ అకుంఠిత దీక్షకు ముగ్ధుడైపోయారు. ఈసారి ఏకంగా 25 ఎకరాల భూమిని చదును చేసి, మొక్కలు నాటే పనిని అప్పజెప్పారు.

ఇప్పుడక్కడ నేలంతా పచ్చదనం ఆవరించింది. విద్యావంతుడైన శ్రీకాంత్ గ్రామస్తుల భాగస్వామ్యంతో అడవిలోనే అంతర పంటల సాగు ప్రారంభించాడు. గూడు వదిలి పోయిన పక్షులన్నీ ఇప్పుడా అడవికి చేరాయి. పంటల సాగుతో గ్రామస్తులు స్వావలంబన దిశగా అడుగులు వేస్తున్నారు. శ్రీకాంత్ ప్రకృతి సేవ ఇంతటితో ఆగలేదు. వెల్లూరు చుట్టుపక్కల

నిస్సారంగా పడిఉన్న భూములన్నింటినీ పునరుద్ధరిస్తున్నాడు. అడవులను నిర్మిస్తున్నాడు. పండ్ల తోటల సాగు చేయిస్తున్నాడు. నాలుగేళ్లలో శ్రీకాంత్ కృషి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లింది. అతని సేవను గుర్తించిన అక్కడి పాలకులు 2022లో రాష్ట్ర యువ అవార్డుతో అతన్ని సత్కరించారు.

2018లో 1000 చెట్లను నాటడంతో మొదలైన అతని యజ్ఞం ప్రస్తుతం 15 వేల చెట్లను నాటి, సంరక్షించే స్థాయికి ఎదిగింది. మూడు అడవులను సృష్టించాడు. అతని సంకల్పం గట్టిది. అందుకే ప్రతికూల పరిస్థితులు ఎన్ని ఎదురైనా, లక్ష్యం వైపు అడుగులు వేసి ఎంతోమందికి దిశానిర్దేశం అయ్యాడు.

'మన తరం వారు పిల్లలకి ఆస్తులు సంపాదించాలని కలలు గంటారు. ఆ దిశగా కృషిచేస్తారు. అయితే ప్రకృతిని కాపాడడమే పిల్లలకి మనమిచ్చే నిజమైన ఆస్తులు. సహజవనరులన్నీ కలుషితమైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లల భవిష్యత్తు అంధకారంలో పడిపోతోంది. ప్రకృతిని కాపాడడమే మనముందున్న ఏకైక లక్ష్యం' అని సందేశం ఇస్తున్నాడు.

వరల్డ్ కప్ మనదే : రజనీకాంత్

భారత్-ఆస్ట్రేలియా మధ్య జరిగే వరల్డ్‌కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ గెలుపొంది కప్‌ను కైవసం చేసుకుంటుందని తమిళ హీరో రజనీకాంత్ వ్యాఖ్యానించారు. భారత్-న్యూజిలాండ్ మ్యాచ్‌లో ఆయన సందడి చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన వరల్డ్ కప్ ఫైనల్ గురించి మాట్లాడారు. తాజాగా జరిగిన భారత్-న్యూజిలాండ్ సెమీ ఫైనల్స్ మ్యాచ్‌కు కుటుంబ సమేతంగా వెళ్లి సందడి చేశారు. చెన్నైలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో మొదట కాసేపు టెన్షన్ పడ్డాం. ఒక్కో వికెట్ పడేకొద్దీ పరిస్థితి మనకు అనుకూలంగా మారింది. కానీ, మొదటి గంటన్నర మాత్రం చాలా ఆందోళన చెందాం. ఈసారి ప్రపంచకప్ వందశాతం భారత్‌కే వస్తుంది' అని ధీమా వ్యక్తం చేశారు. సెమీఫైనల్స్‌లో రికార్డులు సృష్టించిన కోహ్లీ, షమీలకు రజనీ శుభాకాంక్షలు తెలిపారు. ఇక తాజాగా ఆయన స్పిన్నర్ అశ్విన్‌తో దిగిన ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

మల్టీస్టార్స్‌తో 'అట్లీ' సినిమా

తమిళ దర్శకుడు అట్లీ తాజాగా మల్టీస్టారర్‌తో సినిమా చేయనున్నారు. ఇటీవల ఆయన తీసిన 'జవాన్' సినిమాతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయన తదుపరి చిత్రం గురించే ఎక్కువ చర్చ నడుస్తోంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అట్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దళపతి విజయ్, షారుక్‌తో ఓ మల్టీస్టారర్ చిత్రం తీసేందుకు రెడీ అవుతున్నట్లు చెప్పారు. 'ప్రస్తుతం ఈ మల్టీస్టారర్ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్‌తో బిజీగా ఉన్నాం. త్వరలోనే ఇది తెరకెక్కే అవకాశాలున్నాయి' అని వెల్లడించారు. తాజాగా ఓ పార్టీలో విజయ్, షారుక్ ఖాన్ నా సినిమాల గురించి మాట్లాడుకొని నాకు ఫోన్ చేశారు. మల్టీస్టారర్ తీసే ఆలోచన ఉంటే.. అందులో తాను నటించడానికి ఆసక్తిగా ఉన్నట్లు షారుక్ చెప్పారు. విజయ్ కూడా ఇదే మాట అన్నారు. అందుకే వాళ్లిద్దరితో ఓ మల్టీస్టారర్ చేయాలని నిర్ణయించుకున్నా. ఇదే నా తదుపరి చిత్రం అవుతుంది. రూ.3000 కోట్లు వసూళ్లు చేసే చిత్రమవుతుంది. ఈ ఇద్దరిలో ఎవరు ముఖ్యమంటే నేను చెప్పలేను. ఈరోజు నేను ఈ స్థాయిలో ఉండడానికి తొలి కారణం విజయ్.. నాపై నమ్మకంతో అవకాశాలిచ్చారు' అని అట్లీ అన్నారు. హాలీవుడ్ నుంచి ఓ ప్రముఖ స్టూడియో తనను సంప్రదించినట్లు, ప్రస్తుతం ఆ పనులు కూడా జరుగుతున్నట్లు అట్లీ చెప్పారు.

కార్తి సినిమా షూటింగ్

కోలీవుడ్‌లో కార్తి నటించిన సినిమా జపాన్ సినిమా నిరాశపర్చిన విషయం తెలిసిందే. రాజు మురుగన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి అభిమానుల నుంచి ఆశించిన స్పందన రాలేదు. దీంతో బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. స్క్రీన్‌ప్లే, మేకింగ్ విషయంలో సినిమా పూర్తిగా విఫలమైందనే విమర్శలు కూడా వచ్చాయి. దాని నుంచి బయటపడేందుకు తన 27వ సినిమాకు సిద్ధమయ్యాడు. డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ ఈ సినిమాను నిర్మించనున్నారు. శుక్రవారంనాడు కుంభకోణం ప్రాంతంలో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ చిత్రాన్ని సూర్యకు చెందిన 2డి సంస్థ నిర్మిస్తోంది. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో కార్తీ 26లో కూడా నటిస్తున్నాడు. ఒకేసారి రెండు సినిమాల్లో నటిస్తున్న కార్తీ.. జపాన్‌తో వచ్చిన డ్యామేజిని కంట్రోల్ చేసే పనిలో ఉన్నాడని తెలుస్తోంది.

100కు పైగా స్క్రీన్లలో 'లియో' రీ రిలీజ్

విక్రమ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తీసిన 'లియో' సినిమా బాక్సాఫీసు వద్ద ఇప్పటికీ గొప్ప జనాదరణ పొందుతోంది. తాజాగా లియో సినిమాను 100కు పైగా థియేటర్లలో రీ రిలీజ్ చేయబోతున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 19న 'లియో' సినిమా విడుదల అయింది. తమిళ స్టార్ హీరో విజయ్- లోకేశ్ కనగరాజ్ కాంబోలో తెరకెక్కిన ఈ సినిమా గొప్ప ప్రేక్షకాదరణ పొంది, సూపర్ హిట్ టాక్ తెచ్చుకొంది. ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామా ప్రపంచవ్యాప్తంగా రూ. 600 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. రజనీకాంత్ నటించిన జైలర్‌ను అధిగమించి 2023లో అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా రికార్డు సృష్టించింది.

చనిపోదామనుకున్నా : స్వర్ణమాల్య



'నేను 12వ తరగతి చదువుతున్నప్పుడు యూత్ ఇన్నొవేషన్ అనే కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించాను. అప్పుడు కొంత బెరుకు ఉండేది. నిజానికి నేను ఎప్పుడూ ప్రశాంతంగా, నవ్వుతూ ఉంటాను. నాకు యుక్త వయసులోనే పెళ్లి చేశారు. కానీ అది ఎంతోకాలం నిలవలేదు. 21 ఏళ్లకే విడాకులు అయిపోయాయి. అప్పుడతడి వయసు 25. ఆ వయసులో మాకు ఏది తప్పు? ఏది ఒప్పు? అనేది కూడా పెద్దగా తెలియదు. బహుశా అమెరికా లైఫ్‌స్టైల్ నాకు వంట పట్టలేదేమో!. డిప్రెషన్, చచ్చిపోదామనుకున్నాను. ఈ విడాకుల వల్ల నాకన్నా నా తల్లిదండ్రులు ఎక్కువ బాధపడ్డారు. చదువులపై ధ్యాస పెడితే ఈ బాధ నుంచి బయటపడొచ్చన్నారు. డిప్రెషన్ నుంచి బయటపడటానికి రెండు నెలలు పట్టింది' అని చెప్పారు నటి స్వర్ణమాల్య. యాంకర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె ఆ తర్వాత నటిగానూ మారింది. మణిరత్నం దర్శకత్వం వహించిన అలైపుతే సినిమాలో ఓ పాత్రలో నటించింది. నటన, యాంకరింగ్.. రెండింటిలోనూ ఆరితేరిన ఆమె ప్రస్తుతం సాధారణ జీవితం గడుపుతోంది. కష్టాలను చూసిన ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత విషయాలను వివరించింది.

ఫైనల్‌కు ముమ్మర ఏర్పాట్లు

- ప్రధాని సహా బిసిసిఐ, దిగ్గజ క్రికెటర్లు హాజరు
- ప్రధాన ఆకర్షణగా వాయుసేన విన్యాసాలు
- పాప్ సింగర్ దువా లిపా ప్రదర్శన

అహ్మదాబాద్: ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు బిసిసిఐ ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఆదివారం భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఫైనల్ మ్యాచ్‌కు ముందు ప్రధాన ఆకర్షణగా వాయుసేన విన్యాసాలను నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీతోపాటు బిసిసిఐ సభ్యులు, మాజీ క్రికెటర్లు, అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు హాజరుకానున్నట్లు సమాచారం. అలాగే దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, మహేంద్రసింగ్ ధోనీ ఈ మ్యాచ్‌కు హాజరవుతారని సమాచారం. ప్రపంచంలోనే అత్యధిక సీట్ల సమర్థ్యం గల స్టేడియంలో భారత వాయుసేనకు చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ బృందం విన్యాసాలు చేయబోతోంది. ఈ విషయాన్ని గుజరాత్‌కు చెందిన డిఫెన్స్ పీఆర్వో ఓ ప్రకటనలో వెల్లడించారు. ఫైనల్ పోరు మొదలయ్యే పది నిమిషాల ముందు స్టేడియంలో ఈ విన్యాసాలు అభిమానులను అలరించనున్నాయి. మొత్తం తొమ్మిది ఎయిర్‌క్రాఫ్ట్‌లు రకరకాల ఆకారాలతో అబ్బురపరచనున్నాయి. ఇందుకోసం శుక్ర, శనివారాల్లో ఎయిర్‌షో రిహార్సల్స్ ఉంటాయని రక్షణ శాఖ పేర్కొంది. ఇక ఫైనల్ మ్యాచ్‌లో మరో ప్రత్యేక కార్యక్రమం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. గ్లోబల్ పాప్ సింగర్ దువా లిపా ఫైనల్ క్లాష్‌కు ముందు ప్రదర్శన కూడా ఉండనుంది. ఫైనల్లో ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియా ఇప్పటికే అహ్మదాబాద్‌కు చేరుకుంది. భారత్, ఆస్ట్రేలియా ప్రపంచకప్ ఫైనల్లో తలపడనుండటం ఇది రెండోసారి. 2003 తుదిపోరులో ఆసీస్ చేతిలో భారత్ ఓడింది. ఇక ఈ ప్రపంచకప్‌లో టీమిండియా మంచి ఫామ్‌లో ఉంది. ఆడిన అన్ని మ్యాచ్‌లు గెలిచిన ఉత్సాహంగా బరిలోకి దిగుతోంది.

అహ్మదాబాద్ స్టేడియం వద్ద వాయుసేన విన్యాసాల రిహార్సల్స్

విశాఖలో భారత్-ఆసీస్ టి20 టికెట్ల కోసం బారులు

- టికెట్లు దక్కించుకునేందుకు స్టేడియం వద్దే నిద్ర

ప్రజాశక్తి - పిఎం.పాలెం (విశాఖపట్నం)

విశాఖ వేదికగా ఈనెల 23న జరగనున్న భారత్-ఆస్ట్రేలియా టి-20 మ్యాచ్ ఆఫ్‌లైన్ టికెట్ల విక్రయం శుక్రవారం ప్రారంభమైంది. టికెట్ల కోసం కౌంటర్ల వద్ద యువత ఎగబడ్డారు. త్వరితగతిన టికెట్లు దక్కించుకునేందుకు కొందరు యువకులు గురువారం రాత్రి స్టేడియం వద్దే నిద్రపోయారు. మహిళలు సైతం శుక్రవారం వేకువజాము నుంచే క్యూలైన్లలో పోటీపడ్డారు.

స్టేడియం వద్ద క్యూ లైన్లలో బారులు తీరిన క్రీడాభిమానులు

పురుషులు, మహిళల కోసం పిఎం.పాలెంలోని క్రికెట్ స్టేడియం 'బి' గ్రౌండ్, వన్‌టౌన్‌లోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, గాజువాకలోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి టికెట్లు విక్రయించారు. రూ.600, రూ.1,500, రూ.2000, రూ.3000, రూ.3,500, రూ.6000 విలువ గల టికెట్లను అందుబాటులో ఉంచారు. పిఎం.పాలెంలోని క్రికెట్ స్టేడియంలో ఏర్పాటు చేసిన టికెట్ల విక్రయ కేంద్రాలను ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ఆర్.గోపీనాథ్‌రెడ్డి పరిశీలించారు. ఆఫ్‌లైన్‌లో రోజుకు ఐదు వేల టికెట్ల చొప్పున విక్రయించేలా ఏర్పాటు చేశామన్నారు. శనివారం కూడా టికెట్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేసిన టికెట్లను ఇందిర ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియం, రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఈ నెల 22వ తేదీ వరకు, పిఎం.పాలెంలో ఉన్న ఎసిఎ - విడిసిఎ స్టేడియం 'బి' గ్రౌండ్ కౌంటర్‌లో 23వ తేదీ వరకు రెడీమ్ చేసుకోవచ్చని తెలిపారు.

మెరిసిన మన్వీర్

కువైట్‌పై 1-0తో భారత్ గెలుపు

కువైట్ సిటీ: ఫిఫా ప్రపంచకప్-2026 క్వాలిఫయర్స్ రౌండ్-2లో భారతజట్టు సంచలన విజయం సాధించింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో భారత ఫుట్‌బాల్ జట్టు ఆతిథ్య కువైట్ జట్టును చిత్తుచేసింది. జబేర్ అల్-అహ్మద్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో భారత్ 1-0తో కువైట్‌ను చిత్తుచేసింది. భారత్ తరఫున ఏకైక గోల్‌ను మన్వీర్ సింగ్ 75వ ని.లో చేశాడు. కువైట్ ఆటగాడు ఫసల్ అల్‌హర్బి రెండు ఎల్లో కార్డులకు గురై మైదానాన్ని వీడడంతో ఆ జట్టు మ్యాచ్ ముగిసేవరకు 10మంది ఆటగాళ్లతోనే ఆడింది. భారతజట్టు నవంబర్ 21న భువనేశ్వర్‌లో ఆసియా ఛాంపియన్ ఖతార్‌తో రెండో మ్యాచ్‌లో తలపడనుంది. గ్రూప్-ఏలో ఉన్న భారత్.. ఇదే గ్రూప్‌లో ఉన్న కతార్, కువైట్, ఆఫ్ఘనిస్తాన్‌లతో ఒక్కో మ్యాచ్‌లో తలపడనుంది. ఈ గ్రూప్‌లో అగ్రస్థానంలో ఉన్న జట్టు ఫిఫా ప్రపంచకప్-2026 మూడోరౌండ్‌కు అర్హత సాధించనున్నాయి. భారతజట్టు కువైట్‌తో ఈ ఏడాది జులైలో జరిగిన సాఫ్ ఛాంపియన్‌షిప్-2023 ఫైనల్లో షూటౌట్‌లో విజయం సాధించి టైటిల్ నెగ్గిన సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68